WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, ఏప్రిల్ 12, 2025 | సంపుటి - 21 | సంచిక 205 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

TV3 CHANNEL



2

## మాతృభాషకు విద్యార్థులను దూరం చేయొద్దు

**ఎక్స్‌లో పోస్ట్ చేసిన వెంకయ్యానాయుడు**

తెలంగాణలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ద్వితీయ భాషగా సంస్కృతం అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వచ్చిన వార్తలు విని విచారించానని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు అన్నారు. మార్కుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుంటే మాత్రం పునరాలోచన చేయాలని కోరారు.



2

## తెలంగాణను లూటీ చేసిన కెసిఆర్ కుటుంబం

- ఫార్ములా రేస్ కేసులో కెటిఆర్ అరెస్ట్ కాక తప్పదు
- కెసిఆర్ కుటుంబ దోపిడీపై సిబిఐ విచారణ జరపాలి
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్



2

## తమిళనాట మళ్లీ ఎన్నికల పొత్తులు

- రానున్న ఎన్నికల్లో అన్నాడిఎంకె-బిజెపిల ఉమ్మడి పోరు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటన

మరోమారు తమిళనాట అన్నాడిఎంకె, బిజెపిల మధ్య పొత్తు కుదరింది. ముందు అనుకున్నట్లుగా బిజెపి అధ్యక్షుడు అన్నామలై తప్పుకోవడం..పొత్తు కుదరడం చకచకా సాగాయి.

## భారీ వర్షాలతో యూపీ అతలాకుతలం

- 22మంది మృతి చెందినట్లు వెల్లడి
- సాయం ప్రకటించిన సిఎం యోగి

4

# అభివృద్ధి... వారసత్వం లక్ష్యంగా పయనం

**2036 ఒలంపిక్స్ కోసం భారత్యత్నం**

## విపక్షాలది కుటుంబ రాజకీయం

- వారికి అభివృద్ధి కన్నా స్వప్రయోజనాలే ముఖ్యం
- వారణాసిలో పలు అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం
- ఇటీవలి అత్యాచార ఘటనపై అధికారులతో ఆరా



భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని ప్రధాని మోడీ అన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోదీ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

వివరాలు 2లో..

**వారణాసి, (నినాదం):** అలాగే ప్రధాని నరేంద్ర మోదీ మరోమారు ప్రతిపక్షాలపై విరుచుకు పడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకుసాగుతోందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఫులే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి వారినుద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు.



# ఐమాక్స్ సమీపంలో పూలే విగ్రహం

## స్థలాన్ని పరిశీలించిన సిఎం తదితరులు

**పూలే జయంతి సందర్భంగా నివాళులు**

**అంబర్‌పేట విగ్రహం వద్ద సిఎం పుష్పాంజలి**



**హైదరాబాద్, (నినాదం):** మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ సహా మంత్రులు తదితరులు నివాళి అర్పించారు.



వివరాలు 2లో..

ఈ సందర్భంగా అంబర్ పేటలో ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, నియోజకవర్గ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, తదితరులు ఉన్నారు. అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఉన్న సచివాయ సమీపంలో పూలే విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం ఆలోచిస్తోంది.

## బిసిల అభ్యున్నతికి అందరం కృషి చేస్తున్నాం



2

**టిడిపికి ముందు నుంచీ బిసిల వెన్నుదన్ను**

- అగిరిపల్లి వడ్లమాను బిసిలతో ప్రజావేదిక
- పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు
- కులవృత్తుల వారికి అండగా నిలిచామన్న సిఎం చంద్రబాబు

## ట్రిపుల్ ఆర్ పనులు వేగవంతం చేయండి

**అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం**



2

**హైదరాబాద్, (నినాదం):** రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే దీనిపై గతంలో ఇచ్చిన సూచనల ఆధారంగా త్వరగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అలాగే ఆర్‌ఆర్‌ఆర్ సమీపంలోనే

తరువాయి 2లో

## నేడు ఎపి ఇంటర్ ఫలితాల ప్రకటన

- అధికారిక వెబ్‌సైట్.. వాట్సాప్‌లో వెల్లడి
- ఫలితాలపై సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన లోకేశ్
- మంగళగిరిలో తొలి ప్రభుత్వ లీప్ పాఠశాల
- అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు
- ఇళ్ల పట్టాల పంపిణీలో నారా లోకేశ్ వెల్లడి

5లో..



## నదిలో కుప్పకూలిన హెలికాప్టర్ 2

**టెక్ కంపెనీ సిఇవో కుటుంబ మృత్యువాత**

# కొనుగోలులో కొర్రీలు..!

## పచ్చిగా, డ్రైగా ఉన్నా నిరాకరణ..!



3

- కొన్ని వెరైటీలను కొనుగోలు చేయని మిల్లర్లు
- నాణ్యత సాకుతో ధర తగ్గింపు
- పట్టించుకోని అధికారులు... నష్టపోతున్న అన్నదాతలు

**కోదాడ (నినాదం):** ఆరుగాలం శ్రమించి రైతన్న గంపెడాశతో ధాన్యం పండిస్తే.. మిల్లర్లు సిండికేట్ అయ్యి అన్నదాతను నిలువునా దోపిడీ చేస్తున్నారు. విత్తనం చల్లింది మొదలు కోత కోసే వరకూ పంటను కంటికి రెప్పలా కాపాడుకున్న రైతన్న కు చివరకు పండించిన ధాన్యాన్ని అమ్ముకునే సమయంలో మిల్లర్లు చుక్కలు చూపిస్తున్నారు. అంతా ఒక్కటై తేమ, పచ్చగింజ, పూర్తిగా ఆరిపోయాయి.. అంటూ రకరకాల కారణాలు చూపుతూ క్వింటాకు రూ.300 వరకు ధర తగ్గించి రైతు కష్టాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. అకాల వర్షాలు, మబ్బుల వాతావరణం, కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాల లేమి కారణాల తో రైతులు రైస్ మిల్లుల వైపు చూస్తున్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వంలో

# భారీ కుంభకోణాలు

**కంచ గచ్చిబౌలి సూత్రధారి, పాత్రధారి అంతా రేవంత్ రెడ్డినే**



2

- ఆర్థిక నేరానికి తెరలేపిన కాంగ్రెస్ ప్రభుత్వం
- 400 ఎకరాలు పక్కాగా అటవీ భూములే
- దానిపై రుణాలు ఎలా తెచ్చారో చెప్పాలి
- దీనిపై సిబిఐ విచారణ జరగాల్సిందే
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్, (నినాదం):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడం అనే 3డీ మంత్రంతో పాలన చేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం ఆర్థిక నేరానికి తెరలేపిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు

## తెలంగాణ తెచ్చుకుందే ఉద్యోగాల కోసం

- వరంగల్‌లో మెగా జాబ్ మేళా ప్రారంభించిన మంత్రులు
- త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ : మంత్రి సీతక్క

**వరంగల్, (నినాదం):** తెలంగాణ తెచ్చుకుంది ఉద్యోగాల కోసమేనని మంత్రి సీతక్క తెలిపారు. వరంగల్ ఎంకే నాయుడు కన్వెన్షన్‌లో శుక్రవారం మెగా జాబ్‌మేళా నిర్వహించగా, మంత్రులు సీతక్క, కొండా సురేఖ

తరువాయి 2లో



# భారత్, చైనా సుంకాల గొడవ

**భారత్ అప్రమత్తంగానే ఉందన్న జైశంకర్**

**న్యూఢిల్లీ, (నినాదం):** అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతుంది. దీంతో ప్రపంచం తీవ్ర గందరగోళానికి గురైతుంది. ఇక, ఈ వివాదంపై న్యూఢిల్లీలో జరిగిన కార్నెగీ ఇండియా గ్లోబల్ టెక్నాలజీ సమ్మిట్‌లో భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ మాట్లాడుతూ.. భారతదేశం తన ప్రయోజనాలను కాపాడుకోవడానికి సిద్ధంగా ఉందని అన్నారు.



2



# తమిళనాట మళ్లీ ఎన్నికల పొత్తులు

చెన్నై:వచ్చే ఏడాది జరుగునున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు కీలక ప్రకటన చేశారు. తమిళనాడులో అన్నాడీఎంకే–బీజేపీ కలిసి పోటీ చేయాలని ఇరుపార్టీల నేతలు నిర్ణయించినట్లు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, రాష్ట్ర స్థాయిలో అన్నాడీఎంకే నేత ఎడప్పాడి కె.పళనిస్వామి నాయకత్వంలో పోటీ– చేయనున్నట్టు– చెప్పారు. అన్నాడీఎంకేతో ఎలాంటా షరతులు, డిమాండ్లు లేకుండానే పొత్తులు కుదుర్చుకున్నట్టు అమిత్‌షా చెప్పారు. అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో తాము జోక్యం చోసుకోమని, పొత్తుల వల్ల అటు ఎన్డీయేకు, అన్నాడీఎంకే కూడా లబ్ధి చేకూరనుందని తెలిపారు. నియోజకవర్గాల పునర్విజన, నీట్ అంశాలపై అడిగినప్పుడు, అన్నాడీఎంకేతో ఈ అంశాలపై చర్చిస్తామని, అవసరమైతే కనీస ఉమ్మడి ప్రోగ్రాం ఉంటుందని చెప్పారు. డీఎంకే అవినీతి, శాంతిభద్రతల పరిస్థితి, దళిత మహిళలపై అకృత్యాలు వంటి అంశాలపై వచ్చే ఎన్నికల్లో ప్రజలు తీర్పునివ్వనున్నారని అమిత్‌షా అన్నారు. డీఎంకే హయాంలో రూ.39,000 కోట్ల లిక్కర్ స్కామ్, ఇసుక మైనింగ్ స్కామ్, ఎల్కాట్ స్కామ్, ట్రాన్‌పోర్ట్ స్కామ్, మనీ లాండరింగ్ స్కామ్‌లు చోటు–చేసుకున్నాయని, తమిళనాడు ప్రజలకు డీఎంకే, ఉదయనిధి స్టాలిన్, స్టాలిన్ సమాధానమివ్వాలన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం తథ్యమని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. చెన్నైలో జరిగి ఈ మీడియా సమావేశంలో బీజేపీ నేత కె.అన్నామలై, అన్నాడీఎంకే నేత ఏడప్పాడి పళనిస్వామి పాల్గొన్నారు.

# భారత్, చైనా సుంకాల గొడవ

**న్యూ ఢిల్లీ, (నినాదం):** అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతుంది. దీంతో ప్రపంచం తీవ్ర గందరగోళానికి గురైతుంది. ఇక, ఈ వివాదంపై న్యూఢల్లీలో జరిగిన కార్నెగీ ఇండియా గ్లోబల్ టెక్నాలజీ సమ్మిట్‌లో భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ మాట్లాడుతూ.. భారతదేశం తన ప్రయోజనాలను కాపాడుకోవడానికి సిద్ధంగా ఉందని అన్నారు. రెండు అతి పెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య పరంగా నువ్వానేనా అన్నట్లుగా సుంకాల యుద్ధం సాగుతోందన్నారు. జనవరి 20వ తేదీన డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగాఅధికారం చేపట్టిన వెంటనే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం వాషింగ్టన్‌తో చర్చలను వేగవంతం చేశామని కేంద్రమంత్రి జైశంకర్ అన్నారు. కానీ, ట్రంప్ తన మొదటి పదవీకాలం సమయంలో వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చక పోవడంతో ఇండో– అమెరికా వాణిజ్య విధానంపై తీవ్రమవుతున్న అనిశ్చితి నెలకొందన్నారు.

కాగా, ఇప్పుడు మాత్రం ఆ ఒప్పం దాన్ని ఖరారు చేయడానికి ప్రయత్నిస్తోందని తేల్చి చెప్పారు. అయితే, ప్రస్తుతం అమెరికాలో ఆందోళనకర వాతావరణం నెలకొనడంతో.. చర్చల్లో వేగం తగ్గిపోయిందన్నారు. అయితే, యుఎస్–చైనా మధ్య సంబంధాలు చాలా భిన్నంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఇక, 1947లో భారత్ కి స్వాతంత్ర్యం చ్చిన తర్వాత అమెరికా– చైనా మధ్య తీవ్రమైన పోటీ– ఉండేది.. ఆ పోటీ–లో మేము చిక్కుకు పోయామన్నారు.. కా గా, ఇరు దేశాల మధ్య కొనసాగుతున్నది వాణిజ్యం, రాజకీయం, రక్షణ సమస్య కాదు.. ఇది చాలా సున్నితమైన అంశమని భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ వెల్లడిరచారు.

# ట్రిపుల్ ఆర్ పనులు వేగవంతం చేయండి

భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా డ్రైపోర్ట్ నిర్మాణానికి రూపకల్పన చేయాలని సూచించారు. ఆర్‌ఆర్‌ఆర్, జాతీయ రహదారులపై సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకించి రీజనల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారులపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు.ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివా సరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్–విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్ మెట్రో విస్తరణపైనా సమీక్షించిన సీఎం.. ఫ్యూచర్ సిటీ– వరకు మెట్రోను విస్తరించాలని నిర్ణయం తీసుకున్నట్లు– చెప్పారు. ఇందుకోసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. మెట్రో రెండో దశ ప్రతిపాదనలు, కేంద్రం అనుమతులపైనా సమీక్షించిన సీఎం.. ఇందుకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలన్నారు.

### అభివృద్ధి..వారసత్వం

# లక్ష్యంగా పయనం

కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్' నినాదంతో ముందుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ప్రాజెక్టుల్లో కూడా గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశామని అన్నారు. వాటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, నాలుగు గ్రామీణ రోడ్లు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని ప్రధాని తెలిపారు. గతంలో పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాలు తక్కువగా ఉండేవని, కానీ నేడు కాశీ పూర్వాంచల్‌కు ఆరోగ్య రాజధానిగా మారుతోందని ప్రధాని అన్నారు. 70 ఏళ్లు దాటిన ముగ్గురు లబ్ధిదారులకు ఆయుష్మాన్ కార్డులను అందజేశారు. ఇదిలావుంటే వారణాసిలో చోటుచేసుకున్న దారుణ సామూహిక అత్యాచార ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. 6 రోజుల్లో 23 మంది వ్యక్తులు.. 19 ఏళ్ల యువతిపై అత్యాచారానికి పాల్పడిన అమానవీయ ఘటన ఇటీవల వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఇది ప్రధాని మోదీ దృష్టికి చేరడంతో ఆయన ఆరా తీశారు. శుక్రవారం వారణాసి కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మోదీ వారణాసిలో పర్యటించిన సందర్భంగా ఇటీవల జరిగిన అత్యాచార ఘటన గురించి జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్, డివిజినల్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. మార్చి 29వ తేదీన బాధిత యువతి కొంతమంది స్నేహితులతో కలిసి బయటకు వెళ్లింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సామూహిక అత్యాచారం గురించి వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఆ యువతి వెల్లడిరచిన వివరాల ప్రకారం.. కొందరు యువకులు తనను పలు హోటళ్లకు, హుక్కా బార్లకు తిప్పుతూ అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పింది. దర్యాప్తు జరిపిన పోలీసులు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. కోర్టు వారిని జ్యుడీషియల్ కస్టడీకి పంపింది.

# అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు

## సిపిఎం మద్దతు కోరిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, : బహుజనుల సాధికారతకు ప్రతీకగా పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ప్రతిష్టించాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. అసెంబ్లీలో పూలే విగ్రహ ఏర్పాటు సాధనకై అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మద్దతు కూడగట్టామన్నారు. రిజర్వేషన్లకు 50 శాతం పరిమితి అడ్డంకి తొలగిపోయిందని చెప్పారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలుతో తొమ్మిది రాష్ట్రాల్లో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని, అందువల్ల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించాలన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా హైదరాబాద్ మింట్ కాంపౌండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటు–కు సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ మద్దతు కోరారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తక్షణమే ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢల్లీ తీసుకెళ్లాలన్నారు. కుల గణన వివరాలను గ్రామ పంచాయతీల వారీగా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు– చేయాలన్న ఎమ్మెల్సీ కవిత ప్రతిపాదన అభినందనీయమని సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. కవిత పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని చెప్పారు. కుల అసమానతలను నిర్మూలించకుండా దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్లదని తమ నమ్మకమని తెలిపారు. కుల అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పూలే విగ్రహం అసెంబ్లీలో ఏర్పాటు– చేయాల్సిందేనని అన్నారు. ఎమ్మెల్సీ కవిత డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలను బహిర్గతం చేయాలన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తెలంగాణను లూటీ చేసిన కెసిఆర్ కుటుంబం

**హైదరాబాద్, (నినాదం):** ఫార్ములా ఈ రేసు కేసులో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏదో ఒక రోజు అరెస్ట్ కాక తప్పదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ దోపిడీని భరించ లేకనే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు గెలిపించారన్నారు. గత పదేండ్లలో జరిగిన భూ దోపిడీపై విచారణ జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబంపై సీబీఐతో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ అంశానికి కేటీఆర్ అరెస్ట్‌కు లింక్ పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ మాట్లాడే మాటలకు చిన్న పిల్లలు సైతం నవ్వుకుంటున్నారన్నారు. పదేండ్లలో భూ దోపిడి చర్చకు సిద్ధమా?.. దమ్ము ధైర్యముంటే చర్చకు రండంటూ కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా సవాల్ విసిరారు. కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ కుటుంబమని ఆయన అభివర్ణించారు. లిక్కర్ స్కాం చేసింది కూడా కేసీఆర్ కుటుంబమేనని ఆయన గుర్తు చేశారు. అడ్డమైన వాళ్లు వచ్చి మాట్లాడుతున్నారని.. ఈ మాటలను నమ్మకండంటూ తెలంగాణ ప్రజలకు పీసీసీ చీఫ్ సూచించారు. కేటీఆర్ ఇంతగా దిగజారుతాడా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. చాలా తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ ధనం దోపిడి చేసింది కేసీఆర్ కుటుంబమేనని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. బిల్లీ రావుతో కేటీఆర్ ఒప్పందం చేసుకున్నాడని పేర్కొన్నారు.

కేటీఆర్ గుంటూరులో ఏం చదువు నేర్చుకున్నాడో అర్థం కావడం లేదన్నారు. సగం సగం తెలుసుకొని రాజకీయ లబ్ధి కోసం కేటీఆర్ మాట్లాడుతారంటూ ఎద్దేవా చేశారు. బీసీ కుల గణన వల్ల బీఆర్‌ఎస్ పార్టీలో వణుకు పుట్టిందన్నారు. బీఆర్‌ఎస్ పదేండ్లలో ఎన్నివేల ఎకరాలను కొల్లగొట్టారో తెలియదా? అంటూ ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు.రైతులు బాగు పడుతుంటే కేటీఆర్‌కి కడుపు నొప్పి వస్తోందని ఎద్దేవా చేశారు. ఏఐ టెక్నాలజీతో వీడియోలు చేయించి తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి పంపారంటూ బీఆర్‌ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. తెలంగాణకి ఉద్యోగాలు రాకూడదా? అంటూ బీఆర్‌ఎస్ నేతలు సూటిగా ప్రశ్నించారు.

# బిసిల అభ్యున్నతికి అందరం కృషి చేస్తున్నాం

**ఏలూరు, (నినాదం):** టిడిపికి మొదటి నుంచీ వెన్నెముక బీసీ వర్గాలేనని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు. తనతో పాటు ప్రధాని మోడి, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ కలిసి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమానులో బీసీ వర్గాలతో నిర్వహించిన ప్రజావేదికలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ... బీసీలకు కార్పొరేషన్లు పెట్టి ఆయా వర్గాలకు మేలు చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ హయాంలో బీసీ గురుకులాలు వచ్చాయని తెలిపారు. విదేశాల్లో చదువుకునే వారికి రూ.15 లక్షల సాయం అందిస్తున్నామన్నారు. సివిల్స్, గ్రూప్స్ రాసేవారికి అండగా ఉన్నామన్నారు. అమరావతిలో సివిల్స్ కోచింగ్ కేంద్రం ఏర్పాటు– చేస్తున్నామని వెల్లడిరచారు. బ్యాచ్‌కు 500 మందికి చొప్పున శిక్షణ ఇస్తామన్నారు. ఆదరణ–3 కింద ఏటా రూ.వెయ్యి కోట్లు– ఖర్చు చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. నేతన్నలకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఇల్లు కట్టుకునే వెనుకబడిన వర్గాలకు అదనంగా రూ.50వేలు ఇస్తామన్నారు. ఎస్సీల ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానల్స్ మంజూరు చేస్తున్నామని చంద్రబాబు ప్రసంగించారు. మహాత్మా జ్యోతిరావు ఫులే జయంతి కార్యక్రమంలో భాగంగా సీఎం అక్కడికి వెళ్లారు. గ్రామంలో కులవృత్తులు చేసుకునేవారి ఇళ్లకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నక్కబోయిన కోటయ్య ఇంటితో పాటు ఆయన పశువుల పాకను పరిశీలించారు. అనంతరం బీసీ వర్గానికి చెందిన బత్తుల జగన్నాథం క్షౌరశాలను చంద్రబాబు పరిశీలించి ఆయనతో మాట్లాడారు.

జగన్నాథం ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అత్యాధునిక పరికరాలతో కూడిన కిట్‌ను ఆయనకు సీఎం బహూకరించారు. అనంతరం ఆగిరిపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ప్రజావేదిక వద్దకు సీఎం చంద్రబాబు చేరుకున్నారు. మహాత్మా జ్యోతిబా ఫులే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఆ తర్వాత అక్కడ వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. మంత్రి పార్థసారథి ఆధ్వర్యంలో యాదవ సంఘం నేతలు సీఎంకు గొర్రె పిల్లను బహూకరించారు. అంతకుముందు హెలిప్యాడ్ వద్ద సీఎంకు మంత్రులు పార్థసారథి. సవిత, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. సీఎంను చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు

జరుగు తున్నాయని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో జరిగిన పర్యావరణ విధ్వంసాన్ని చూసి దేశం మొత్తం విస్తుపోయిందన్నారు. ఆ 400 ఎకరాలు అటవీ భూమేనని, సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగా ఆ విషయాన్ని చెబుతున్నానని స్పష్టం చేశారు. హెచ్‌సీయూ భూముల వెనుక 10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం ఉందన్నారు. కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఆరోపించారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఒక బీజేపీ ఎంపీ సహకారంతో ఈ స్కామ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్ రెడ్డికి బ్రోకరిజం చేసిందన్నారు. అందుకు గాను .. సదరు కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారన్నారు. సుప్రీంకోర్టు తీర్పులు, ఆర్బీఐ గైడ్‌లైన్సులను తుంగలో తొక్కారని చెప్పారు. అటవీ భూమిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్నారు. అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదన్నారు. వాల్టా, ఫారెస్టు చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘించింది. బీజేపీ ఎంపీ సారథ్యంలోనే బ్రోకరేట్ కంపెనీ తీసుకొచ్చారు. ఆ ఎంపీకి రేవంత్ అనుచితి లబ్ధి చేకూరుస్తున్నారు. త్వరలోనే ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెబుతానన్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తున్నట్లు వెల్లడిరచారు. కేంద్రం, ఆర్బీఐ, సీబీఐ, సెబీ, ఎస్‌ఎఫ్‌ఐవో దర్యాప్తు చేయాలని కోరుతున్నాం. 400 ఎకరాలకు టీ–జీఐఐసీకి యజమాని కాదు. తమది కాని భూమిని టీ–జీఐఐసీ తాకట్టు– పెట్టింది. మోసపూరిత భూమిని తాకట్టు పెట్టుకుని బ్యాంకు రుణం ఇచ్చింది. 400 ఎకరాల భూమి విలువ రూ.5,239 కోట్లు– అని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేష్రన్స్ శాఖ చెబుతున్నది. అదే భూమి విలువ రూ.30 వేల కోట్లు– అని రెవెన్యూ శాఖ చెప్పింది. లేని భూమి ఉన్నట్లు చూపి లోన్ తీసుకోవాలని చూశారు. భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. తమది కాని భూమిని టీ–జీఐఐసీ ఎలా తాకట్టు పెడ్తుందని కెటిఆర్ ప్రశ్నించారు. ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థికమంత్రికి తెలియకుండా ఈ వ్యవహారం జరిగిందన్నారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే వెంటేనే సీవీసీ, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం ఉన్నట్లే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా.. 10వేల కోట్లు తెచ్చారన్నారు. లిటిగేషన్ భూమికి ఐసీఐసీఐ బ్యాంకు ఎలా లోన్ ఇచ్చిందని ప్రశ్నించారు. ఫీల్డ్ విజిట్ చేయకుండానే బ్రోకర్ ఆధారంగా బ్యాంక్ ప్రభుత్వానికి రుణం ఇచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.

### కూతురిని చంపిన

# తల్లికి ఉరి శిక్ష



## క్షుద్రపూజల కోసం ఘాతుకం

- మోతె మండలం 2021లో ఘటన
- గుప్తనిధులకోసం గతంలోనూ భర్త హత్యకు కుట్ర
- సూర్యాపేట కోర్టు సంచలన తీర్పు




**కోదాడ/మోతే, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** మూఢనమ్మకాల మాయలో పడి నరబలి కోసం కన్న కూతురిని చంపిన తల్లిని చనిపోయేంతవరకు ఉరితీయాలని సూర్యాపేట జిల్లా మొదటి అదనపు సెషన్స్ కోర్టు సంచలన తీర్పించింది. ఏప్రిల్ 2021 లో, కోదాడ పోలీస్ డివిజన్, మోతే పోలీస్ స్టేషన్ పరిధిలోని మేకలపాటి తండాలో నిందితురాలు అయిన బానోతు భారతి అలియాస్ లాస్య (32), తనకున్న సర్పదోషాన్ని తొలగించుకునేందుకు క్షుద్ర పూజకు తన కన్న కూతురును నరబలిగా ఇచ్చేందుకు ఏడు నెలల వయస్సు గల ముక్కుపచ్చలారని తన కూతురును దారుణంగా కత్తితో గొంతు కోసి హత్య చేసింది. ఈ కేసులో అప్పటి మోతె యస్ ఐ ప్రవీణ్ కుమార్ (ఇప్పుడు మునగాల యస్ ఐ) ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించి, పకడ్బందీగా ఎఫ్ ఐ ఆర్ నమోదుచేసి ప్రాథమిక దర్యాప్తు చేపట్టి తదుపరి అప్పటి మునగాల సి ఐ ఆంజనేయులుకు కేసును అప్పగించారు. తాను దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ వేసారు కేసులో సాక్షుల వాంగ్మూలాలు మరియు భౌతిక సాక్ష్యాధారాల్ని పరిగనణలోకి తీసుకొని ఈ కేసును అరుదైన కేసులలో బహు అరుదైనదిగా భావిస్తూ సూర్యాపేట జిల్లా మొదటి అదనపు సెషన్స్ కోర్టు జడ్జి డా. శ్యామా శ్రీ ,కన్న కూతురిని హతమార్చిన నిందితురాలైన భారతికి ఉరి శిక్ష విదిస్తూ తీర్పును ఇచ్చారు.

**ప్రత్యేక శ్రద్ధ వహించిన పోలీసులు...**

దారుణమైన ఈ సంచలనాత్మక కేసు విచారణ మొదలయినప్పటి నుండి కేసుకున్న ప్రాధాన్యత దృష్ట్యా, జిల్లా యస్ పి శ్రీ కొత్తపల్లి నరసింహ ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతిరోజు కోదాడ డి యస్ పి శ్రీధర్ రెడ్డి, మునగాల సి ఐ రామకృష్ణ రెడ్డి, మోతే యస్ ఐ యాదవేంద్రలకు తగు సూచనలు సలహాలు ఇస్తూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యన్ సవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో విజయవంతంగా ప్రాసిక్యూషన్ విచారణ చేసి కోర్టు ముందు పూర్తీ సాక్ష్యాధారాలతో కేసును నిరూపించారు. నిందితురాలైన భారతికి శిక్షాస్మృతిలోని అతి పెద్ద శిక్షైన ఉరి శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కేసు విచారణలో కోర్ట్ లైసన్ ఆఫీసర్ జి. శ్రీకాంత్, మోతె సిడిఓ పిసి నాగరాజు ప్రత్యేక కృషి చేసారు.ఈ కేసు అనంతరం కూడా నిందితురాలైన భారతి మరోమారు తన భర్త పై హత్యాయత్నం చేసింది. అట్టి కేసులో కూడా హుజుర్ నగర్ సబ్ కోర్టు సదరు నిందితురాలు భారతికి ఏడాది జైలు శిక్ష విధించింది.

**ప్రజల మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి....**

ఆధునిక యుగంలో వేగంగా ముందుకు దూసుకెళ్తున్న ఈ కాలంలో ప్రజలు ఈ మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలని జిల్లా యస్ పి శ్రీ కొత్తపల్లి నరసింహ, ఐ పి యస్ కోరారు. పోలీస్ కళా జాతా బృందాలతో మారుమూల గ్రామాలు, ముఖ్యంగా గిరిజన తండాలలో "ప్రజా భరోసా" కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# ఐమాక్స్ సమీపంలో పూలే విగ్రహం

ఈ మేరకు నెక్లెస్ రోడ్ ఐమాక్స్ సమీపంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎంతో పాటు– స్థల పరిశీలనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి , మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఉన్నారు. ఇక్కడ ఉన్న స్థలంలో విగ్రహ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సిఎం సూచించారు. స్థలం సర్వే చేసి పూర్తి స్థాయి ప్రణాళికలతో నివేదికను అందించాలని అధికారులను సిఎం ఆదేశించారు. అలాగే భవిష్యత్‌లో ట్రాఫిక్ తదితర సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుని డిజైనింగ్ చేయాలని అధికారులకు సూచించారు.



# నదిలో కుప్పకూలిన హెలికాప్టర్

న్యూయార్క్: అమెరికాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. న్యూయార్క్‌లో ఓ పర్యటక హెలికాప్టర్ ప్రమాదవశాత్తూ నదిలో కుప్పకూలిన ఘటనలో ఓ టెక్ కంపెనీ సీఈఓ, ఆయన కుటుంబం దుర్మరణం పాలయ్యింది. అమెరికా కాలమానం ప్రకారం గురువారం మధ్యాహ్నం ఈ ఘటన చోటు–చేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జర్మనీకి చెందిన దిగ్గజ సీమెన్స్ కంపెనీ స్పెయిన్ విభాగ అధిపతి, సీఈఓ అగస్టన్ ఎస్కోబార్ తన కుటుంబంతో కలిసి న్యూయార్క్ పర్యటనకు వచ్చారు. వీరు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ హడ్సన్ నది మీదుగా వెళ్తున్న సమయంలో ప్రమాదానికి గురైంది. గింగిరాలు తిరుగుతూ నదిలో తలకిందులుగా పడిపోయింది. అనంతరం మంటలు చెలరేగడంతో హెలికాప్టర్‌లో ఉన్న ఆరుగురు మృతి చెందారు. వీరిలో ఎస్కోబార్, ఆయన భార్య, ముగ్గురు పిల్లలతో పాటు పైలట్ కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడిరచారు. ప్రమాదానికి గురైన బెల్ 206 చాపర్‌ను న్యూయార్క్ హెలికాప్టర్ టూర్స్ విభాగం సైట్ సీయింగ్ కోసం వినియోగిస్తోంది. సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలంలో బోట్ల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. హెలికాప్టర్ తలకిందులుగా పూర్తిగా నీళ్లలో కూరుకుపోయిందని వెల్లడిరచారు. గాల్లో ఉండగానే హెలికాప్టర్‌లోని ఒక భాగం విరిగిపోయిందని అధికారులు పేర్కొన్నారు.

# మాతృభాషకు విద్యార్థులను దూరం చేయొద్దు

హైదరాబాద్: ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. విద్యార్థులను మన మాతృభాషకు దూరం చేయడం మంచిది కాదు. సంస్కృతాన్ని బోధించడంలో తప్పు లేదు.. అదే సమయంలో మనదైన సంస్కృతిని అందిపుచ్చుకునే దిశగా అమ్మ భాష ఆలంబనగా నిలుస్తుంది. అందుకే జాతీయ విద్యావిధానం – 2020 సైతం దానికి ప్రాధాన్యత ఇచ్చింది. ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకుని, విద్యార్థులను మాతృభాషకు మరింత చేరువ చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆకాంక్షిస్తున్నానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

# తెలంగాణ తెచ్చుకుందే ఉగ్యోగాల కోసం

ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. మెగా జాబ్‌మేళాకు భారీ స్పందన వచ్చిందని అన్నారు. భారీ సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 60వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తుచేశారు. త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఇలాంటి జాబ్‌మేళాను నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని సూచించారు. అవకాశాలు వస్తే వాటిని వదులుకోవద్దని అన్నారు. తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని చెప్పారు. సొంత ఊరు దాటితేనే.. భవిష్యత్తు బంగారం అవుతుందని మంత్రి సీతక్క తెలిపారు.60 కంపెనీల ద్వారా 11వేల ఉద్యోగాలు కల్పిస్తున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల ముందు తాము చెప్పామని.. అందులో భాగంగానే ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌పై ప్రత్యేక దృష్టి సాధించారని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలపై పదేళ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 60వేల ఉద్యోగాలు కల్పించామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం రావాలంటే కష్టం.. అందుకే ఇలాంటి జాబ్‌మేళాను నిర్వహించామని తెలిపారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగం దక్కుతుందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# భగ్గుమన్న బంగారం ధరలు

## మేలిమి బంగారం రూ.96,450కు చేరిక

**న్యూఢిల్లీ, (నినాదం):**

బంగారం ధర మళ్లీ భగ్గుమంది. అంతర్జాతీయంగా ఆర్థిక ఉద్రిక్తతలతో పసిడి ధర చుక్కలనంటుతోంది. అమెరికా, చైనాల మధ్య సుంకాల పోరు రోజు రోజుకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో పసిడికి పెట్టుబడులు మళ్లుతున్నాయి. దీంతో దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.6250 పెరిగి శుక్రవారం రూ.96,450కు చేరింది. సాయంత్రం 6 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో రూ.96,430 స్థాయి వద్ద ట్రేడయ్యింది. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాము) బంగారం ధర 3,223 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇంట్రాడేలో 3,237 డాలర్లకు చేరుకుంది. దీన్ని అనుసరించి దేశీయంగా 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్లు ) బంగారం ధర రూ.96 వేల మార్కు దాటింది. 99.5 స్వచ్ఛత కలిగిన బంగారం కూడా రూ.96 వేలు పలుకుతోంది. వెండి కిలో రూ.95,500 పలుకుతోంది. వాణిజ్య యుద్ధ భయాలతో ఏప్రిల్ 2న బంగారం ఔన్సు అంతర్జాతీయంగా 3200 డాలర్లను తాకింది. తర్వాత లాభాల స్వీకరణతో కాస్త తగ్గుముఖం పట్టింది. అయితే, ఇతర దేశాలపై విధించిన టారిఫ్‌లను తాత్కాలికంగా నిలుపుదల చేసిన ట్రంప్.. చైనాపై మాత్రం కొనసాగించారు.ఈ పరిణామాలు వాణిజ్య, ఆర్థిక అనిశ్చితులకు కారణమయ్యాయి. దీంతో మాంద్యం భయాలు నెలకొన్నాయి. డాలర్ ఇండెక్స్ నూరు డాలర్లకు దిగువకు చేరడం పసిడికి మరింత డిమాండ్ పెంచింది. సెంట్రల్ బ్యాంకులు కూడా పెద్ద మొత్తంలో బంగారం నిల్వలను పెంచుకుంటుండడంతో పుత్తడి ధరకు రెక్కలు రావడానికి కారణమని విశ్లేషిస్తున్నారు.



**IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT COURT: AT: L.B.NAGAR**

**S.O.P.No. 09 OF 2025**

Between:
1.Sri V. Rajasekhar
2. Tetali Veerabhadra Padmaja
.....Petitioners

And
The Post Master and 3 others

To
ALL CONCERNED
............Respondents

Whereas the above named petitioners filed above for grant of Succession certificate under section 372 of The Indian Succession Act in respect of amounts/shares left by deceased Sri V. Gangadhar Rao. The Hon'ble court ordered to issue summons to All Concerned for appearance in the matter for objections. It is informed to "ALL CONCERNED " to appear before the above said court on 23-4-2025 at 10.30 am either in person or through your counsel along with required documents, if any objections for granting succession certificate otherwise the matter will be decided in your absence.

**//By order of the court//**
Sd/-
K. Parvathi
Advocate
Saradanagar,
Malkajgiri
Hyderabad-500047
Ph: 9949884313

**IN THE COURT OF THE HONBLE VII ADDL.J.F.C.M.-CUM-ADDL. JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT AT HAYATHNAGAR**
**O.S.No. 241 of 2025**

Between:
Smt. K. Lalitha Kameswari & 2 others
... Plaintiffs
And
B. Bhoopal Reddy & Others
... Defendants
To:
All Concerned
.... Defendant No.2

Please take notice that the above-named Plaintiffs Smt. K. Lalitha Kameswari & 2 others has filed the above said suit for Declaration of Legal Heirs and Successors of Late Karra Subrahmanya Sastry S/o.Late Karra Peda Satyanarayana who died on 07-02-2012, in respect of All that Open Plot bearing No.219, in survey nos.96, 97, 103 admeasuring 300 sq. yards, situated at Kuntloor Village, Kuntloor Grampanchayath, Abdullapurmet Mandal (Erstwhile Hayathnagar Mandal), Hyd. East, Ranga Reddy District and bounded by: NORTH: Plot No.218, SOUTH: Plot No.220, EAST: Proposed Road, WEST: P.S.Puram Extension.

That the above case is posted to 05-05-2025, before the above Hon'ble Court and if anybody is having any claim over the relief claimed in the said suit, they may appear on the above mentioned date, before the above mentioned Court at 10.30 a.m., either in person or through Counsel and in the absence of any such objection, the Honble Court shall proceed further, as per law.

**(BY THE ORDER OF THE HON'BLE COURT)**
Sd/-
E. VENUGOPAL
Advocate to Plaintiffs
Vanasthalipuram, Hyderabad-70.
Phone: 9848870359

**IN THE HON'BLE COURT OF THE HONBLE III JUNIOR CIVIL JUDGE COURT, MALKAJGIRI DISTRICT COURT AT KUSHAIGUDA**
**L.A. No. 89 OF 2025**
IN
**O.S. No. 793 OF 2022**

Between:
Canara Bank, a Scheduled Bank
Rep. by its Branch Manager,
Address for communication being Canara Bank. H.No. 29-1456/4, Lakshmi Nagar, Sainadhpuram, Neredmet, Hyderabad-500056.
**...Petitioner/Plaintiff**
AND
M/s. Sahasra Traditions,
Rep. by its Prop: Smt. Boppana Swapna, Flat No.203, Sri Manikanta Towers, Officers Colony, Dr. A.S. Rao Nagar, ECIL Post, Hyderabad-500062.
**...Respondent/Defendant**

To,
**M/s. Sahasra Traditions,** Rep. by its **Prop: Smt. Boppana Swapna,** Flat No.203. Sri Manikanta Towers, Officers Colony, Dr. A.S. Rao Nagar, ECIL Post, Hyderabad-500062.
Please take notice that my client Canara Bank, a Scheduled Bank, Rep. by its Branch Manager, Address for communication being Canara Bank, H.No. 29-1456/4, **Lakshmi Nagar, Sainadhpuram, Neredmet**, Hyderabad-500056 has filed original suit bearing OS No. 793 of 2022 in the Hon'ble III Junior Civil Judge Court, Malkajgiri District Court, at Kushaiguda against you wherein you have taken loan from my client and balance amount of Rs.17,53,405.82 paisa at the rate of interest of 9.95% per annum.
As the Notice sent to your known address has been returned, the Hon'ble Court was pleased to permit my dient to serve Notice to you by way of substituted service. You are therefore required to take note of the same and cause appearance on 17.04.2025 either in person or through your advocate.

**// BY ORDER OF THE COURT //**
**Ch. T. Sreerama Murty,**
**Ch. Satish, Advocates**
Plot Nos. 269,
Road No. 5M,
Krishna Nagar Colony,
Moula-ali,
Hyderabad-500040.
Ph: +91 91829 68593.

# కొనుగోలులో కొర్రీలు..!

- పచ్చిగా, డ్రైగా ఉన్నా నిరాకరణ..!
- కొన్ని వెరైటీలను కొనుగోలు చేయని మిల్లర్లు
- నాణ్యత సాకుతో ధర తగ్గింపు
- పట్టించుకోని అధికారులు.. నష్టపోతున్న అన్నదాతలు



**కోదాడ (నినాదం):** ఆరుగాలం శ్రమించి రైతన్న గంపెడాశతో ధాన్యం పండిస్తే.. మిల్లర్లు సిండికేట్ అయ్యి అన్నదాతను నిలువునా దోపిడీ చేస్తున్నారు. విత్తనం చల్లింది మొదలు కోత కోసే వరకూ పంటను కంటికి రెప్పలా కాపాడుకున్న రైతన్న కు చివరకు పండించిన ధాన్యాన్ని అమ్ముకునే సమయంలో మిల్లర్లు చుక్కలు చూపిస్తున్నా రు. అంతా ఒక్కటై తేమ, పచ్చగింజ, పూర్తిగా ఆరిపోయాయి.. అంటూ రకరకాల కారణాలు చూపుతూ క్వింటాకు రూ.300 వరకు ధర తగ్గించి రైతు కష్టాన్ని సొమ్ము చేసుకుంటున్నా రు. అకాల వర్షాలు, మబ్బుల వాతావరణం, కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాల లేమి కారణాల తో రైతులు రైస్ మిల్లుల వైపు చూస్తున్నారు. ఇదే అదునుగా భావించిన వ్యాపారులు కనికరం లేకుండా వారిని కన్నీళ్లు పెట్టిస్తున్నారు. అటు పాలకులు, ఇటు అధికారులు పట్టించుకోకపోవడంతో రైతన్న దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతూ భారీ నష్టాన్ని చవిచూడాల్సిన పరిస్థితి నెలకొంది. సంక్షేమం మాట అటుంచి పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కేలా చూడాలని వేడుకుంటున్నా పరిస్థితి మాత్రం మారడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. మొత్తానికి మిల్లర్లు సిండికేట్ కావడం ధాన్యం ధరకు చేటుగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేకుండాపోయింది.వానా కాలంలో వర్షాలు బాగా కురువడంతో భూగర్భ జలాలు బాగా పెరిగి జిల్లాలో సాగర్ కాల్వ, చెరువులు, కుంటలు, బావులు, బోర్ల కింద భారీగా వరి సాగయ్యింది. ఉమ్మడి నల్ల గొండ జిల్లా వ్యాప్తంగా 12.85 లక్షల ఎకరాలు వరి సాగు చేయగా సుమారు 30 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా దిగుబడి వస్తున్నట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. .

**పచ్చగింజ పేరుతో తక్కువ ధరకే కొనుగోలు...**

ఉమ్మడి జిల్లాలో మిర్యాలగూడ పట్టణంలో వందల సంఖ్యలో రైస్ మిల్లులు ఉన్నాయి. రైతులకు అందుబాటులో ఉండడంతో వాటిలోనే ధాన్యాన్ని విక్రయించేందుకే రైతులు మొగ్గు చూపుతున్నారు.ధాన్యం ట్రాక్టర్లు రాక ఎక్కువగా ఉంటే రైస్ మిల్లు వ్యాపారులు వాట్సాప్ ద్వారానే సంకేతాలు ఇచ్చుకొని ఆరోజు ఏ ధర వరకు కొనుగోలు చేయాలనేది నిర్ధారించుకొని సిండికేట్ మారి రైతులను దోచుకుంటున్నారు. హెచ్ఎంటీ రకం ధాన్యాన్ని రూ.2100 నుంచి రూ.2200 వరకే అత్యధికంగా కొనుగోలు చేస్తున్నారు. ధర పెంచాలని రైతులు అడిగితే ధాన్యంలో పచ్చగింజ ఉంది. మాకు అవసరం లేదు. మీకు ఇష్టం ఉన్న చోట అమ్ముకోపో అని వ్యాపారులు బెదిరిస్తున్నారు. దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో వ్యాపారులు అడిగిన ధరకే ధాన్యాన్ని వ్యాపారులకు అప్పజెప్పి వెళ్తున్నారు. కాగా మరికొంత మంది రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎన్ని మిల్లుల వద్దకు తీసుకెళ్లినా కొనుగోలు చేసే పరిస్థితి లేదని రైతులు వాపోయారు.

**పది రోజుల క్రితం రూ.2400 నుంచి రూ.2500...**

పది రోజుల క్రితం మిర్యాలగూడ పరిసర ప్రాంతాల రైస్ మిల్లుల్లో కావేరి చింట్లు, హెచ్ఎంటీ ధాన్యం రకానికి రూ.2400 నుంచి రూ.2500 వరకు ధర పెట్టి కొనుగోలు చేశారు. ఎప్పుడైతే దాన్యం మిల్లుల వద్దకు అత్యధికంగా వస్తుందో ఆరోజు వెంటనే ధరలను తగ్గించేస్తున్నారు. వ్యాపారులంతా సిండికేట్గా మారడంతో రైతులు అధిక ధర కోసం ఎన్ని మిల్లుల వద్దకు వెళ్లినా కూడా అంతా ఒక్కటే ధర చెప్పడంతో ఏదో ఒక చోట రైతు విసిగిపోయి తక్కువ ధరకు అమ్ముకొని వెళ్తున్నారు.10 రోజుల క్రితం రూ.2600కు పైగా ధర వేచ్చించి కొనుగోలు చేసిన వ్యాపారులు వారం వ్యవధిలోనే రూ.2100 నుంచి రూ.2200 లకే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. రూ.2300 ధరను కొద్ది మందికి మాత్రమే చెల్లిస్తున్నారు. మొత్తం మీద ఎక్కువ మొత్తంలో ధాన్యాన్ని రూ.2200 వరకే కొనుగోలు చేసి రైతులను నిలువునా దోచుకుంటున్నారు.

**ఆంధ్రా ధాన్యం జోరుగా కొనుగోలు...**

ఒకవైపు నాగార్జునసాగర్ ఆయకట్టు నుంచి జోరుగా ధాన్యం వస్తున్నా కాని రైస్ మిల్లర్లు ఆంధ్రా ధాన్యాన్ని కూడా జోరుగా కొనుగోలు చేస్తున్నారు. ఏపీ నుంచి నంద్యాల, కర్నూలు జిల్లాల నుంచి సన్నధాన్యం లారీల ద్వారా అధికంగా వస్తున్నధాన్యం తక్కువ ధరకే ఇస్తుండంతో ధాన్యాన్ని మాత్రమే ఎక్కువగా మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారు. సాగర్ ఆయకట్టు రైతుల ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. బయటి ధాన్యం రాబట్టే ఇక్కడి ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కొనడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం పై ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే బయటి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ ఈ ప్రాంతపు రైతులను వ్యాపారులు ఇబ్బం దులు పెడుతున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

**హద్దులు దాటి రవాణా**

జిల్లా సరిహద్దులు దాటి ధాన్యం రవాణా జరుగుతున్న అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు న్నారనే విమర్శలు వస్తున్నాయి. ఆసియా ఖండంలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో అత్యధిక రైస్ మిల్లులు ఉండడం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దగ్గర గా ఉండటంతో అక్కడి వ్యాపా రులు ,ఇక్కడి మిల్లర్లతో కుమ్మక్కై ధాన్యం రవాణా సాగిస్తున్నా రనే ఆరోపణలు ఉన్నాయి. అక్కడ మిల్లులు తక్కువగా ఉండ టం వలన సన్నరకం ధాన్యాన్ని ఇక్కడకు తరలిస్తున్నారు. అక్కడ రూ. 2000 ధరకు కొనుగోలు చేసి మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ,ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న ధాన్యం తెల్లవారుజామున మిల్లర్లు దించుకుంటున్నా రు. ఇలా గుట్టు చప్పుడు కాకుండా వ్యాపారం సాగిస్తూ ఇక్కడి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీని ప్రభావం వలన ఇక్కడ ధాన్యం విక్రయించే రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా ముప్పు తిప్పలు పెడుతున్నారు.

**అధికారుల పర్యవేక్షణ కరువు..**

ప్రతి సంవత్సరం ధాన్యం కోతలు ప్రారంభ కాగానే మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న గతంలో ఉన్నత స్థాయి అధికారులు రైస్ మిల్లులతో సమావేశం నిర్వహించి రైతులకు సరైన మద్దతు ధర ఇవ్వాలంటూ రైస్ మిల్లర్లకు దిశానిర్దేశం చేసేవారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే కూడా సమావేశం నిర్వహించి రైతులను ఇబ్బందులు పెట్టవద్దని, రైతులకు మద్దతు ధర అందించాల్సిందేనని ఆదేశాలు జారీ చేసేవారు. వరి కోతలు ప్రారంభమై 20 రోజులు దాటినా కూడా ఇంతవరకు రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించకపోవడం వల్ల రైస్ మిల్లు వ్యాపారులు మద్దతు ధర అందించకుండా ఇబ్బందులు పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు మిల్ పాయింట్ల వద్దకు వచ్చి రైతుల ధాన్యానికి మద్దతు ధర అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**Protium**
**ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ఆఫీస్ ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్వాధీనతా ప్రకటన**
**(సెక్షన్ 13(4) & అనుబంధం- IV ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా)**

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) (SARFAESI యాక్ట్) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకముందు ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్‌గా** వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది : 10 జనవరి, 2025**తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీతలు: ఎ ఆర్ ఫర్నీచర్ అండ్ బెడ్ వర్క్స్, ప్రొప్రైటర్ : మహమ్మద్ అజాం తండ్రి లేట్ మహమ్మద్ జిలాని అలియాస్ మహమ్మద్ జిలాని సహ-రుణగ్రహీత 1) మహమ్మద్ అజాం తండ్రి లేట్ మహమ్మద్ జిలాని అలియాస్ మహమ్మద్ జిలాని 2) రబియా బేగం భర్త మహమ్మద్ అజాం తండ్రి లేట్ మహమ్మద్ జిలాని అలియాస్ మహమ్మద్ జిలాని** వారికి చెందిన **రుణ ఖాతా నెం.GS018EEL2358644** క్రింద నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **తేది : 6 జనవరి, 2025 నాటికి రూ.25,36,267.06 (రూపాయలు ఇరవై ఐదు లక్షల ముప్పై ఆరు వేల రెండు వందల అరవై ఏడు మరియు పైసలు ఆరు మాత్రమే)**ను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత(లు) బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు చట్టములోని సెక్షన్ 13 ఉప సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది : 10 ఏప్రిల్ 2025**న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం **తేది : తేది : 6 జనవరి, 2025 నాటికి రూ.25,36,267.06 (రూపాయలు ఇరవై ఐదు లక్షల ముప్పై ఆరు వేల రెండు వందల అరవై ఏడు మరియు పైసలు ఆరు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ + వెచ్చించిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ:**
ఎ) **స్థిరాస్తులు :** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, గొల్కొండ ఫోర్ట్ మోతిదర్వాజ సదత్ నగర్ గల 53 చ.గ.లు లేదా 44.30 చ.మీ.ల విస్తీర్ణం మున్సిపల్ నెం.9-11-2/1/142/1 (ఇం.నెం. 9-11-2/1/142 యొక్క పాత పోర్షన్‌కు ఉత్తర ప్రత్యుత్తరం) ఇంటి యావత్తు (పిటిఐ నెం.1130904697) **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి ఇం.నెం.9-11-2/1/143, **దక్షిణం:** సాధారణ మార్గం, మెట్లు మరియు ఇం.నెం.9-11-2/1/142 యొక్క పోర్షన్, **తూర్పు:** రోడ్, పడమర : రోడ్. ఇతర అన్ని హక్కులు, భవనములు, పెంపుదలలు మరియు అనుబంధపు అనుభవ హక్కులు అదనము.

**స్వాధీనత తేది: 10 ఏప్రిల్ 2025**
**స్వాధీనత ప్రదేశం: హైదరాబాద్**
**సం/- అధీకృత అధికారి**
**ప్రోటీయం ఫైనాన్స్ లిమిటెడ్**

# మంజూరైన ప్రాజెక్టును మొదటగా పూర్తిచేయండి

- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10 ఏళ్ళు తెలంగాణ రాష్ట్రం గణనీయంగా అభివృద్ధి జరిగింది
- ఎలాంటి పర్యావరణ అనుమతులను తీసుకోకుండా, మూసినదిని అభివృద్ధి చేస్తాననడం పొన్నంకె చెందింది
- మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్




**కరీంనగర్, ఏప్రిల్ 11(నినాదం న్యూస్) :** నగరంలోని ఒక ప్రైవేటు హొటల్లో శు క్రవారం రోజున స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్ లు మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ,బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సిద్ధమయ్యన్నారు. కరీంనగర్ అంటేనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఇష్టమైన జిల్లా అని ఎన్నో సందర్భాల్లో చెప్పడం జరిగిందని, కరీంనగర్ లో ప్రారంభించిన ఏ కార్యక్రమమైన విజయవంతమవుతుందని వారు భావిస్తారని, 2001లో పార్టీని కరీంనగర్ లోనే ప్రారంభించారని, తదనంతరం రైతుబంధు, దళిత బంధులాంటి గొప్ప కార్యక్రమాలు ఇక్కడే వారు ప్రారంభించారని, ప్రజల సంక్షేమం కోసం వారు చేపట్టిన ప్రతి ఒక్క కార్యక్రమం విజయవంతమైందన్నారు. అదేవిధంగా సిల్వర్ జూబ్లీ వేడుకలకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతిఒక్క బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తరలి వెళ్లేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,50,000 మందికి తగ్గకుండా సభకు వెళ్లేందుకు అన్ని చర్యలను తీసుకున్నా మన్నారు. ముఖ్యంగా ప్రజలను సభకు తరలించడానికి రవాణాకు సంబంధించి ఆర్టీసీ నుండి 400 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. వాటికి డబ్బులను కూడా చెల్లించడం జరిగిందన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో బిఆర్ఎస్ కుటుంబ సభ్యులతో సమావేశాలు నిర్వహించామని, సభకు తరలివచ్చేందుకు బిఆర్ఎస్ కార్యకర్తలతో పాటు ఇటు ప్రజల్లో కూడా చాలా డిమాండ్ ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఇంకా 200 బస్సులు కావాలని ఆర్టీసీని అడగనున్నట్టు వారి తెలిపారు. ఆర్టీసి రవాణా తోపాటు, పలు ప్రైవేట్ పాఠశాలల బస్సులతో పాటు, మహారాష్ట్ర నుండి కూడా బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10 ఏళ్ళు తెలంగాణ రాష్ట్రం గణనీయంగా అభివృద్ధి చెందిందని, అందులో కరీంనగర్ ది ప్రత్యేక స్థానం అన్నారు. అప్పటి ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్యేగా నేను అప్పటి మంత్రి ఈటల రాజేందర్ లో కలిసి, సబర్మతి రివర్ ఫ్రంట్ ను అధ్యయనం చేసి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి సుమారు 750 కోట్ల రూపాయలతో, కరీంనగర్లో మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును ప్రారంభించి పనులను చేపట్టామని, అయితే ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో స్విచ్ ఆఫ్ చేసినట్టే పనులను ఆపేసారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ మూసీ నదిని సబర్మతి రివర్ ఫ్రంట్ మాదిరిగా అభివృద్ధి చేస్తానని వారు చెప్పడం శోచనీయమన్నారు. అదేవిధంగా కరీంనగర్ కే తలమానికమైన కేబుల్ బ్రిడ్జి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, కనీసం బ్రిడ్జి పైన తారు వేయకుండా గుంతలుగా ఉన్న పరిస్థితి నెలకొందన్నారు. డైనమిక్ లైట్స్ వెలగకుండా పోయాయని, వాటిని పట్టించుకున్న నాథుడే లేడన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంవత్సరనరం కాలం పూర్తయిందని, కానీ ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ప్రభుత్వ పాలన కుంటుపడిందని వారు విమర్శించారు. ఇప్పటికైన ఎవరో ఒక మంత్రి జిల్లాకు ఇన్చార్జిగా ఉండి , మా ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్లు, తుల ఉమ, కనుమల్ల విజయ, మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అక్బర్, బిఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సెమినార్ హాల్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** జిల్లా కేంద్ర గ్రంథాలయంలో రూ.80 లక్షల వ్యయంతో నిర్మాణ దశలో ఉన్న సెమినార్ హాలు పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ సందర్శించారు. గ్రంథాలయానికి సంబంధించి సెమినార్ హాల్ నిర్మాణ దశలో ఉండగా పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి వివరాలను అధికారులు కలెక్టర్ వివరించారు. అభివృద్ధి పను లపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ ఎండి. అజీజ్ ఖాన్, జిల్లా ఖజానా శాఖ అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్, ఈఈ నరేందర్ రెడ్డి, డిఈ జలీల్ ఖాన్, జిడబ్ల్యుఎంసి డిఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.త్వ అధికారులు మిల్ పాయింట్ల వద్దకు వచ్చి రైతుల ధాన్యానికి మద్దతు ధర అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# చిన్నారుల్లో పోషకాహార లోపాలు తగ్గించడానికి కృషి చేయాలి




**సుల్తానాబాద్, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** చిన్నారుల్లో పోషకాహార లోపాలు తగ్గించడానికి కృషి చేయాలి అని మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ ర మేష్ సూచించారు. శు క్రవారం సుల్తానాబాద్ మం డల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో కలెక్టర్ ఆదే శాల మేరకు గ్రోత్ డే నిర్వహించారు. ముఖ్యంగా చిన్నపిల్లల బరువులు ఎత్తులు భుజాల కొలతలు తీయాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ,రెండు సంవత్సరాల కంటే తక్కువ వ యస్సున్న చిన్నారుల పెరుగుదలను నిరంతర ప ర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి చిన్నారికి రోజువారీగా పౌచుగాహారం అందాల చూడాలని, తప్పకుండా గుడ్లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడి టీచర్ టప్పు. శ్రీలత తో పా టు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో ఘనంగా గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమం


- 60 దాటిన వృద్ధులకు చీరలు, పంచలు పంపిణీ చేసిన మిట్టపల్లి ప్రవీణ్




**సుల్తానాబాద్,ఏప్రిల్ 11(నినాదం న్యూస్ ):** సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని 6వ వార్డు సుభాష్ నగర్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో గావ్ చలో-భస్తీ చలో కార్యక్రమం ని ర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి హాజరయ్యారు. మొదటగా పెరిగిద్దల హనుమాన్ దేవాలయంలో పాఠశాలలో స్వచ్ఛ భారత్ కార్య క్రమములో బాగంగా దేవాలయాన్ని, పాఠశాలను శుద్ధి చేశారు.బిజెపి జిల్లా అధ్యక్షులు మాట్లాడు తూ... దేశంలోని ప్రతి రాష్ట్రములో ఈ కార్యక్రమా లు జరుగుతున్నాయి. దేశంలో ప్రతి బస్తీలో క్రియ శీలాక కార్యకర్తలతో కలిసి ప్రతి బస్తిలో సమస్యల గురించి, కార్యకర్తల సమస్య లో బాగోగుల గురిం చి, దేశంలో జరుగుతున్న అభివృద్ధి గురించి తెలి యజేసారు. నరేంద్రమోడీ మన దేశానికి అందించి న అభివృద్ధి సుల్తానాబాద్ మండలానికి ఎంతగా నో తోడ్పడిందని కొనియాడారు. అనంతరం బిజె పి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ 60 సంవత్సరా లు నిండిన వృద్ధ మహిళలకు చీరలు, వృద్ధులకు పంచలు పంపిణి చేశారు.బస్తీ వాసులతో కలిసి బిజెపినాయకులు సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రధాన కా ర్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా కార్యదర్శి సౌ దరి మహేందర్ యాదవ్,ఎనగందుల ఎల్లయ్య, సలిగంటి కొమురయ్య, ఓబీసీ మోర్చా జిల్లా అ ధ్యక్షులు చాతరాజు రమేష్, నాగుల మల్యాల తిరుపతి, కోట నాగేశ్వర్, అన్నమనేని రఘుపతి రావు, వెగొలపు శ్రీనివాస్ గౌడ్, లంక శంకర్, వన జా, భాగ్యలక్ష్మి,మాటురిలత, గజభింకర్ పవన్, ఎగొలపు సదయ్య గౌడ్, ఎల్లాంకి రాజు, కందు నూరి కుమార్, బుర్ర సతీష్ గౌడ్, కొల్లూరి సంతోష్, శేకర్ మాస్టర్, మెండ శంకరయ్య పల్లె తిరుపతి, వల్సాయి కిరణ్, గుడ్ల వెంకటేష్, పోచంపల్లి ఈ శ్వర్ బస్తీ మహిళలు ,బిజెపి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది

- కాంగ్రెస్ పార్టీ రామగుండం పట్టణ అధ్యక్షుడు ఈదునూరి ప్రసాద్



**గోదావరిఖని ఏప్రిల్ (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో చేపట్టిన జై బాపు... జై భీమ్... జై సంవిధానం కార్యక్ర మంలో భాగంగా ఈరోజు రామగుండం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో రామ గుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హరిప్రసాద్ మాట్లాడుతూ మతతత్వ పార్టీ అయినా బిజెపి భారతదేశంలోని ప్రజలను తప్పుదారి పట్టిస్తూ మత విద్వేషాలు రెచ్చగొట్టి లబ్ధి పొందుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందని ప్రజలకు వివరిస్తూ గాంధీ మార్గంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయ పౌరునిపై ఉందని అందుకోసమే దేశంలోని ప్రజలను మేల్కొల్పడం కోసమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధానం అనే నినాదంతో ప్రజలను మేలుకొలపాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఆదేశించాగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ప్రతి నియోజకవర్గంలోని ప్రతి పట్టణంలో ప్రెస్మీట్లో పెట్టి ప్రజలను చైతన్య పరచాలని అదేవిధంగా గడపగడప తిరుగుతూ బిజెపి పార్టీ కుట్రపూరిత మత విద్వేషాలను ప్రజలకు తెలియజేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మతకత్వ పార్టీల కుట్రలను తిప్పికొడుతూ భారత రాజ్యాంగం పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఈసంపల్లి అంజుల్, మహమ్మద్ ఉస్మాన్ షరీఫ్, 1,20,22బీ డివిజన్ల అధ్యక్షులు బొద్దుల శంకర్, సిరిశెట్టి సతీష్ గౌడ్, ఎండి అప్సర్ (బుతుల్), కాంగ్రెస్ పార్టీ బీసీ మరియు మైనారిటీ సెల్ అధ్యక్షులు సాదు రమేష్, ఎండి యాసిన్,ప్ బంధారపు బుగ్గ రాములు గౌడ్, ఓదెల రాజమౌళి, సుధాగోని సతీష్ గౌడ్, సూరతార, ఎండి జబ్బర్, ఈదునూరి వెంకటస్వామి, కునారపు ప్రేమ్ కుమార్, ఎండి ముక్తార్, ఎండి యాసీన్, సానగొండ లక్ష్మణ్, లడ్డు, పందుల కృష్ణ, ఇంజపల్లి ప్రణీత్, పిల్లి సూరి, బాబు ఖాన్, బాబు బాయ్, గుర్రం అంజయ్య, ముత్తారం శ్రీనివాస్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి



**హైదరాబాద్, ఏప్రిల్ (నినాదం న్యూస్) :** మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా, ఈరోజు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి శ్రీలత శోభన్ రెడ్డి గారు టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డి లాలాపేట్ తార్నాక చౌరస్తాలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే జీవితసిద్ధాంతాలు, వారి ఆశయాలు, సమాజం కోసం వారు చేసిన గొప్ప కృషిని గురించి వివరించారు. ఆమె మాట్లాడుతూ, "జ్యోతిరావు పూలే సమాజంలో మహిళల హక్కుల కోసం, అణగారిన వర్గాల ఉద్ధరణ కోసం అపార కృషి చేశారు. వారు స్థాపించిన సత్యశోధక సమాజం భారతదేశ సమాజానికి మార్గదర్శకంగా నిలిచింది" అని అన్నారు. ఈ సందర్భంగా టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ, "జ్యోతిరావు పూలే గారు విద్య, సమానత్వం, సమాజంలో దురాచారాలను రూపుమాపడంలో కీలక పాత్ర పోషించారు. వారి ఆలోచనలను మనం పాటించాల్సిన అవసరం ఎంతో ఉంది' అని అన్నారు. కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతి నిధులు, సామాజిక సేవకులు, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను మరోసారి స్మరించుకున్నారు.




# కుట్రదారులను పట్టుకోవాల్సిందే !

సంపాదకీయం

2008 ముంబయి దాడుల కుట్రల వెనక ఎవరెవరు ఉన్నారన్నది బయటకు రావాల్సి ఉంది. ఈ కేసులో పాకిస్థాన్ ప్రమేయం ఉన్నట్లు భారత్ గట్టి ఆధారాలు సేకరించినా పాక్ తోసిపుచ్చింది. అయితే ప్రపంచం ముందు పాక్‌ను దోషిగా నిలబెట్టడంలో భారత్ విజయం సాధించింది. కసబ్ తదితరులను ఉరితీసాక కూడా పాక్ ఉగ్రవాదాన్ని ఎప్పటికప్పుడు ప్రపంచ వేదికలపై భారత్ ఎండగడుతూనే ఉంది. ఇదే క్రమంలో పాక్‌కు కూడా గట్టిగా బుద్ధి చెప్పేలా చర్యలు తీసుకునేందుకు వెనకాడడం లేదు. గతంలో పాలకులు పాక్ పట్ల నిర్లిప్తంగా వ్యవహరించారు. ఎన్నిమార్లు అవకాశాలు వచ్చినా వదిలేశారు. అవే ఇప్పుడు మనకు శాపంగా మారాయి. పాక్‌తో యుద్ధం, బంగ్లాదేశ్ విముక్తి తదితర సందర్భాల్లో పాక్‌ను తుదముట్టించివుంటే ఇవాళ ఈ దుర్గతి పట్టేది కాదు. తాజాగా ఇప్పుడు తహవ్వుర్ రాణాను రప్పించడంలో భారత్ కృషి మరువలేనిది. ఇదే సందర్భంలో రాణా నుంచి వివరాలు సేకరిస్తే..ముంబై దాడుల వెనక ఉన్న పెద్ద తలకాయల పేర్లు బయటపడగలవు. అయితే రాణా అంత సులువుగా బయటపడతాడని అనుకోవడానికి లేదు. ఇకపోతే భారత్ పట్ల నరనరాన వ్యతిరేకతను నింపుకున్న రాణా ముంబై దాడుల కోసం ఎంతగా తెగించాడన్నది ప్రపంచ దేశాలతో పాటు పాక్‌కు కూడా అర్థం అయివుంటుంది. ముంబై దాడుల వెనక ఉగ్రవాదులుగా మారిన ఇద్దరు స్కూల్ ఫ్రెండ్స్ మాస్టర్ మైండ్స్‌గా వ్యవహరించారు. 166 మంది ప్రాణాలు పొట్టన పెట్టుకొన్నారు. అమెరికా చట్టాల్లోని లొసుగుల్ని వాడుకొని భారత్‌కు దొరక్కుండా తప్పించుకోవాలని విశ్వప్రయత్నం చేశారు. చివరికి ఒకరిని జాతీయ దర్యాప్తు సంస్థ భారత్‌కు తీసుకొచ్చింది. మరొకరు అమెరికా జైల్లోనే ఇప్పటికీ ఉన్నాడు. వారిద్దరే తహవ్వుర్ రాణా, డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ. వీరిద్దరి వయస్సు 64 ఏళ్లు. వీరిని గుర్తించి ఇరికించడం లో ఎన్ఐఎ తీవ్రంగా కృషి చేసింది. వీరిద్దరూ పాక్‌లోని హసన్‌అబ్దుల్‌లోని సైనిక అకాడమీ అయిన క్యాడెట్ కాలేజ్ (సీసీహెచ్)లో చదువుకున్నప్పటి నుంచి మిత్రులు కావడం, తరవాత ఉగ్రవాదులు గా మారడం గమనించాలి. ఇక్కడ బోర్డింగ్ స్కూల్, కాలేజ్ నిర్వహిస్తున్నందున వీరిద్దరూ ఇక్కడ చేరారు. తరవాత మిత్రులుగా మారారు. 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటాయి. వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వీటిలోకి ఎంపిక చేస్తారు. డేవిడ్ హెడ్లీ పాకిస్థానీ దౌత్యవేత్త, బ్రాడ్‌కాస్టర్ అయిన దావూద్ సయ్యద్ గిలానీ, ఓ అమెరికా జాతీయురాలికి పుట్టాడు. ఆ తర్వాత గిలానీ కుటుంబం పాక్‌కు వలస వెళ్లింది. అక్కడే హెడ్లీ సీసీహెచ్‌లో చేరాడు. ఇక తహవ్వుర్ రాణా 1961లో ఓ హైస్కూల్ ప్రిన్సిపల్ కుటుంబంలో జన్మించాడు. ఇతడూ సీసీహెచ్‌లోనే చేరాడు. అక్కడే తొలిసారి హెడ్లీ–రాణా మిత్రులుగా మారారు. అక్కడి నుంచే వారి ఉగ్రరచనలకు బీజం పడిరదని చెప్పాలి. ఆ తర్వాత కాలంలో హెడ్లీ తల్లితో కలిసి అమెరికా లోని ఫిలడెల్ఫియాకు వెళ్లిపోయాడు. అక్కడ అతడు మాదక ద్రవ్యాల వ్యాపారం, కీలక సమాచారాన్ని ఏజెన్సీలకు విక్రయించేవాడు. పాక్‌లో లష్కరే, సైన్యానికి, ఇటు– అమెరికాలోని సీఐఏకు ఇన్ఫర్మేషన్ చేరవేసేవాడు. మరోవైపు రాణా పాక్ ఆర్మీ మెడికల్ కోర్‌లో కెప్టెన్ హోదాలో పని చేశాడు. 1997లో ఆర్మీని వదిలేసి.. భార్యతో కలిసి కెనడాకు వలసవెళ్లి 2001 నాటికి పౌరసత్వం సంపాదించాడు. టొరెంటోలో 'ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్ సర్వీస్' పేరిట ఓ సంస్థను స్థాపించాడు. ఆ తర్వాత దాని కార్యాలయాలను చికాగో, న్యూయార్క్‌ల్లోను తెరిచాడు. ఈ కంపెనీ ముసుగులోనే అతడు ముంబయి దాడులకు కుట్రను అమలు చేశాడని బహిర్గతం అయ్యింది. 2006 నుంచి ముంబయి దాడులకు కుట్ర రచన మొదలైంది. ఇవన్నీ కూడా ఎన్ఐఎ సేకరించగలిగింది. అదే ఏడాది హెడ్లీ తొలిసారి ముంబయిని సందర్శించాడు. అప్పుడు మెస్సర్స్ ఇమిగ్రేషన్ లా సెంటర్ పేరిట ఓ కార్యాలయం ఏర్పాటుకు ఆర్‌బీఐకు పత్రాలు సమర్పించాడు. వీటిపై రేమాండ్ జోసఫ్ శాండర్స్ అనే వ్యక్తి సంతకాలున్నాయి. ఇది రాణాకు చెందిన ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్‌కు అనుబంధంగా పనిచేసింది. ఇందుకోసం టార్డియో ఏసీ మార్కెట్‌లో ఆఫీస్ స్పేస్ తీసుకొన్నాడు. భారత్ వచ్చినప్పుడు దానిని స్థావరంగా వాడుకొన్నాడు. మొత్తం ముంబయిలో ఎనిమిది సార్లు పర్యటించి రెక్కీలు నిర్వహించాడని ఎన్ఐఎ పసిగట్టింది. దాడులకు రెండు వారాల ముందు రాణా స్వయంగా భారత్‌కు వచ్చాడు. అతడు ఫైవ్‌స్టార్ హోటల్ పొవాయ్‌లో దాదాపు 10 రోజుల పాటు తిష్ఠ వేసి కుట్రలు పన్నాడు. డేవిడ్ హెడ్లీకి అవసరమైన వీసాను రాణానే ఇప్పించినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ వెల్లడిరచింది. ఇందుకోసం అతడి పేరు, తండ్రి వివరాలను తప్పుగా చూపించారు. ముంబయిలో తన ఎనిమిది రెక్కీల సందర్భంగా హెడ్లీ నిరంతరం రాణాతో టచ్‌లో ఉన్నాడు. ఇందుకోసం 231 ఫోన్‌కాల్స్ చేశాడని ఎన్ఐఎ గుర్తించింది. అతడు చేసిన సాయానికి ప్రతిగా..పాక్ ఐఎస్ఐ అధికారులతో మాట్లాడి ఓ డీల్ కుదిర్చాడు. రాణా పాకిస్థాన్‌ను సందర్శించడానికి వీలుగా అతడికి మేజర్ ఇక్బాల్‌ను పరిచయం చేశాడు. దీంతో ఆ మేజర్ రాణాతో మాట్లాడినట్లు తేలింది. భారత్‌లో ఉన్నప్పుడు నేరుగా పాక్‌కు కాల్స్ చేయొద్దని హెడ్లీకి స్పష్టమైన ఆదేశాలున్నాయి. ముంబయి దాడుల తర్వాత కూడా హెడ్లీ–రాణా టచ్‌లో ఉన్నారు. ఇక విజయ వంతంగా ముంబయిలో మారణహోమం సృష్టించినందుకు ఉగ్రవాది లష్కరే సాజిద్‌ను రాణా అభినందిం చాడు. ఈ దాడిలో మరణించిన ఉగ్రవాదులకు పాక్ అత్యున్నత పురస్కారం నిషాన్ ఈ హైదర్ ఇవ్వాలని హెడ్లీ వద్ద రాణా వ్యాఖ్యానించాడు. భారతీయులకు అలా జరగాల్సిందేనని కూడా వ్యాఖ్యానించాడు. 2009 అక్టోబర్ 3న చికాగో అంతర్జాతీయ విమానాశ్రయంలో హెడ్లీని ఎఫ్‌బీఐ అరెస్టు చేయడంతో ఇద్దరి స్నేహం ముగిసింది. అతడు సీఐఏకు పని చేస్తున్నా.. తరచూ పాక్‌కు వెళ్లి రావడంపై అమెరికా నిఘా సంస్థ కన్నేసింది. డెన్మార్క్‌లోని కోపన్‌హెగన్‌లో ఉగ్రదాడికి కుట్ర పన్నుతున్నట్లు అతడిపై అనుమానాలు ఉన్నాయి. అప్పటికే హెడ్లీని తమకు అప్పగించాలని భారత్ అమెరికాను కోరుతోంది. ఆ తర్వాత కొన్ని నెలలకే రాణాను కూడా డెన్మార్క్ కుట్ర కేసులో అరెస్టు చేశారు. ఈ నేరం నిరూపితమైనా.. భారత్‌లో ముంబై దాడుల కుట్ర అభియోగాలు మాత్రం వీగిపోయాయి. ఈ విచారణ సందర్భంగా తనను హెడ్లీ ఇందులోకి లాగాడని రాణా చెప్పాడు. డెన్మార్క్ కుట్ర కేసులో రాణాకు వ్యతిరేకంగా హెడ్లీ కూడా సాక్ష్యం చెప్పడంతో ఈ కేసులో రాణాకు 14 ఏళ్ల జైలు శిక్ష పడిరది. అతడు 2020 కొవిడ్ సమయంలో విడుదలయ్యాడు. ఆ మర్నాడే అతడిని అరెస్టు చేయడానికి నేరగాళ్ల అప్పగింత ఒప్పందం మేరకు అమెరికా వారెంటు కోరింది. దాదాపు ఐదేళ్లు వివిధ దశల్లో జరిపిన న్యాయపోరాటం తర్వాత అతడు విచారణను ఎదుర్కోవడానికి భారత్‌కు తీసుకొచ్చారు.మొత్తంగా ఎన్ఐఎ చేసిన కృషి సాహససోపేత మైనదని చెప్పాలి. ఇది ఓ అరకంగా అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్టను పెంచేదే. రాణ నోరు మెదిపితేనే విషయాలు, వివరాలు బయటకు వస్తాయి. అప్పుడే మనకు విజయం దక్కుతుంది.

# భారీ వర్షాలతో యూపీ అతలాకుతలం

## 22మంది మృతి చెందినట్లు వెల్లడి- సాయం ప్రకటించిన సిఎం యోగి



లక్నో: ఉత్తరప్రదేశ్‌లో గురువారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల వల్ల కనీసం 22 మంది అయినా మృతి చెందారు. ఇక ఈ వర్షాల దెబ్బకు 15 ఇళ్లు ధ్వంసమయ్యాయి. 45 జంతువులు చనిపోయినట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఈ సందర్భంగా మృతులకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయలు పరిహారాన్ని ప్రకటించారు. ఈ మేరకు యోగి ఆదిత్యనాథ్ ఎక్స్ పోస్టులో వెల్లడిరచారు. కాగా, శుక్రవారం కూడా ఉత్తరప్రదేశ్‌లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో ప్రాంతీయ వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. లక్నో, వారణాసి, అయోధ్య, చందౌలీ, బారాబంకి, శ్రావస్తి, బలరామ్‌పూర్, మహారాజ్‌గంజ్, సిద్ధార్థ నగర్, ఖుషీనగర్, గోండా, బస్తీ, గోరఖ్‌పూర్, డియోరియా, ఉన్నావ్, ప్రతాప్‌గఢ్, అమేథి, సుల్తాన్‌పూర్, జౌన్‌పూర్, అంబేద్కర్ నగర్, సన్బీర్ నగర్, సుల్తాన్‌పూర్, ఎస్.రa◌ాజీపూర్ వంటి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనావేసింది. బీహార్‌లో ఉరుములు, మెరుపుల వర్షం వల్ల 21 మంది మృతి చెందారు. ఒకరు పిడుగుపాటుకు గురై మృతి చెందారు. ఈ వర్షాల వల్ల ఇళ్లు కూలిపోయాయి. పశువులు మృతి చెందాయి. భారీగా పంట నష్టం జరిగింది. ఈ ఘటనలో మృతులకు బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ సంతాపం తెలిపారు. మృతుల కుటు–ంబాలకు నాలుగు లక్షల రూపాయలు పరిహారాన్ని ప్రకటించారు.

## తహవ్వుర్ హుస్సేన్ రాణాను అప్పగించడం

# మోడీ దౌత్య విజయానికి ప్రతీక

## ప్రశంసలు కురిపిస్తున్న నెటిజన్లు



**న్యూ ఢిల్లీ, (నినాదం):** ప్రపంచాన్ని వణికించిన ముంబయి ఉగ్రదాడి ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవ్వుర్ హుస్సేన్ రాణాను ఎట్టకేలకు భారత్‌కు తీసుకుని రావడం ఓ రకంగా భారత్ దౌత్య విజయంగా చెప్పుకోవాలి. వివిధ దేశాలతో దౌత్యపరంగా అనుసరిస్తున్న వ్యవహారాలను గమనించినప్పుడు రాణాను అమెరికా అప్పగించడం అన్నది ఓ రకంగా మోడీ దౌత్య విజయంగానే చూడాలి. అలాగే ఎన్ఐఎ చేసిన కృషి కూడా తక్కువేం కాదు. ఈ కారణంగానే రాణను అమెరికా అప్పగించడంతో భారత్‌కు తీసుకొచ్చారు. ప్రస్తుతం అతడు ఎన్ఐఏ కస్టడీలో ఉన్నాడు. ఈ పరిణామాల నేపథ్యంలో తహవ్వుర్ రాణా కేసుకు సంబంధించి గతంలో ప్రధాని మోదీ చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. 14 ఏళ్ల క్రితం చేసిన ఆ పోస్ట్‌లో రాణా కేసును ఉద్దేశిస్తూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ దౌత్య విధానాలను మోదీ తీవ్రంగా విమర్శించారు. 2011లో ఈ కేసుపై అమెరికా కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ముంబయి దాడుల్లో రాణా ప్రత్యక్ష పాత్ర లేదని తేల్చింది. అయితే, ఆ ఘటనకు కారణమైన ఉగ్ర సంస్థకు అండగా నిలిచాడన్న అభియోగాలపై అతడిని దోషిగా తేల్చింది. ఈ తీర్పుపై 2011 జూన్ 10న ప్రధాని మోదీ ట్విటర్ వేదికగా స్పందించారు. ముంబయి దాడుల ఘటనలో తహవ్వుర్ రాణాను అమాయకుడని యూఎస్ ప్రకటించడం.. భారత సార్వభౌమత్వాన్ని అవమానించడమే. మన దేశ విదేశాంగ విధానానికి ఇది భారీ ఎదురు దెబ్బ అని మోదీ ఆనాటి పోస్ట్‌లో రాసుకొచ్చారు. అప్పుడాయన గుజరాత్ సిఎంగా ఉన్నారు. ప్రస్తుతం రాణా అప్పగింత నేపథ్యంలో ఈ పోస్ట్‌ను నెటిజన్లు షేర్ చేస్తూ.. ప్రధాని దౌత్య విధానాలను కొనియాడుతున్నారు. తహవ్వుర్ రాణాను తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం భారీ విజయాన్ని సాధించిందని ప్రశంసిస్తున్నారు. ఇకపోతే రాణా అప్పగింతపై అమెరికా స్పందించింది. ఉగ్రదాడుల బాధ్యులకు తగిన శిక్ష పడేలా భారత్ చేస్తున్న ప్రతి పనికి సుదీర్ఘకాలంగా అమెరికా మద్దతు అందిస్తూ వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పెను సమస్యగా మారిన ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ఈ రెండు దేశాలు కలిసి పని చేస్తున్నాయి. ఆ నిబద్ధతను చాటిచెబుతూ తహవ్వుర్ రాణాను అప్పగించాం అని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టమ్మీ బ్రూస్ వెల్లడిరచారు. అమెరికాలోని లాస్ ఏంజెలెస్ నుంచి తహవ్వుర్ రాణాను అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ప్రత్యేక విమానంలో గురువారం దిల్లీకి తీసుకొచ్చారు. అనంతరం పటియాల హౌస్ కోర్టులో హాజరుపర్చారు. దీనిపై కోర్టు విచారణ జరిపి రాణాను 18 రోజుల ఎన్ఐఏ కస్టడీకి అప్పగించింది. ఇప్పుడు కస్టడీలో రాణాను ప్రశ్నించడం ద్వారా వివరాలు రాబట్టనున్నారు. ప్రధాని మోదీ ఫిబ్రవరిలో అమెరికా వెళ్లినప్పుడే రాణా అప్పగింతకు మార్గం సుగమమైంది. 14న మోదీతో జరిగిన సమావేశానంతరం సంయుక్త మీడియా సమావేశంలో ట్రంప్ ఈ విషయాన్ని ప్రకటించారు. భారత్, అమెరికాల మధ్య నేరస్థుల అప్పగింత ఒప్పందం ఉండటంతో రాణాను అగ్రరాజ్యం కస్టడీలో ఉంచింది. అతడి అప్పగింతపై అన్ని కోర్టుల్లో ఎన్ఐఏ విజయం సాధించడంతో తరలింపు సాకారమైంది. రాణాను భారత్‌కు అప్పగించాలని 2023 మే 16వ తేదీన సెంట్రల్ డిస్ట్రిక్ట్ ఆఫ్ కాలిఫోర్నియా జిల్లా కోర్టు ఆదేశాలిచ్చింది. దానిని నైన్త్ సర్క్యూట్ కోర్టులో పలు లిటిగేషన్లద్వారా అతడు సవాలు చేశాడు. వాటన్నింటినీ కోర్టు తిరస్కరించింది. అనంతరం రిట్ ఆఫ్ సర్టియోరరితోపాటు హెబియస్ పిటిషన్లను, అత్యవసర అప్పీళ్లను యూఎస్ సుప్రీంకోర్టులో రాణా దాఖలు చేశాడు. వాటిని సుప్రీంకోర్టు ఇటీవల తిరస్కరించడంతో అతడి అప్పగింతకు మార్గం సుగమమైంది. రెండు దేశాల మధ్య ఒప్పందం కారణంగా భారత్ సరెండర్ వారెంట్‌ను పొందడంతో రాణాను తరలించడం ప్రారంభమైంది. చివరకు అతడిని భారత్‌కు తీసుకొచ్చి భారత్ భారీ విజయం సాధించింది. తహవ్వుర్ రాణాను దేశానికి తీసుకు రావడాన్ని అతి పెద్ద దౌత్య విజయంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇది మోదీ ప్రభుత్వ దౌత్య నైపుణ్యాన్ని, న్యాయంపై నిబద్ధతను తెలియజేస్తుందని షా పేర్కొన్నారు. అయితే రాణా అప్పగింత పక్రియను యూపీఏ హయాంలో ప్రారంభించామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. కానీ మోడీ విదేశాంగ విధానంపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ఇప్పుడు సమాధానం చెప్పాలి.

# గోవధ శాలగా మారిన ఎస్వీ గోశాల

## ఈ పాపం టిటిడితో పాటు కూటమి ప్రభుత్వానిదే - మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి విమర్శలు



**తిరుపతి,(నినాదం):** ఎస్వీ గోశాల గోవధ శాలగా మారింది.. ఇది సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన పాపమే అంటూ టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుపతిలోమీడియాతో మాట్లాడిన ఆయన.. గోవులు దేవుళ్లతో సమానం.. టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ గోశాలలో గోవులు దారుణంగా చనిపోతున్నాయి.. వెంకటేశ్వర స్వామికి ప్రీతికరమైనది గోమాత.. హిందూ ధర్మ పరిరక్షణ ధ్యేయం అంటున్న ఎన్డీఏ ప్రభుత్వంలో వందకు పైగా గోవులు చనిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.. టిటిడి అధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ గోశాలలో గత మూడు నెలలుగా వందకుపైగా ఆవులు చనిపోతున్నా.. పట్టించుకోకుండా ఉన్నారు.. ఎస్వీ గోశాలలో గోవులను దుస్థితి దారుణంగా ఉంది. వందకు పైగా ఆవులు చనిపోయాయి.. ఆ లెక్కలు, ఆవుల మృతి బయటకు రాకుండా చూశారు.. కనీసం పోస్టు మార్టం లేకుండా గుట్టుచప్పుడు కాకుండా తరలించారు. ఈ మహాపాపం టిటిడిది, ప్రభుత్వానిది కాదా అని నిలదీశారు. గోశాలపై పర్యవేక్షణలో అధికారి లేకపోవడం తోనే ఈ దుస్థితికి కారణం అన్నారు కరుణాకర్‌రెడ్డి.. గోవుల మరణాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేసిన ఆయన.. ఎస్వీ గోశాల నుండి తిరుమలకు పాలు వెళ్తాయి.. స్వామి వారికి నైవేద్యంగా వెన్న ఇక్కడ నుండి ఇస్తారు.. వైసీపీ పాలనలో గుజరాత్, రాజస్థాన్ సహా ఇతర రాష్ట్రాల నుండి ఆవులను తీసుకోచ్చి స్వామి వారి సేవలు అందించాం.. 580 ఆవులను మా ప్రభుత్వంలో తీసుకొచ్చాం... వైసిపి పాలనలో 1500 లీటర్ల పాలు తిరుమలకు రోజు అందించాం.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఐదు వందల లీటర్ల పాలు తిరుమలకు వెళ్లడం లేదని విమర్శించారు.. అయితే, పవన్ కల్యాణ్, చంద్రబాబు.. జగన్ పై అసత్య ప్రచారం చేశారు.. కానీ, హిందు ధర్మాన్ని కాపాడిరది జగన్.. కూటమి ప్రభుత్వం టిటిడి ఎస్వీ గోశాలనే రక్షించలేకపోయారు.. అక్కడి అధికారుల నిర్లక్ష్యంతోనే గోవులను చనిపోయాయి... ఇప్పటి వరకు టీ–టీ–డీ జేఈవో, సీవీ ఎస్వీ సహా ఇతర అధికారులను నియమించలేదు... తొక్కిసలాట ఘటనలో ఏమాత్రం సంబంధం లేని ఎస్వీ గోశాల డైరెక్టర్ హరినాథ్ రెడ్డి కావాలనే సస్పెండ్ చేసి.. ఇప్పుడు గోవుల మృతికి చంద్రబాబు కారణం అయ్యారని దుయ్యబట్టారు..

# నేడు హనుమత్ జయంతి

## కొండగట్టులో ప్రత్యేక పూజలు



శ్రీ రాముని భక్తుడైన హనుమంతుడిని పూజిస్తూ హనుమాన్ జయంతి వేడుకలను జరుపుకుంటారు. హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండగలలో ఒకటి ఇది.ఏప్రిల్ 12వ తేదీ శనివారం హనుమాన్ జయంతిని ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడానికి భక్తులు సిద్ధం అవుతున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం కొండట్టులో హనుమత్జయంతిని ఘనంగా నిర్వహిస్తారు. దీక్షాపరులు ఇప్పటికే కొండట్టుకు చేరుకున్నారు. ఈ రోజు తన అసమానమైన శారీరక బలం, అచంచలమైన భక్తి , నిస్వార్థ సేవకు ప్రసిద్ధి చెందిన హనుమంతుడి జన్మదినోత్సవం. కేసరి అంజన దేవిల తనయుడు ఆంజనేయుడు. హనుమంతుడు కేసరి అని కూడా పిలుస్తారు. ఆంజనేయస్వామి ధైర్యం, నిస్వార్థ సేవ అంకితభావానికి ప్రతీక. మన దేశంలోని హిందువులు మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు ఈ రోజును హనుమతుండిని అత్యంత భక్తిశ్రద్దలతో పూజిస్తారు. ఈ రోజున భక్తులు బజరంగ బలి ఆశీర్వాదం కోసం రామలయలను, హనుమంతుడి ఆలయాలను సందర్శిస్తారు. ఉపవాసం ఉంటారు. హనుమాన్ చాలీసాను జపిస్తారు. అయితే ఈ ఆధ్యాత్మిక వేడుకను జరుపుకోవడానికి అనుసరించాల్సిన నిర్దిష్ట సంప్రదాయాలు, నిబంధనలు ఉన్నాయి. అలాగే నివారించాల్సిన పద్ధతులు కూడా ఉన్నాయి. దృక్ పంచాంగం ప్రకారం చైత్ర మాసం పౌర్ణమి తిథి శనివారం, ఏప్రిల్ 12వ తేదీ హనుమంతుడి జయంతిని పౌర్ణమి రోజు జరుపుకోనున్నారు. హిందూ మతంలో ముఖ్యమైన పంగడ కనుక చాలా మంది ఈ రోజు ఉపవాసం ఉంటారు. హనుమంతుడిని అత్యంత భక్తిశ్రద్దలతో పుజిస్తారు.

# వైభవంగా కొల్హాపూర్ మహలక్ష్మి రథోత్సవం



కొల్హాపూర్ మహలక్ష్మి రథోత్సవం ప్రతి సంవత్సరం చైత్ర మాసంలో చైత్ర పౌర్ణమి రోజున ఈ ఉత్సవం జరుగుతుంది. ఈ ఏడు ఏప్రిల్ 23వ తేదీన మంగళ వారం లక్ష్మీ దేవి మూర్తిని కలిగి ఉన్న రథాన్ని రాత్రి 7:30 నుండి ఊరేగింపుగా తీసుకు వెళతారు.. ఈ సందర్భంగా వెండి రథాన్ని ప్రత్యేక దీపాలు, పూలతో అలంకరించారు. హిందూ సాంప్రదాయంలో లక్ష్మీదేవిని పూజించడం సర్వత్రా కనిపించే దయినా, అనునిత్యం పూజలందుకునే శ్రీమహలక్ష్మికి మన దేశంలో విడిగా వున్న ఆలయాలు తక్కువే. లక్ష్మీదేవికి ప్రత్యేకించి వున్న ఆలయాలలో కొల్హాపూర్ ఆలయం ముఖ్యమయినది. ఈ ఆలయం మహారాష్ట్రలోని కొల్హాపూర్ లో పంచగంగ నది ఒడ్డున బెంగళూరు మరియు పూణే మధ్య జాతీయ రహదారిపై ఉంది. ఇది అమ్మవారి అష్టాదశ శక్తి పీఠాలలో ఏడవది. స్కాంద పురాణం, దేవీ భాగవతాలలోఈ క్షేత్రాన్ని కరవీర నగరమని, దేవిని కరవీర మహలక్ష్మి అని ప్రస్తుతించారు. పరమశివుడికి కాశీ ఎలా అవిముక్త క్షేత్రమో, శ్రీ మహావిష్ణువుకి, లక్ష్మీదేవికి ఇది అవిముక్త క్షేత్రం. వారీ క్షేత్రాన్ని ఎప్పుడూ విడవకుండా వుంటారు. అగస్త్య మహాముని అచంచల శివభక్తుడు. ఏటా కాశీ వెళ్లి విశ్వనాథుణ్ణి దర్శించుకునేవాడు. వృద్ధాప్యంలో అగస్త్యుడికి సుదూరంలో ఉన్న కాశీ నగరాన్ని దర్శించుకోవడం కష్టమనిపించి, శివుడి గురించి తపస్సు చేయగా, శివుడు ప్రత్యక్షమై, వరం కోరుకోమన్నాడు. అగస్త్యుడు తాను వయోభారంతో ఏటా కాశీలో ఉన్న విశ్వనాథుణ్ణి దర్శించుకోలేకపోతున్నానని, కాశీకి ప్రత్యామ్నాయంగా తనకో క్షేత్రాన్ని చూపిస్తే, అక్కడే తాను శివుణ్ణి దర్శిస్తానని కోరాడు. కాశీతో సమానమైన ప్రాశస్త్యం గల నగరం కొల్హాపురమని, అక్కడ శ్రీ మహాలక్ష్మి అమ్మవారు కొలువై ఉన్న క్షేత్ర సందర్శనం తనను కాశీలో దర్శించుకున్నంత పుణ్యఫలాలనిస్తుందని చెప్పాడట. శివుని ఆనతిమేరకు అగస్త్యుడు కొల్హాపూర్‌లో మహాలక్ష్మిని, అతిబలేశ్వరస్వామిని దర్శించి పునీతుడయ్యాడని ఇక్కడి స్థలపురాణాల ద్వారా స్పష్టం అవుతున్నది. ప్రళయకాలంలో శివుడు తన త్రిశూలంతో కాశీ పట్టణాన్ని ఎత్తి రక్షించినట్లు, మహాలక్ష్మి ఈ క్షేత్రాన్ని తన కరములతో ఎత్తి రక్షించింది. అందుకే ఆమె కరవీర మహాలక్ష్మి అయింది అంటారు. భృగు మహర్షి చేసిన అవమానాన్ని తట్టుకోలేని మహాలక్ష్మి వైకుంఠాన్ని విడిచి సహ్యాద్రి పర్వత ప్రాంతంలోని కొల్హాపూర్‌లో వెలిశారని ఒక కథ. శంకరాచార్యులవారు ఈ ఆలయాన్ని దర్శించి ఇక్కడ శ్రీ చక్రాన్ని స్థాపించారు. తర్వాత విద్యాశంకర భారతి ఈ క్షేత్ర వైశిష్ట్యాన్ని గుర్తించి ఇక్కడ ఒక మఠం నిర్మించారు. దత్తాత్రేయుడు ప్రతి రోజూ మధ్యాహ్నం ఇక్కడ భిక్ష చేస్తారని ప్రతీతి. దానికి చిహ్నంగా ఇక్కడ ఆయనకి ఉపాలయం వున్నది. షుమారు 6 వేల సంవత్సరాల క్రితం ఆలయంగా భావిస్తారు. తర్వాత అనేక రాజుల సమయాలలో అభివృద్ధి చెందిన ఈ మందిరం విశాల ప్రాంగణంలో హేమాడ్ పంత్ శైలిలో, శిల్ప కళా నైపుణ్యంతో నిర్మింపబడింది. 7 వ శతాబ్దం లోని ఈ దేవాలయాన్ని చాళుక్య వంశ రాజైన కరన్దేవ్ తిరిగి చాలాకాలం తరువాత దీని నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పవిత్ర స్థల నిర్మాణ శైలి హేమండ్ పతి ప్రేరణతో చేయబడింది. ఈ ఆలయాన్ని యాదవ వంశీయులు 8 వ శతాబ్దంలో మరింత అందంగా తీర్చిదిద్దారని చెపుతారు. ఈ నగరాన్ని కోల్‌పూర్ అని కోల్‌గిరి అని, కొలదిగిరి పట్టణ్ అని పిలిచేవారు. 'కొల్లా' అంటే 'లోయ'అని, 'పూర్' అంటే పట్టణమనే అర్థంలో ఈ క్షేత్రం విలసిల్లిందని చెబుతారు. కొల్హాపూర్ క్షేత్రాన్ని 1359వ సంవత్సరం వరకు శివాజీ మహారాజు పూర్వికులు పాలించగా, 17వ శతాబ్దంలో ఛత్రపతి శివాజీ ఏలుబడిలో దినదిన ప్రవర్ధమానమైందని తెలుస్తోంది. నాలుగు దిక్కులా ముఖద్వారాలు కలిగి ఆలయం 5 గోపురాలకింద వుంటుంది. మధ్యలో ఒక గోపురం, నాలుగు దిక్కులా నాలుగు గోపురాలు. తూర్పు గోపురం కింద మహాలక్ష్మి, మధ్య కుమార మండపం, పడమర గణపతి, ఉత్తర దక్షిణ గోపురాల కింద మహాకాళి, మహా సరస్వతి కొలువుతీరి వున్నారు. ఉపాలయాలలో వెంకటేశ్వరస్వామి, నవగ్రహాలు, రాధా కృష్ణ, కాలభైరవ, వినాయకుడు, సింహవాహిని, తుల్జాభవాని వగైరా అనేక దేవీ దేవతలున్నారు. గర్భగుడిలో అమ్మవారి విగ్రహం సుమారు ఆరడుగుల చదరంగా ఉన్న ఎత్తైన వేదిక మీద రెండడుగుల పీఠం, దానిమీద మహాలక్ష్మి కూర్చొని ఉన్న భంగిమలో ఉంటుంది. చతు ర్భుజి. నాలుగు చేతులలో పండు, గద, డాలు, పానపాత్ర ధరించి వుం టుంది మూడడుగుల ఎత్తున్న మూర్తి, అనేక ఆభరణాలతో సుసజ్జిత. చాలా అందంగా ఆకర్షణీయంగా ఉంటుంది. వెనుక సింహ వాహ నము కనబడుతుంది. మూలవిరాట్ పడమటి ముఖంగా వుంటుంది. ఇక్కడ సూర్యకిరణాలు ప్రతిరోజూ దేవతా విగ్రహానికి బంగారు సొగ సులు అందిస్తూ తాకే విధంగా ఈ ఆలయం నిర్మించబడింది. సంవత్సరానికి 2, 3 సార్లు...సూర్యాస్తమయం అయినపుడు సూర్యుని కిరణాలు ఈ కిటికీ గుండా ప్రతి సంవత్సరం 21 మార్చి, 21 సెప్టెంబరు లలో మూడు రోజులపాటు విగ్రహంపై పడతాయి. పడమటి దిక్కులోగల చిన్న కిటికీగుండా అమ్మవారి ముఖాన్ని తాకుతాయి. ఈ ప్రత్యేక దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు. గర్భగుడి గోడపై శ్రీచక్రం వుండటం ఇక్కడ ప్రత్యేకం... మొదట ఒక్క మహాలక్ష్మినే ప్రతిష్ఠించారు. తర్వాత 11వ శతాబ్దంలో గండరాదిత్య హయాంలో మరమ్మత్తులు, ప్రదక్షిణబాట, మహాకాళీ, మహాసరస్వతి ప్రతిష్ఠ జరిగాయి. మూలవిరాట్ కి మహాకాళికి మధ్య మహలక్ష్మి యంత్రం స్థాపించ బడింది. దీనిపైన గాజుపలక వుండటంతో భక్తులు దర్శించుకోవటానికి వీలుగా వుంటుంది. మహారాష్ట్రీయులకు కొల్హాపూర్ మహాలక్ష్మి అత్యంత పవిత్ర యాత్రాస్థలం. వీరు అమ్మవారిని 'అంబాబాయి' అని పిలుస్తారు. అమ్మవారికి రోజూ అయిదు సార్లు అర్చన జరుగుతుంది. ఉదయం అయిదు గంటలకు శ్రీ మహా లక్ష్మీ దేవికి సుప్రభాత సేవ చేస్తారు. కాకడ హారతి ఇస్తారు. ఉదయం ఎనిమిది గంటలకు షోడశోపచార పూజ నిర్వహిస్తారు. మధ్యాహ్నం, సాయంత్రాలలో పూజ, శేజ్ హారతి జరుపుతారు. అమ్మవారికి ప్రతి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. చైత్రమాసంలో వచ్చే పౌర్ణమితో పాటుగా నవరాత్రులపుడు అమ్మవారికి వేడుకలు జరుపుతారు. ప్రతి శుక్రవారం సాయంత్రాలలో, పౌర్ణమి నాడు, అమ్మవారిని ఆలయం వెలుపల ఊరేగిస్తారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# గోశాల గోవుల మృతి ఆరోపణలు వాస్తవం కాదు

• అత్య ప్రచారాలుగా కొట్టిపారేసిన టిటిడి



**తిరుమల, ఏప్రిల్11(నినాదం న్యూస్):** గోశాలలో ఇటీవల గోవులు మృతి చెందాయంటూ కొద్దిమంది సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారం వాస్తవం కాదని టిటిడి ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. మృతి చెందిన గోవుల ఫొటోలు అంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న ఫొటోలు అసలు గోశాలకు సంబంధించినవి కావు, దురుద్దేశంతో కొద్ది మంది మృతి చెందిన గోవుల ఫొటోలను టిటిడి గోశాలలో మృతి చెందినవిగా చూపించి.. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేస్తున్న ప్రచారం అని కొట్టిపారేసింది.. గోవుల చనిపోయా యంటూ చేస్తున్న ప్రచారాన్ని ఖండించిన టిటిడి, ఇలాంటి అవాస్తవ ప్రచారాన్ని నమ్మవద్దని విజ్ఞప్తి చేసింది.. టిటిడి ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే ఈ ప్రకటన విడుదల చేసింది. తిరుమల తిరుపతి దేవస్థానం నకు చెందిన గోశాలలో గోవులు మృతిచెందాయంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఇక, ఈ వ్యవహారంపై టిటిడి మాజీ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత భూమన కరుణాకర్‌రెడ్డి.. ఆరోపణలు గుప్పించారు.. హిందూ ధర్మ పరిరక్షణ ధ్యేయం అంటున్న ఎన్డీఏ ప్రభుత్వంలో వందకు పైగా గోవులు చనిపోయాయని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన.. స్వీ గోశాలలో గత మూడు నెలలుగా వందకుపైగా ఆవులు చనిపోతున్నా.. పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.. అయితే, ఎస్వీ గోశాలలో గోవులు మృతిచెందాయంటూ జరుగుతోన్న ప్రచారంపై స్పందించిన టిటిడి గోశాలలో గోవులు మృతి చెందాయంటూ వస్తున్న వార్తలు అవాస్తవం అని కొట్టిపారేసింది..

# బీసీల అభ్యున్నతికి.. అందరం కృషి చేస్తున్నాం






• టిడిపికి ముందునుంచీ బిసిల వెన్నుదన్ను

• పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సీఎం చంద్రబాబు

**ఏలూరు, ఏప్రిల్11(నినాదం న్యూస్):** టిడిపికి మొదటి నుంచీ వెన్నెముక బీసీ వర్గాలేనని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు. తనతో పాటు ప్రధాని మోడి, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ కలిసి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమానులో బీసీ వర్గాలతో నిర్వహించిన ప్రజావేదికలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ... బీసీలకు కార్పొరేషన్లు పెట్టి ఆయా వర్గాలకు మేలు చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ హయాంలో బీసీ గురుకులాలు వచ్చాయని తెలిపారు. విదేశాల్లో చదువుకునే వారికి రూ.15 లక్షల సాయం అందిస్తున్నామన్నారు. సివిల్స్, గ్రూప్స్ రాసేవారికి అండగా ఉన్నామన్నారు. అమరావతిలో సివిల్స్ కోచింగ్ కేంద్రం ఏర్పాటు- చేస్తున్నామని వెల్లడించారు. బ్యాచ్‌కు 500 మందికి చొప్పున శిక్షణ ఇస్తామన్నారు. ఆదరణ-3 కింద ఏటా రూ.వెయ్యి కోట్లు- ఖర్చు చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. నేతన్నలకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఇల్లు కట్టుకునే వెనుకబడిన వర్గాలకు అదనంగా రూ.50వేలు ఇస్తామన్నారు. ఎస్సీల ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానల్స్ మంజూరు చేస్తున్నామని చంద్రబాబు ప్రసంగించారు. మహాత్మా జ్యోతిరావు ఫులే జయంతి కార్యక్రమంలో భాగంగా సీఎం అక్కడికి వెళ్లారు. గ్రామంలో కులవృత్తులు చేసుకునేవారి ఇళ్లకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నక్కబోయిన కోటయ్య ఇంటితో పాటు ఆయన పశువుల పాకను పరిశీలించారు. అనంతరం బీసీ వర్గానికి చెందిన బత్తుల జగన్నాథం క్షౌరశాలను చంద్రబాబు పరిశీలించి ఆయనతో మాట్లాడారు. జగన్నాథం ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అత్యాధునిక పరికరాలతో కూడిన కిట్‌ను ఆయనకు సీఎం బహూకరించారు. అనంతరం ఆగిరిపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ప్రజావేదిక వద్దకు సీఎం చంద్రబాబు చేరుకున్నారు. మహాత్మా జ్యోతిబా ఫులే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత అక్కడ వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. మంత్రి పార్థసారథి ఆధ్వర్యంలో యాదవ సంఘం నేతలు సీఎంకు గొర్రె పిల్లను బహూకరించారు. అంతకుముందు హెలిప్యాడ్ వద్ద సీఎంకు మంత్రులు పార్థసారథి. సవిత, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. సీఎంను చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.


బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్ ముంబై పూణే రోడ్ అకుర్డి పూణే 411035, కార్పొరేట్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, పూణే-అహ్మద్ నగర్ రోడ్ ఆఫ్, విమన్ నగర్, పూణే 411014, బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్. 1వ అంతస్తు 4-2-24 సునీల్ భవనం ఎ నుండి జెడ్ వరకు మెగా ఎంపోరియమ్ ప్రకాశం రోడ్ మెయిన్ రోడ్ తుని 533401 ఆంధ్రప్రదేశ్. అధీకృత అధికారి వివరాలు: పేరు: విష్ణు కైమల్, ఇమెయిల్ ఐడి: vishnu.kaimal@bajajfinserv.in మొబైల్ నెం. +91 7972125519

BAJAJ FINSERV

అనుబంధం-4-ఎ (రూల్ 8 (6)లోని నిబంధనలను చూడండి)
SARFAESI చట్టం 2002 కింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("యాక్ట్") క్రింద స్థిరాస్తుల అమ్మకం

ఈ నోటీస్ ద్వారా సాధారణ ప్రజానీకానికి మరియు రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ తనఖాదారు(లు)కు తెలియజేయునది ఏమనగా బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("BFL") వద్ద తనఖా పెట్టబడిన దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించి, చట్టంలోని నిబంధనల క్రింద దిగువ సంతకందారు అయిన అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని, దిగువ తెలిపిన మొత్తము మరియు వర్తించు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు వ్యయాలు వగైరా రాబట్టు కొనుటకు వేలం ద్వారా విక్రయించబడును. క్రింద వివరించిన సెక్యూర్డ్ ఆస్తిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ ("ది రూల్స్") యొక్క రూల్ 8 & 9 ప్రకారం క్రింద వివరించిన బకాయిల రాబట్టుకొనుటకు "ఎలా ఉన్నది అలానే, ఏది ఎలా ఉన్నదో అది అలానే(( మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడును.

ఇ-వేలం యొక్క వివరాలు

| | |
|---|---|
| రుణగ్రహీత పేరు & చిరునామా | 1. రమణ ఏజెన్సీస్ మరియు ప్రొప్రైటర్ పాలూరి శివ, నివాసం: సర్వే నెం 145, షాప్ నెం 01, శ్రీ ప్రకాష్ స్కూల్ ఎదురుగా, పి.ఎల్.పురం విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531126 మరియు ఎస్. నెం. 58/11, హనుమాన్ విగ్రహం దగ్గర, ఉద్దండపురం (గ్రా & పం), నక్కపల్లి (మం), విశాఖ జిల్లా, ఆంధ్రప్రదేశ్-531126. 2. పాలూరి శివ తండ్రి పాలూరి దొంగబాబు 3. రెడ్డి స్వాతి అలియాస్ పాలూరి స్వాతి భర్త పాలూరి శివ, ఇరువురి 2 & 3 నివాసం: 3-78, ఉద్దండపురం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్- 531126. సంప్రదించండి:- 9948084823 ఇమెయిల్: Email:sivajames823@gmail.com |
| రుణ ఖాతా నెంబర్ | P613PBL3306635 |
| సెక్షన్ 13(2) క్రింద చట్టబద్ధమైన డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం | నోటీసు తేదీ 21-అక్టోబర్-2023 డిమాండ్ మొత్తం రూ.33,37,978/- |
| 10.04.2025 నాటికి బకాయి మొత్తం | 10.04.2025 నాటికి రూ.41,70,118.75/- (రూపాయలు నలభై ఒక లక్షల డెబ్బై వేల నూట పద్దెనిమిది మరియు పైసలు డెబ్బై ఐదు మాత్రమే) |
| స్థిరాస్తి వివరణ | అం.ప్ర., విశాఖ జిల్లా, నక్కపల్లి (మం), ఉద్దండపురం (గ్రా & పం), హనుమాన్ విగ్రహం దగ్గర, ఎస్.నెం. 58/11 వద్ద ఉన్న భూమి యావదాస్తి. ఏరియా 272 చ.గ.లు. సరిహద్దులు- తూర్పు-రోడ్డు, పడమర- పి శ్రీను & దివాసం యొక్క స్థలం, ఉత్తరం- రోడ్డు, దక్షిణం:- రామల మన్నియ్య ఇల్లు. |
| రిజర్వ్ ధర రూ.లలో | రూ.53,30,520/- |
| బయానా | రూ.5,33,052/- |
| ఇ-వేలం తేదీ మరియు సమయం | 29/04/25న ఉ. 11:00 గం.ల నుండి మ. 1:00 గం.ల వరకు |
| ఇ-వేలం పోర్టల్ | https://bankauctions.in |
| బయానా దాఖలుకు ఆఖరి తేదీ | 28/04/2025 |
| బిడ్ పెరుగుదల మొత్తం రూ.లలో | రూ.25,000/- |
| సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు | తెలియదు |
| ఆస్తి తనిఖీ తేదీ | 12/04/25 నుండి 28/04/25 వరకు పని దినాలలో ఉ. 10 గం.ల నుండి సా. 5 గం.ల మధ్య ముందస్తు అపాయింట్‌మెంట్‌తో. |

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా దిగువ షెడ్యూల్ చేసిన తేదిన వేలం ఏదేని కారణముచేత విఫలమైనచో, అప్పుడు సెక్యూర్డ్ క్రెడిటార్ విచక్షణ మేరకు ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం రూపములో సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చేసుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ ముందుకు సాగెదరు. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు https://bankauctions.in మరియు https://www.bajajfinserv.in/sarfaesi-auction-notices లింక్‌ను రెఫర్ చేయగలరు.

తేదీ: 10.04.2025 — బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
ప్రదేశం:- పూణే — అధీకృత అధికారి


# నేడు ఏపీ ఇంటర్ ఫలితాల ప్రకటన

• మంత్రి నారా లోకేష్



**అమరావతి, ఏప్రిల్11(నినాదం న్యూస్):** ఏపీలో శనివారం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సోషల్ విరీడియా వేదికగా పేర్కొన్నారు. శనివారం ఉదయం 11 గంటలకు ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల పరీక్షల ఫలితాలు విడుదల చేస్తామన్నారు. విద్యార్థుల తమ ఫలితాలను ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చునని తెలిపారు. మన మిత్ర వాట్స్ యాప్ నంబర్‌కు 9552300009లో కూడా ఫలితాలు తెలుసుకోవచ్చునని చెప్పారు. అందరికి మంచి ఫలితాలు రావాలని కోరుకుంటూ మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు చెప్పారు. కాగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి1న ప్రారంభం అయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించారు.మార్చి 20వ తేదీ వరకు పరీక్షలు జరిగాయి. ఇప్పటికే ఇంటర్ పరీక్షల మూల్యాంకనం వేగంగా కొనసాంది. ఏప్రిల్ 6 నాటికి మూల్యాంకనం పూర్తి చేశారు. ఆ తర్వాత ఫలితాలను కంప్యూటరీకరణ చేసేందుకు 5-6 రోజుల సమయం పట్టింది. తొలిరోజు మొదటి సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ భాషపై పరీక్ష నిర్వహించారు. ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల విద్యార్థులకు రోజు మార్చి రోజు పరీక్షలు జరిగాయి. ఈ క్రమంలో అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 1,535 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. 10.58 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు- చేసి ఆన్‌లైన్‌లో ఉన్నతాధికారుల కార్యాలయాలకు అనుసంధానం చేశారు. పరీక్షా కేంద్రాలను 'నో మొబైల్ జోన్'గా ప్రకటించారు. ఈ సంవత్సరం -టె-న్త్, ఇంటర్ హాల్‌టికెట్లు- విడుదల చేసినట్టుగానే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఫలితాలు కూడా విడుదల చేసేందుకు సన్నాహాలు చేశారు. అధికారిక వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు తమ ఫలితాలను చూసుకోవచ్చు. ఇకపోతే తెలంగాణలో ఇంటర్ పరీక్షలు మార్చి 5న మొదల్కె 25వ తేదీతో ముగిసాయి. ప్రస్తుతం మూల్యాంకన ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలు విడుదల చేయనున్నట్లు- తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారిక వర్గాల సమాచారం. లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ పేరిట నూతన విద్యా విధానానికి శ్రీకారం చుడుతున్నామని విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో తొలి ప్రభుత్వ లీప్ పాఠశాలను మంగళగిరిలో ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. ఎన్డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని ఓ క్రమపద్ధతిలో నెరవేరుస్తోందని అన్నారు. ఇచ్చిన ప్రతీ హామీ నిలబెట్టుకుంటామని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. మంగళగిరికి మంజూరైన ఆంధ్రప్రదేశ్‌లో తొలి వందపడకల ప్రభుత్వ ఆస్పత్రికి 13వ తేదీన శంకుస్థాపన చేస్తున్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడిరచారు. ప్రతిపక్షంలో ఉండగానే మంగళగిరి కోసం సొంత ఖర్చులతో 26 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే... అధికారంలో ఉండగా ఇంకెంత చేయగలనో ఆలోచించాలని అన్నారు. మంగళగిరిలో పోటీ చేయాలని 2019లో తీసుకున్న నిర్ణయం తన జీవితాన్నే మార్చేసిందని చెప్పారు. మంగళగిరిలో నాల్గో రోజు 'మన ఇల్లు-మన లోకేష్' కార్యక్రమం చేపట్టారు. పేదలకు మంత్రి నారా లోకేష్ శాశ్వత ఇంటి పట్టాలు అందజేస్తున్నారు. రత్నాల చెరువుకు చెందిన 600 మందికి, తాడేపల్లిలోని మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత పట్టాలు పంపిణీ చేశారు. మొత్తం 1030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలను మంత్రి నారా లోకేష్ పంపిణీ చేశారు.


NEOGROWTH
Lending simplified. Growth amplified.

మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: టైమ్స్ స్క్వేర్, టవర్ ఇ, 9వ అంతస్తు, అంధేరి కుర్లా రోడ్, మరోల్, అంధేరి ఈస్ట్ 400059

డిమాండ్ నోటీసు

కింద పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయం వినియోగించుకున్నారని మేము తెలియజేస్తున్నాము. ఆర్థిక సహాయం పొందినప్పటికీ, రుణగ్రహీతలు/తనఖాదారులు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించడంలో పలుమార్లు విఫలమైనారు, కావున రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం ఈ ఖాతా క్రింద పేర్కొన్న తేదీలలో నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది, అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI చట్టం) కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు, ఈ క్రింది రుణగ్రహీతలు/తనఖాదారులు నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని మరియు నోటీసులలో పేర్కొన్న మొత్తంపై ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు తిరిగి చెల్లించాలని మరియు నోటీసుల తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు తేదీ వరకు నోటీసులు మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైన వాటిని తిరిగి చెల్లించవల్సిందిగా కోరబడుతున్నారు.

**వారి చివరిగా తెలిసిన చిరునామాలలో వారికి జారీ చేయబడిన నోటీసులు అందించబడలేదు మరియు అందువల్ల వారికి వాటి గురించి బహిరంగ నోటీసు ద్వారా తెలియజేయబడుతుంది.**

| క్ర.సం. | రుణగ్రహీత పేరు/ చిరునామా & ట్రస్ట్ పేరు | నోటీస్ తేది & ఎన్‌పిఏ తేది | నోటీస్ మొత్తం |
|---|---|---|---|
| 1. | 1. గుడివాడ ఆటో ఏజెన్సీలు (వ్యాపారి) (దాని ప్రొప్రైటర్లు/ అధీకృత సంతకం దారు ద్వారా ఒక యాజమాన్య సంస్థ), డి.నెం. 1-3-3, 5వ రోడ్, ఆటోనగర్, గుడివాడ, కృష్ణా, పిన్‌కోడ్: 521301, కృష్ణ - 521301, మరియు డోర్ నెం. 13/34సి, అస్సెస్మెంట్ నెం. 1068013280, రీ సర్వే నెం. 144/1, వార్డ్ నెం.13, గుడివాడ మున్సిపల్, గుడివాడ కెడిసిసి బ్యాంక్ వెనుక వైపు, కృష్ణ-521301 ఆంధ్రప్రదేశ్. 2. వెలగల హరి కృష్ణ మూర్తి (రుణగ్రహీత/ప్రొప్రైటర్/అధీకృత సంతకందారు), కేరాఫ్ వెలగల సత్యనారాయణ, డి.నెం. 13/34-సి, పాటి మేడ, గుడివాడ, మాగంటి హాస్పిటల్ దగ్గర, గుడివాడ, కృష్ణా-521301 ఆంధ్రప్రదేశ్. | 28.03.2025<br>13.03.2025 | Rs. 62,04,385.44/- (రూపాయిలు అరవై రెండు లక్షల నాలుగు వేల మూడు వందల ఎనభై ఐదు మరియు పైసలు నలభై నాలుగు మాత్రమే) |

సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: లోన్ అకౌంట్/ఒప్పందం నం. 1270153-1296524-1301731
షెడ్యూల్ 2- ఆంధ్ర ప్రదేశ్, కృష్ణా- 521301, కృష్ణా జిల్లా, ఎస్ఆర్ఓ గుడివాడ, గుడివాడ మున్సిపల్ ఏరియా, అస్సెస్మెంట్ నెం. 1068013280, డి.నెం. 13/34సి, ఆర్ఎస్ నెం. 144/1లో ఉన్న భవనముతో పాటు 73.0 చ.గ.ల విస్తీర్ణము గల స్థలం యావదాస్తి. **సరిహద్దులు:-తూర్పు:-** ఉమ్మడి గోడ, **పశ్చిమం:-** ఉమ్మడి గోడ, **ఉత్తరం:-** మున్సిపల్ బజార్, **దక్షిణం:-** కృష్ణ కోఆపరేటివ్ బ్యాంక్ ఆస్తి.

| క్ర.సం. | రుణగ్రహీత పేరు/ చిరునామా & ట్రస్ట్ పేరు | నోటీస్ తేది & ఎన్‌పిఏ తేది | నోటీస్ మొత్తం |
|---|---|---|---|
| 2. | 1. లక్ష్మీ శ్రీనివాస గోల్డ్ వర్క్స్ (వ్యాపారి), (దాని ప్రొప్రైటర్లు/ అధీకృత సంతకం దారు ద్వారా ఒక యాజమాన్య సంస్థ), డి.నెం. 27-32-22/1, దున్నా వారి వీధి, గవర్నర్‌పేట్, విజయవాడ-520002 ఆంధ్రప్రదేశ్, మరియు డోర్ నెం. 5-165/బి-24, వార్డ్ నెం. 5, ఆర్.ఎస్. నం. 232/1ఇ, ఇందిరా నగర్, మంగళగిరి మున్సిపల్ ఏరియా మంగళగిరి సబ్ జిల్లా ఎల్లక, గుంటూరు, రామాలయం వీధి, గుంటూరు-522503 ఆంధ్రప్రదేశ్. 2. సత్యనారాయణ రావర్తి (రుణగ్రహీత/ప్రొప్రైటర్/అధీకృత సంతకందారు), నివాసం: డి.నెం. 5-165/బి/24, ఇంద్రా నగర్, మంగళగిరి, గుంటూరు-522503 ఆంధ్రప్రదేశ్. 3. రావర్తి మాణిక్యాలరావు (సహ-దరఖాస్తుదారు/సహ-రుణగ్రహీత/ప్రొప్రయిటర్/అధీకృత సంతకందారు) నివాసం: డి.నెం. 5-165 బి 24, ఇందిరా నగర్, మంగళగిరి, గుంటూరు-522503 ఆంధ్రప్రదేశ్. | 19.03.2025<br>05.03.2025 | Rs. 36,66,567.51/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల అరవై ఆరు వేల ఐదు వందల అరవై ఏడు మరియు పైసలు యాభై ఒక్కటి మాత్రమే) |

సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: లోన్ ఖాతా/ఒప్పందం నం. 1292132-1311327
షెడ్యూల్ 2- ఆంధ్ర ప్రదేశ్, గుంటూరు- 522003, గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ మంగళగిరి, మంగళగిరి మున్సిపల్ ఏరియా, ఇందిరా నగర్, అస్సెస్మెంట్ నెం. 1023002474, డి.నెం. 5-165-బి-24, ఆర్ఎస్ నెం. 232/1ఇలో ఉన్న భవనముతో పాటు 116.6 చ.గ.ల విస్తీర్ణము గల స్థలం యావదాస్తి. మరియు **సరిహద్దులు:- తూర్పు:-** బజార్, **పడమర:-** దిబ్బయ్య ఆస్తి, **ఉత్తరం:-** ఆర్ సత్యనారాయణ బి షెడ్యూల్ ఆస్తి, **దక్షిణం:-** కంచెర్ల రోశయ్య ఆస్తి.

పైన పేర్కొన్న పరిస్థితులలో, పైన పేర్కొన్న రుణగ్రహీతలకు, సహ-రుణగ్రహీతలకు, పైన పేర్కొన్న విధంగా బకాయిలను భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించే ఛార్జీలతో పాటు ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించమని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. లేనిచో ఈ నోటీసు గడువు ముగిసిన 60 రోజుల తర్వాత SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు దాని కింద వర్తించే నియమాల ప్రకారం రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో సహా సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకోబడతాయి. SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (13) ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, నోటీసులో సూచించబడిన అతని సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర విధముగా బదిలీ చేయరాదని గమనించగలరు.

సం/-
అధీకృత అధికారి
మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్
తేదీ: 12.04.2025
ప్రదేశం: కృష్ణా/గుంటూరు, ఆంధ్రప్రదేశ్


# మంగళగిరిలో తొలి ప్రభుత్వ లీప్ పాఠశాల

• అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు

• ఇళ్ల పట్టాల పంపిణీలో నారా లోకేశ్ వెల్లడి



**అమరావతి, ఏప్రిల్11(నినాదం న్యూస్):** లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ పేరిట నూతన విద్యా విధానానికి శ్రీకారం చుడుతున్నామని విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో తొలి ప్రభుత్వ లీప్ పాఠశాలను మంగళగిరిలో ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. ఎన్డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని ఓ క్రమపద్ధతిలో నెరవేరుస్తోందని అన్నారు. ఇచ్చిన ప్రతీ హామీ నిలబెట్టుకుంటామని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. మంగళగిరికి మంజూరైన ఆంధ్రప్రదేశ్‌లో తొలి వందపడకల ప్రభుత్వ ఆస్పత్రికి 13వ తేదీన శంకుస్థాపన చేస్తున్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ప్రతిపక్షంలో ఉండగానే మంగళగిరి కోసం సొంత ఖర్చులతో 26 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే... అధికారంలో ఉండగా ఇంకెంత చేయగలనో ఆలోచించాలని అన్నారు. మంగళగిరిలో పోటీ చేయాలని 2019లో తీసుకున్న నిర్ణయం తన జీవితాన్నే మార్చేసిందని చెప్పారు. మంగళగిరిలో నాల్గో రోజు 'మన ఇల్లు-మన లోకేష్' కార్యక్రమం చేపట్టారు. పేదలకు మంత్రి నారా లోకేష్ శాశ్వత ఇంటి పట్టాలు అందజేస్తున్నారు. రత్నాల చెరువుకు చెందిన 600 మందికి, తాడేపల్లిలోని మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత పట్టాలు పంపిణీ చేశారు. మొత్తం 1030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలను మంత్రి నారా లోకేష్ పంపిణీ చేశారు.

# విశాఖలో మేయర్‌పై.. అవిశ్వాస తీర్మానం


• మారుతున్న రాజకీయ సమీకరణం

• టిడిపిలోకి చేరుతున్న 74వ వార్డుసభ్యుడు తిప్పల

**విశాఖపట్టణం, ఏప్రిల్11(నినాదం న్యూస్):** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అవిశ్వాస పరీక్షకు సమయం దగ్గర పడుతోన్న వేళ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి.. తెలుగుదేశం పార్టీ కండువా కప్పేసుకోవడానికి సిద్ధం అయ్యారు. గాజువాక ప్రాంతానికి చెందిన వంశీ.. వైసీపీకి గుడ్‌బై చెప్పి.. పార్టీ మారడం ఆసక్తికర పరిణామం. అయితే, తిప్పల వంశీ రెడ్డి తండ్రి తిప్పల నాగిరెడ్డి 2019 ఎన్నికల్లో.. గాజువాక నియోజకవర్గం నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై విజయం సాధించారు. గత ఎన్నికలో టిక్కెట్ లభించకపోయినా జగన్మోహన్ రెడ్డి వెన్నంటే వున్నారు. ప్రస్తుతం వంశీ సోదరుడు దేవన్.. గాజువాక వైసీపీ ఇంఛార్జ్‌గా ఉన్నారు. మరో ముగ్గురు కార్పొరేటర్లను తమవైపు తిప్పుకో గలిగితే కూటమి మ్యాజిక్ ఫిగర్‌కు చేరువయినట్టే లెక్క. మరోవైపు, వైఎస్ఆర్‌సీపీ నుంచి ఇటీవల కూటమిలో చేరిన వాళ్లకు టచ్‌లోకి వెళ్లింది. మారుతున్న సమీకరణాల నేపథ్యంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఆసక్తికరమైన కామెంట్ చేశారు. అధికారంలో ఉన్న పార్టీ కావడంతో ఎటువంటి ఒత్తిళ్లు లేకుండానే కార్పొరేటర్లు.. తమ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. మేయర్ పీఠం మారుతుందనే నమ్మకం తమకు ఉందన్నారు. కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డితో ఉదయం నుంచి ఓ హోటల్లో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్., ఎమ్మెల్యేలు వెలగపూడి, వంశీ యాదవ్.. మంతనాలు సాగించారు. మేయర్ పీఠం ఖచ్చితంగా కూటమిదే అని ధీమా వ్యక్తం చేస్తున్నారు.. కాగా, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పై అవిశ్వాసం తీర్మానం చుట్టూ రాజకీయం రసకందాయంలో పడింది. అవిశ్వాసం నెగ్గితే మేయర్, డిప్యూటీ-మేయర్ పంపకాలపై కూటమిలో ఏకాభిప్రాయం కుదరడం లేదని తెలుస్తోంది.. డిప్యూటీ మేయర్ పై క్లారిటీ రాకుండా క్యాంప్ రాజకీయాలకు వెళ్లలేమని జనసేనలో సగం మంది కార్పొరేటర్లు తేల్చేశారట.. దీంతో అటు టీడీపీ, ఇటు- జనసేన నాయకత్వం మల్లగుల్లాలు పడుతోంది. ఇక, ఈ నెల 19వ తేదీన జీవీఎంసీ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం జరుగుతుంది. మేయర్ హరి వెంకట కుమారి అవిశ్వాస పరీక్షలో నెగ్గుతారా.. లేదా.. అనేది అప్పుడు తేలనుంది..మరోవైపు., క్యాంప్ రాజకీయాలు దేశం దాటేయడంతో రాజకీయ ఉత్కంఠ పెరుగుతోంది. టీడీపీ కార్పొరేటర్లు మలేషియాలో మకాం వేస్తే.. వైసీపీ తన వర్గాన్ని శ్రీలంకలో మోహరించింది. కమ్యూనిస్టు పార్టీలకు ఇద్దరు సభ్యులు ఉండగా.. అవిశ్వాసం ఓటింగ్‌కు దూరంగా ఉంటారని సమాచారం.

## తిరుమల మాదిరిగా ఒంటిమిట్టలోనూ..

# ప్రతిరోజు అన్నదానం



**తిరుమల, ఏప్రిల్11(నినాదం న్యూస్):** తిరుమల మాదిరిగా ఒంటిమిట్టలోనూ ప్రతిరోజు అన్నదానం కార్యక్రమం నిర్వహించాలని సీఎం చంద్రబాబు నాయుడు టీటీడీ బోర్డును కోరారు. ఒంటిమిట్ట రాములోరి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు దంపతులు పాల్గొన్నారు. స్వామి అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. సీతారాముల కల్యాణోత్సవం ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. తిరుమలలో మొట్టమొదటి సారిగా నందమూరి తారకరామారావు అన్నదాన కార్యక్రమం చేపట్టారని గుర్తు చేశారు. ఈ రోజు 2200 కోట్ల రూపాయల డబ్బులు ఉన్నాయని, ప్రతి రోజూ లక్ష మందికి తిరుమలలో అన్నదాన కార్యక్రమం చేస్తున్నారని తెలిపారు. తిరుమల మాదిరిగా ఇక నుంచి ఒంటిమిట్టలోనూ భక్తులకు అన్న ప్రసాదం అందించాలని టీటీడీని కోరారు. ఇందుకు బోర్డులో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని టీటీడీ చైర్మన్ బదులిచ్చారు. ఒంటిమిట్ట కూడా పవిత్రమైన గుడి అని చెప్పారు. ఒంటిమిట్టకు వచ్చిన భక్తులు ఆకలితో వెళ్లకూడదని తెలిపారు. తిరుమలలో ఎంత పవిత్రంగా ఉచిత అన్న ప్రసాదం పెడుతున్నారో.. ఒంటిమిట్టలో కూడా పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఒంటి మిట్టలో అన్ని సౌకర్యాలు కల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చస్తామని చెప్పారు. సీతారాముల కల్యాణం చూసి పరవశించిపోయామని చంద్రబాబు తెలిపారు. "ఒంటిమిట్టను టెంపుల్ టూరిజంగా తయారు చేస్తాం. పక్కనే ఉన్న చెరువును బ్యూటీఫికేషన్ చేస్తాం. భక్తులు రెండు, మూడు రోజులు ఇక్కడే ఉండేలా టూరిజాన్ని ఏర్పాటు చేస్తాం. దేవాలయాలు లేకపోతే కుటుంబ వ్యవస్థ ఉండేదికాదు. ప్రపంచంలో ఏ దేశానికి లేనటువంటి గొప్ప వారసత్వ సంపద కుటుంబ వ్యవస్థ. కుటుంబం కోసం ఆలోచిస్తాం. ఒకరికొకరికి భద్రత ఇస్తాం. కష్టాల్లో ఉంటే ఆదుకుంటాం. ఇలాంటి వ్యవస్థ ప్రపంచంలో ఏ దేశంలోనూ లేదు. అలాంటి వ్యవస్థను కాపాడుకుని మన తర్వాత వారసులకు అప్పగించాల్సిన బాధ్యత మనకుంది. రామరాజ్యం తీసుకురావడమే నా ఆకాంక్ష. శ్రీరాముడు నాకు స్ఫూర్తి. రాముడి పాలన ఇవ్వాలి. ప్రతి ఒక్కరికి మేలు చేయాలని శ్రీరాముడి సాక్షిగా చెబుతున్నా" అని చంద్రబాబు పేర్కొన్నారు.

# వైభవంగా ఒంటిమిట్ట కళ్యాణోత్సవం

• పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు




**కడప, ఏప్రిల్11(నినాదం న్యూస్):** వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్టలో శ్రీకోదండరామస్వామి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. వేలాదిగా భక్తులు హాజరై రామయ్య కళ్యాణాన్ని తిలకించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు ఒంటిమిట్టకు చేరుకొని రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామివారి కల్యాణం చూసేందుకు భారీ సంఖ్యలో భక్తులు ఒంటిమిట్టకు చేరుకున్నారు. కల్యాణోత్సవం నిర్వహణకు తితిదే, జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. 52 ఎకరాల విస్తీర్ణంలో కల్యాణ వేదికను ఏర్పాటు- చేశారు. ఈ వేదికకు ఎదురుగా రెండు వైపులా భక్తులు కూర్చోవడానికి 147 గ్యాలరీలు సిద్ధం చేశారు. భక్తులు కల్యాణాన్ని వీక్షించేందుకు 13 భారీ ఎల్ఈడీ తెరలు అమర్చారు.

# చేబ్రోల్ కిరణ్‌కు 14 రోజుల రిమాండ్

**గుంటూరు, ఏప్రిల్11(నినాదం న్యూస్):** మాజీ సీఎం జగన్ సతీమణి వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తెదేపా కార్యకర్త చేబ్రోలు కిరణ్‌కు మంగళగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. శుక్రవారం మంగళగిరి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో అతడికి ప్రభుత్వ వైద్యులతో పరీక్షలు నిర్వహించారు. అనంతరం భారీ బందోబస్తు మధ్య కోర్టుకి తరలించారు. వాదనలు విన్న న్యాయస్థానం.. నిందితుడు కిరణ్‌కు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా మంగళగిరి గ్రామీణ సీఐపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. చేబ్రోలు కిరణ్‌పై 111 సెక్షన్ పెట్టడంపై జడ్జి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇష్టానుసారం సెక్షన్లు పెట్టి చట్టాన్ని అవహేళన చేస్తున్నారని మండిపడ్డారు. ఓ యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూలో వై.ఎస్.భారతిని ఉద్దేశించి కిరణ్ చేసిన అసభ్య వ్యాఖ్యలను తెదేపా అధిష్ఠానం తీవ్రంగా పరిగణించిన విషయం తెలిసిందే. అతడిని తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. ఆ వెంటనే మంగళగిరి రూరల్ పోలీసుస్టేషన్‌లో కిరణ్‌పై బెయిల్‌కు వీల్లేని కఠిన సెక్షన్ల కింద కేసు నమోదైంది. రంగంలోకి దిగిన పోలీసులు సెల్‌ఫోన్ టవర్ లొకేషన్ ఆధారంగా విజయవాడ-ఇబ్రహీంపట్నం మధ్యలో కిరణ్‌కుమార్ ఉన్నట్లు- గుర్తించి గురువారం అరెస్ట్ చేశారు.

# పొలిటికల్ సీరియస్ గురించి మీరే మాట్లాడాలి..

• ఎమ్మెల్సీ కవితపై జనసేన నేత ఫైర్



**అమరావతి, ఏప్రిల్11(నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ కవితపై ఏపీ జనసేన నేత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై తెలంగాణ బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. పవన్ కళ్యాణ్ సీరియస్ పొలిటీషియన్ కాదని, దురదృష్టవశాత్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి డిప్యూటీ సీఎం అయ్యారన్న తెలంగాణ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై జనసైనికులు తీవ్ర స్థాయిలో భగ్గుమంటున్నారు. ఏ మాత్రం పొలిటికల్ నాలెడ్జ్ లేకుండానే పవన్ కళ్యాణ్ గత ఏడాది జరిగిన ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధించారా? అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఈ క్రమంలో పవన్ కళ్యాణ్ రాజకీయానికి మీ రాజకీయానికి చాలా తేడా ఉందంటూ జనసేన సైనికులు సెటైర్లు పేల్చుతున్నారు. ఈ క్రమంలో తాజాగా జనసేన నేత, ప్రముఖ కమెడియన్ పృథ్వీరాజ్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యల పై స్పందించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీరియస్ పొలిటీషియన్ కాదా?.. పొలిటికల్ సీరియస్ గురించి మేడం మాట్లాడటం బాగుందని ఎద్దేవా చేశారు. ఇచ్చిన శాఖకు 200 శాతం న్యాయం చేసిన పవన్ కళ్యాణ్ ఎక్కడ, పదవి అడ్డుపెట్టుకుని మద్యం కుంభకోణం చేసిన మీరెక్కడ అంటూ జనసేన నేత పృథ్వీ రాజ్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్ వేదికగా వెల్లడించారు.

# రైతన్నలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- ఆరోగ్యం, విద్య మాత్రమే మన భవిష్యత్తు తరాలకు మనం అందించే నిజమైన ఆస్తి
- ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న కలెక్టర్





**ఖమ్మం, ఏప్రిల్ 11( నినాదం న్యూస్):** రైతన్నలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, చెడు అలవాట్లను మెల్ల, మెల్లగా మాని వేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెంలో ఆంధ్రా బ్యాంక్ కర్షక సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై క్షేత్ర స్థాయిలో రైతులతో ఇంటారాక్ట్ అవుతున్న సమయంలో మనకు పూర్వపు జనరేషన్ తాతలు, బామ్మలు మన కంటే మంచి ఆరోగ్యంతో ఉండటం గమనించామని అన్నారు. నేడు వైద్య శిబిరం ద్వారా పరీక్షలు నిర్వహించుకుని అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. రైతుల ఆరోగ్యం కన్నా ముఖ్యమైన అంశం మరొకటి లేదని అన్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ రైతుల కోసం మాత్రమే ఉందని, రైతుల కష్టాలను తొలగింపుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నమ్మకం కోల్పోవద్దని, మా స్థాయిలో ఉన్న సమస్యలను సంపూర్ణంగా పరిష్కరిస్తామని అన్నారు. రైతులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, చెడు అలవాట్లను వదిలి వేయాలని కలెక్టర్ సూచించారు. లంగ్స్, లివర్ కిడ్నీ వంటి శరీర అవయవాలను మనం కాపాడుకోవాలని, ఇప్పటికే కాలుష్యం కారణంగా కొంతమేర ఆహారం కలుషితం అవుతుందని, దీనికి చెడు అలవాట్లు తోడైతే ఆరోగ్యం మరింత క్షీణిస్తుందని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. మనం తినే ఆహారంపై తప్పని సరిగా శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. ఇంటిలో ఉన్న యువకుల ఆహారపు అలవాట్లు గమనించాలని, పౌష్టికాహారం తీసుకునేలా ప్రోత్సహించాలని, వారికి చెడు అలవాట్లు ఏవైనా ఉన్నాయోమో అని ఎప్పటి కప్పుడు గమనిస్తూ వారిని సరైన మార్గంలో నడపాలని, ఆరోగ్యానికి మించి ఆస్తి మనం ఏమి ఇవ్వలేమని, ఆరోగ్యం, చదువు ఇది మాత్రమే మన పిల్లలకు మన మిచ్చే ఆస్తులను కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎబిఎఫ్ఎస్ఎస్ఎస్ చైర్మన్ బీరెడ్డి నాగ చంద్రారెడ్డి, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, ఖమ్మం రూరల్ ఎంపిడివో కుమార్, తహసీల్దార్ రాంప్రసాద్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

**మాలమహానాడు జిల్లా నాయకులు బొజ్జ రమేష్**



**దమ్మపేట, ఏప్రిల్11(నినాదం న్యూస్):** ఈ నెల 14న జరగబోయే అంబేద్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని మాల మహానాడు జిల్లా నాయకులు బొజ్జ రమేష్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రతి గ్రామంలో ప్రతి వీధిలో ఘనంగా నిర్వహించాలని ముఖ్యంగా యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## దారి తప్పిన దుప్పి పిల్లను అటవీ అధికారులకు అప్పగింత



**దమ్మపేట, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం గ్రామానికి చెందిన మేకల కాపరుల తమ మేకల గుంపులో ఓ దుప్పి పిల్ల కలవడాన్ని గమనించారు. ఈ క్రమంలో అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగా దమ్మపేట ఫారెస్ట్ రేంజ్ అధికారి ఏ కరుణాకరచారి తన సిబ్బందితో కలసి అక్కడికి చేరుకొని గ్రామ పెద్ద సీనియర్ రాజకీయ నాయకులు జలగం శ్రీనివాసరరావు సమక్షంలో దుప్పిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం దుప్పిపిల్లను సురక్షితంగా కిన్నెరసాని అభయారణ్యానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కోటేశ్వరరావు, బీట్ ఆఫీసర్ రామారావు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సెక్స్ వర్కర్లకు లేబర్ కార్డుల పంపిణీ



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్) :** జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల 13 మంది మహిళా సెక్స్ వర్కర్లకు శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలో లేబర్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ యోహాన్, స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ జ్యోతి, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి, కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్మయి, స్నేహ టిఐ ప్రాజెక్టు మేనేజర్ బాలరాజు జి ఎన్ ఎమ్ మౌనిక కౌన్సిలర్ అన్విత హెచ్ఆర్జీలు పాల్గొన్నారు. అదేవిధంగా గురువారం ఐ డి ఓ సి లో జరిగిన ఒక కార్యక్రమంలో 8 మంది మహిళా సెక్స్ వర్కర్లకు కుట్టు మిషన్లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల ద్వారా పంపిణీ చేయడం జరిగిందన్నారు.

# రైస్ మిల్లర్లు ధాన్యం తరుగు తీయవద్దు

- నాణ్యత ప్రమాణాలు లేని ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపవద్దు
- సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్



**ఖమ్మం, ఏప్రిల్ 11( నినాదం న్యూస్ ):** యాసంగి పంట కొనుగోలు సమయంలో మిల్లర్లు ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం తరుగు తీయవద్దని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యాసంగి పంట కొనుగోలు ఖమ్మం జిల్లాలో ప్రారంభమైందని, జిల్లాలో 344 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గాను ఇప్పటి వరకు 212 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేశామని, 25 కేంద్రాలు కొనుగోలు ప్రారంభించాయని, 13 కేంద్రాలలో ధాన్యం వివరాలు ఓపిఎంఎస్ లో నమోదు చేశారని తెలిపారు. యాసంగి సీజన్ లో జిల్లాలో రైస్ మిల్లులకు ధాన్యం అలాట్మెంట్ చేశామని, కొనుగోలు ప్రక్రియకు మిల్లర్లు సహకారం అందించాలని అన్నారు. కొన్ని రైస్ మిల్లులలో బస్తాకు నాలుగు కిలోల తరుగు తీస్తున్నట్లు సమాచారం అందుతుందని అన్నారు. నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు పంపుతున్నామని, ఎట్టి పరిస్థితుల్లో తరుగు తీయడానికి వీలులేదని అన్నారు. ధాన్యం తూర్పారా పట్టిన తర్వాత మాత్రమే రైస్ మిల్లులకు తరలిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం తరలించే సమయంలో నాణ్యత ప్రమాణాలను వ్యవసాయ విస్తరణ అధికారి సర్టిఫై చేయాలని, నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని మాత్రమే రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని అన్నారు. రైస్ మిల్లులకు నాణ్యత ప్రమాణాలు లేకుండా ధాన్యం పంపిస్తే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి, కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు మెమో జారీ చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. రైస్ మిల్లులు నాణ్యత ప్రమాణాలు లేని ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దని, అనవసరంగా తరుగు పేరిట కోతలు విధించవద్దని అదనపు కలెక్టర్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో మరోసారి ధాన్యం భద్రపరిచే గోదాం ఖాళీ అవుతాయని, ఎటువంటి ఇబ్బందులు రావని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల దగ్గర ఏదైనా లోపాలు ఉంటే తెలియజేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా సహకార అధికారి గంగాధర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న ఔషధాల వివరాలను అందుబాటులో ఉంచాలి

- డా. బి. కళావతి బాయి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



**ఖమ్మం, ఏప్రిల్11( నినాదం న్యూస్):** జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిల్వ ఉన్న ఔషధాల వివరాలు తెలిసే విధంగా బోర్డుపై వ్రాసి ఉంచాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి భాయ్ అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేస్తున్న సీనియర్, జూనియర్ అసిస్టెంట్ లకు, డాటా ఎంట్రి ఆపరేటర్లకు 'జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్.హెచ్.ఎం) ద్వారా అందిస్తున్న వైద్యసేవలు, నిధుల (ఫండ్స్) ఉపయోగం పై సమీక్షా సమీవేశం నిర్వహించగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్ ల పనితీరు మెరుగుపడాలని, మందుల వివరాలు అన్నీ ఈ ఔషధిలో ప్రతిరోజు నమోదు చేయాలని, పి.హెచ్.సి. లో ఉన్నటువంటి మందుల వివరాలు డిస్ప్లే బోర్డు మీదఅందరికి అర్థమయ్యే విధంగా రాసిపెట్టాలని, డ్రగ్స్ స్టాక్ రిజిస్టర్ సరిగ్గా మెయింటైన్ చేయాలని తెలిపారు. ఎక్స్పైరీ మందుల వివరాలు చూసి జాగ్రత్తలు పాటించాలని, సేవల వివరాలు అన్ని ఈ.హెచ్.ఐ.ఎం.ఎస్.లో అప్డేట్ చేయాలనీ, కొత్తగా వచ్చిన ఎం.ఎల్. హెచ్.పి.లకు, డి.ఈ.ఓ.లకు హెచ్.ఐ.ఎం.ఎస్, ఎం.సి.హెచ్ .కిట్, ఎఫ్.పి.ఎల్, ఎం.ఐ.ఎస్, ఆరోగ్య మహిళ, అమ్మకోసం, పి.ఎం.ఎస్.ఎం. ఏ, ఈవిన్, యువిన్, ఈ ఔషది, ఈ సంజీవని, ఐ.ఎం.ఐ, ఎన్.సి.డి, టెలీ మానస్, వయో వృద్ధుల ఆరోగ్య రక్షణ, ఐ.డి.ఎస్.పి, ఎన్.ఎల్.ఈ.పి,టి. హబ్ మొదలైన జాతీయ ఆరోగ్య మిషన్ పోర్టల్స్ గురించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి వివరించారు. కార్యక్రమంలో డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ. డా. సైదులు, ప్రోగ్రాం అధికారులు డా. వెంకటరమణ, డా. రామారావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. మోతియా కార్యక్రమాలను క్షుణ్ణంగా సమీక్షించారు. డెమో సుబ్రహ్మణ్యం, ఆఫీస్ సూపరింటెండెంట్లు రాజేందర్, ఉమాదేవి, రమాదేవి, హెల్త్ ఎడుకేటర్ అన్వర్ ఎన్.హెచ్.ఎం.(డి.పి.ఓ) దుర్గ, జైసిసీభా, నర్సయ్య, ఎం.ఎల్.హెచ్.పి. లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలి

**బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్**



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్) :** మహాత్మా జ్యోతిబా పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలని బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. మహాత్మా జ్యోతి భా పూలే 199 వ జయంతి సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిసి ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ జ్యోతిభా పూలే ప్రముఖ సంఘ సంస్కర్త, బహుజనుల వెనుకబాటుకు విద్య లేకపోవడమే అని గ్రహించి 180 సంవత్సరాల క్రితమే మొట్టమొదట అనేక పాఠశాలలు స్థాపించి విద్యను అందించిన ఘనత జ్యోతిభా పూలే దంపతులకు దక్కుతుందని అన్నారు. ఆ దంపతులకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు ను ప్రకటించాలన్నారు.

ఈ కార్యక్రమంలో బిసిటియు జిల్లా అసోసియేటడ్ అధ్యక్షులు ఎ మోహన్, కార్య నిర్వాహక అధ్యక్షులు కొట్టాల రామకృష్ణ, ఉపాధ్యక్షులు రమేష్, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు జ్యోతిబాపూలే

- కుల వివక్ష నిర్మూలనతో నవ సమాజ నిర్మాణం సాధ్యం
- మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్




**ఖమ్మం, ఏప్రిల్ 11( నినాదం న్యూస్):** చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని అన్నారు. 1827లో మహిళలను సమానంగా చూడటం అనే ఆలోచన కూడా చాలా కష్టమని, అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన మహాత్మా గాంధీ, రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలకు కూడా పూలే స్ఫూర్తిగా నిలిచారని అదనపు కలెక్టర్ తెలిపారు. రిజర్వేషన్లకు ప్రాతిపదిక వేసింది కూడా పూలే అని అన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతిబా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరం అయ్యేందుకు మన వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. విద్య అందరికీ అందాలని పూలే దంపతులు కృషి చేశారని, బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యావంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. మహిళల విద్యకు జ్యోతిబా పూలే ప్రత్యేక కృషి చేశారని, ఆయన భార్యకు ఉన్నతమైన స్థానం కల్పిస్తూ ఆ రోజుల్లోనే సమానత్వం చూపించారని, భర్త ఆశయాలకు జీవితాంతం కృషి చేస్తూ మహిళలను విద్యావంతులు తయారుచేయడంలో సావిత్రిబాయి పూలే నిమగ్నమయ్యారని అదనపు కలెక్టర్ తెలిపారు. జ్యోతిబా పూలె స్ఫూర్తితో మెరుగైన విద్య అందించేందుకు జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకున్నామని, విద్య కరికులంలో మార్పులు రావాలని దేశంలోని మహనీయుల జీవిత చరిత్ర వివరాలను చేర్చాలని అదనపు కలెక్టర్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. మహనీయుల ఆశయాల సాధన కోసం, సమాజంలోని వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను చివరి అర్హుల వరకు అందే విధంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా వివిధ సంఘ నాయకులు మాట్లాడారు. అంతకుముందు అదనపు కలెక్టర్, శ్రీ శ్రీ సర్కిల్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జి. జ్యోతి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, ఓబిసి జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, బీఎస్పీ పార్టీ జిల్లా ఇంచార్జీ అయితగాని శ్రీనివాస్ గౌడ్, జాతీయ బిసి సంక్షేమ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. కృష్ణమాచార్యులు, దాసరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివ కృష్ణ, దొడ్డి కొమురయ్య సినీ నిర్మాణ కమిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ రెహ్మాన్, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి కె.రోశయ్య యాదవ్, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్సూర్ యాదవ్, ఎంబీసీ రాష్ట్ర కో కన్వీనర్, దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు షేక్ షకీన, తెలంగాణ యాదవ సంఘం అధ్యక్షులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ఉద్యోగులు, సాంస్కృతిక సారధి కళాకారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.ఖ

## కుల వ్యతిరేక సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**



**ఖమ్మం ఏప్రిల్11( నినాదం న్యూస్):** కుల వ్యతిరేక సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు . మాట్లాడుతూ సంఘసంస్కర్త, కుల వ్యతిరేక సంఘసంస్కర్త, రచయిత అనగారిన కులాల ప్రజలకు సమాన హక్కులు పొందెందుకు సత్య సమాజ్ (సత్య అన్వేషకుల) సంఘమును స్థాపించిన సంస్కరణల ఉద్యమాలలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా అన్ని మతాలు మరియు కులాలు ప్రజలు ఈ సంఘంలో భాగంగా కావచ్చు ఇది అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసింది అని అనేకమైన గొప్ప మార్పుల దిశగా జ్యోతిరావు పూలే పరిగణించబడ్డాయని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఏఐసీసీ సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, టీపీసీసీ సభ్యులు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు ,కామేపల్లి పిఏసిఎస్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం ,జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, జిల్లా ఆర్టిఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, షేక్ రషీద్ కార్పొరేటర్లు రాపర్తి శరత్,లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ నగర అనుబంధ సంఘ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, శంకర్ నాయక్, గడ్డం వెంకటయ్య, బండి నాగేశ్వరరావు,యాసబోయిన శ్రీశైలం, కాళంగి కనకరాజు, సంపటం నరసింహరావు, కిలారి వెంకటరమణ,షేక్ గౌస్ పాషా, ఏఎంసి మార్కెట్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు మహ్మద్ ఫజల్, షేక్ రజీ భాయ్,బొమ్మ ఉదయ్, బలుసు లక్ష్మి,ఊరుకొండ చంద్రిక, కొత్తపల్లి పుష్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించాలి

-అంబేద్కర్ నినాదాన్ని భవిష్యత్ తరాలకు వివరించాలి

-మాల మహానాడు జిల్లా కార్యదర్శి ప్రభాకర్



**ఆళ్లపల్లి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** భారతదేశ భారతరత్న రాజ్యాంగ నిర్మాత అన్నివర్గాల ప్రజలకు ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండలాల్లో విరివిరిగా నిర్వహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి పరమ ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం మీడియా పాయింట్లో పాల్గొని మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, జిల్లా మాల మహానాడు అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్ ఆదేశాల మేరకు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయం పౌరులకు, ఓటర్లకు సమాన హక్కులను కల్పించి, దేశ సార్వభౌమధికారాన్ని ఆయా దేశాల ప్రజలకు స్వేచ్ఛ సమానత్వాన్ని కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాత్రమేనని కొనియాడారు. ఏప్రిల్ 14న జరిగే జయంతి వేడుకలకు, కుల మతాలకతీతంగా, రాజకీయ పార్టీలకతీతంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు మున్ముందు భావితరాల ప్రజలకు దిక్సూచిగా నిలిచేలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు దృఢ నిశ్చయంగా ఉండాలని సూచించారు. మాలల ఆత్మ గౌరవాలను భావితరాల ప్రజలకు, అభ్యున్నతికి కృషిచేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కరేనని గుర్తు చేశారు. కొందరు విజ్ఞత కలిగిన పెద్దలు సైతం అంబేద్కర్ పేరును, ఆయన రచించిన ఫలాలను సమాధి చేయాలని కుయుక్తులు పన్నడం, అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఎస్సీవర్గీకరణకు పార్లమెంట్లోని ఆమోదించడం పట్ల మాలలపై జరిగే కుట్రలో భాగమేనని ఇది భారతదేశానికి సిగ్గుచేటని వారి పేర్కొన్నారు. ఇప్పటికైనా సోమవారం14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండలాల్లో ఘనంగా నిర్వహించేందుకు అంబేద్కర్ వాసులు సంసిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

- చిప్పకూడు తిన్న కవితకు బుద్ధి రాలేదు
- జనసేన మండల అధ్యక్షులు ఎస్కే రహీం



**దమ్మపేట, ఏప్రిల్11(నినాదం న్యూస్):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీరియస్ పొలిటీషియన్ కాదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలను జనసేన మండల అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రెహమాన్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిక్కర్ స్కామ్ లో అరెస్ట్ అయి తీహార్ జైలుకు వెళ్లొచ్చిన నాయకురాలు పవన్ కళ్యాణ్ ని విమర్శించడం హాస్యాస్పదమన్నారు. పవన్ పదేళ్ల పాటు కష్టపడి జనంలో తిరిగి ఈ స్థాయికి వచ్చారని మీలాగ నామినేటెడ్ పోస్టులు తీసుకోలేదన్నారు. కల్వకుంట్ల కవిత ఒక ఐరన్ లెగ్ అని ఆమె కారణంగా ఏపీలో జగన్, ఢిల్లీలో కేజ్రీవాల్, తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వాలు కూలిపోయాయని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇప్పటికే లిక్కర్ స్కామ్ కేసులో చిప్పకూడు తిన్నా కవితకు ఏమాత్రం బుద్ధి రాలేదు అన్నారు. తెలంగాణ సంపదను ఆస్తులను తెలంగాణ జాగృతి పేరుతో దోచుకున్న చరిత్ర కవితదని తండ్రి కేసీఆర్, అన్న కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర సెంటిమెంట్ పేరుతో రెండు సార్లు గద్దెనెక్కి తెలంగాణను దోచుకున్నారని విమర్శించారు. తండ్రి కేసీఆర్ లేకుంటే కవిత ఒక చిత్తు కాగితంతో సమానమని అన్నారు. పార్టీని స్థాపించి ఎన్నో కష్టనష్టాలను అవమానాలను ఓర్చుకొని ప్రజల మద్దతుతో 100 శాతం విజయంతో ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి దూరదృష్టవశాత్తు పవన్ డిప్యూటీ సీఎం అయ్యారని అనడం ఏమాత్రం సబబు కాదని ఫైర్ అయ్యారు. ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికే ఏపీ మాజీ సీఎం జగన్ పార్టీతో చీకటి సంబంధాలు ఉన్నాయని అందరికీ తెలుసన్నారు. గత ఎన్నికల్లో కల్వకుంట్ల దోపిడి పాలనకు చర్మ గీతం పాడుతూ ప్రజలు ఇచ్చిన తీర్పుకు ఇప్పటికి ఆ కుటుంబ బుద్ధి ఏమాత్రం మారలేదని మరోసారి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావాలని కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో బిజెపి, తెలుగుదేశం పార్టీలతో కలిసి తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని, రానున్న రోజుల్లో తెలంగాణలో జనసేన పార్టీ జెండా రెపరెపలాడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## డ్రైయినేజీ సమస్య పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి: అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్) :** నగరంలోని డివిజన్లలో డ్రెయినేజీ సమస్య పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిత్యం శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అధికారులను ఆదేశించారు. నాగారం 9వ డివిజన్లో ధన్ పాల్, మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్‌తో కలిసి పర్యటించారు. నగరంలో డ్రెయినేజీ సమస్య కీలకంగా మారిందని, డ్రెయినేజీల్లో చెత్త,నీరు నిల్వ ఉండటం చూసి మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అవసరం ఉన్న చోట డ్రెయినేజీలు , సీసీ రోడ్లు నిర్మించాలని అలాగే రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వేసవి కాలంలో ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చూసుకోవాలన్నారు. అవసరం ఉన్న చోట వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని,బోర్స్ వేయాలని సూచించారు. ధన్ పాల్ లక్ష్మిభాయ్,విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా డివిజన్ ప్రజలకు మంచినీటి సౌకర్యం కోసం తన సొంత నిధులతో వేయించిన మంచి నీటి బోర్స్ ను మున్సిపల్ అధికారులను స్వాధీనం చేశారు. వాటికి మీటర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. డివిజన్ లో ఎలక్ట్రికల్ స్తంభాలు,వీధి దీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని డివిజన్లో సమస్యలను పరిశీలించి పరిష్కరించేలా అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ మురళి మోహన్ రెడ్డి,అడిషనల్ మున్సిపల్ కమిషనర్ జయకుమార్,ఏఈ భూమేష్,బీజేపీ మండల అధ్యక్షులు నాగరాజు,స్థానిక మాజీ కార్పొరేషన్ సాయి వర్ధన్,కిరణ్,సుందర్ రాథోడ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## సమాన హక్కుల కోసం పోరాడిన త్యాగశీలి పూలే...

• సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టయ్య



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** బడుగు బలహీన వర్గాలు, దళిత బహుజనులకు సమాన హక్కులు కల్పించాలని పోరాడిన త్యాగశీలి మహాత్మా జ్యోతిరావుపూలే అని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య, మానవ హక్కుల వేదిక జిల్లా ఇంచార్జీ కర్ణాటకపు సమ్మయ్యఅన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు విద్యనందించడానికి తన భార్య సావిత్రిబాయి పూలేను మొదటి మహిళా టీచర్‌గా తీర్చిదిద్దిన మహా సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతీరావు పూలే అని కొనియాడారు. మతోన్మాద సంస్కృతికి వ్యతిరేకంగా బిసి ఎస్సీ దళిత బహుజనులను చైతన్యం చేసి ప్రజలందరికి సమాన హక్కులు కల్పించాలని పోరాటం చేశారని గుర్తు చేశారు. రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వాలు ఏర్పడిన ఇప్పటికీ కూడా మనువాద పరిపాలన కొనసాగుతుందని, ప్రజల హక్కులను కాలరాస్తూ, దళిత బహుజనులను అంటరాని తనాన్ని ప్రభుత్వాలు అమలు చేస్తూనే ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ ఒకరికి విద్య అందాలంటే కార్పోరేట్ విద్యా విధానాన్ని రద్దు చేయాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి, జిల్లా కమిటీ సభ్యులు దారకొండ శంకర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద లావణ్య, ఎడ్ల పుష్ప, మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా సభ్యులు చంద్రగిరి శంకర్, రైతు స్వరాజ్య వేదిక జిల్లా కో కన్వీనర్ చల్లగురుగుల సంజీవ్, సభ్యులు యాస నర్సయ్య, పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబాపూలే జయంతి



**మహదేవపూర్ ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మార్కెట్ వద్ద జ్యోతిబాపూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ. గుడాల శ్రీనివాస్, తన్నీరు రాఘవేంద్ర, కడార్ల నాగరాజు, దాగం సంతోష్, ఉస్మాన్, సలవుద్దిన్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## నేడు సూరారంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**మహాదేవపూర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం లోనేడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ నిర్వహిస్తున్నట్లు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ జక్కు శ్రీహరి రాకేష్ లు విగ్రహావిష్కరణ చేస్తారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుక



**నేరేడుచర్ల, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు రామస్వామి మరియు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ...మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం మనందరికీ ఆదర్శప్రాయమని,విద్యార్థులు ఆయన అడుగుజాడల్లో నడుచుకుంటూ ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు,జోన్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి,కోశాధికారి షేక్ యూసుఫ్,చింతకుంట్ల పూర్ణచంద్ర రెడ్డి,ఉప్పల లక్ష్మారెడ్డి,సరికొప్పుల నాగేశ్వరరావు మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవకారుడు పూలే



**నూతనకల్ ఏప్రిల్ 11 నినాదం న్యూస్:** మహాత్మా జ్యోతి బాపూలే జయంతి సందర్భంగా ఎంపీడీవో సునీత కార్యాలయంలో శుక్రవారం సిబ్బందితో ఘనంగా నివాళు లర్పించారు. వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక విప్లవకారుడు మహాత్మ పూలే అని చెప్పారు. సబ్బండ కులాల అభ్యున్నతి కోసం పోరాడిన మహానుభావుడని చెప్పారు. ఈనాటి కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**చింతపల్లి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** మండల అంబేద్కర్ సంఘ కమిటీ ఎన్నికలను మండల కేంద్రం లో సీనియర్ నాయకులు ఎర్ర జగన్, వింజమూరి కృష్ణ, మాసని పెద్దయ్య, సంధ్య ఏసు, నల్ల ప్రసాద్, ఎలిమినేటి నరసింహ, నల్ల కాశయ్య, గార్లపాటి మల్లయ్య గార్లపాటి వెంకటయ్య ల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. నూతన కమిటీ అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన ఎర్ర వెంకటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా, వింజమూరు గ్రామానికి చెందిన ఆరెకంటి యాదగిరి , తిరుమలాపురం గ్రామానికి చెందిన శెట్టిపల్లి రవీందర్,కార్యదర్శిగా కంబాలపల్లి రాజు, సాంస్కృతిక శాఖ అధ్యక్షులుగా, అరెకంటి జగన్, అరెకంటి విజయ్, ముస్కు శ్రీను, శెట్టిపల్లి చిరంజీవి, లు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో బావండ్లపల్లి చెన్నయ్య, కురుమేటి వెంకటరమణ, శెట్టిపల్లి నాగరాజు, నల్ల వెంకటయ్య, కంబాలపల్లి శేఖర్, ముస్కు శీను, మహేష్, విష్ణు, దామెర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



**కోదాడ/చిలుకూరు, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** ఆలోచన ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిలుకూరు మండలంలో ఆచార్యుల గూడెం ప్రాథమిక పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి నాగరాజు మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్కరు చదువు ద్వారానే ఉన్నతమైన శిఖరాలను అధిరోహించవచ్చని , పూలే దంపతులు బడుగు బలహీన వర్గాలు చదువుకొని చైతన్యం కావాలనే ఉద్దేశంతో ఒకప్పుడు కొన్ని వర్గాలకే చదువుకునే అవకాశం ఉన్న రోజుల్లో విద్యాలయాలను నిర్మించి ప్రజలకు చదువుకునే అవకాశం కల్పించారన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సహా పంక్తి భోజనం కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బజ్జూరి నరసింహారెడ్డి గారు ఉపాధ్యాయులు దొంగరి వెంకన్న గారు మన పంచాయతీ కార్యదర్శి గుండపనేని రామారావు గారు గ్రామ పెద్దలు మైలారి శెట్టి పెద ఎలమందయ్య గారు నెమ్మాది కృష్ణయ్య గారు పారెల్లి సీతారాములు గారు అన్నదేవర శ్రీనివాసచారి గారు తదితరులు విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు.

# షెడ్యూల్ ప్రకారం పోషణ పక్వాడ కార్యక్రమాలు నిర్వహించాలి

• కలెక్టర్ రాహుల్‌శర్మ

**భూపాలపల్లి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో పోషణ పక్వాడ కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో మహిళా, శిశు, వయోవృద్ధులు మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు చేపట్టనున్న కార్యక్రమాలు పోషణ పక్వాడ కార్యక్రమాల షెడ్యూల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాలుగు ప్రధాన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు. ముఖ్యంగా అంగన్వాడీ సిబ్బంది గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సంరక్షణ చర్యలను చేపట్టాలన్నారు. గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి మల్లీశ్వరి, డిపిఓ నారాయణ రావు, డిఆర్డీఓ నరేష్, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, బిసి, ఎస్సి సంక్షేమ అధికారులు శైలజ, సునీత, డీఈఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



**ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి**

ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం నుండి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, ఉపాధిహామీ పథకం పనులకు లేబర్ మొబలైజేషన్, అమ్మ ఆదర్శ పాఠశాలల బిల్లులు చెల్లింపు, వృద్దాప్య పింఛన్లు, రాజీవ్ యువ వికాసం తదితర అంశాలపై గృహనిర్మాణ శాఖ, డీఆర్డీఓ, డీఈఓ, మున్సిపల్ కమిషనర్ ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపిడిఓలను ఆదేశించారు. కాటారం డివిజన్ లో లబ్ధిదారుల విచారణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం రాజీవ్ యువ వికాసం గురించి మాట్లాడుతూ దరఖాస్తు చేయడానికి తక్కువ సమయం ఉన్నందున పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని తగు ఏర్పాట్లు తో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఆఫ్ లైన్ లో వచ్చిన దరఖాస్తులు ఎప్పటి కపుడు ఆయా కులాలు వారిగా రిజిస్టర్ లో నమోదులు చేయడంతో పాటు ఆన్లైన్ చేయాలని, రశీదు ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డీఓ నరేష్, డిపిఓ నారాయణ రావు, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, డీఈఓ రాజేందర్, బిసి, ఎస్సి సంక్షేమ అధికారులు శైలజ, సునీత, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అన్ని మండలాల ప్రత్యేక అధికారు లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో అంతర్గత వర్గపోరు

• గ్రామపార్టీ అధ్యక్షుడికి అవమానం
• ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ తీరుపై శ్రేణులో అసంతృప్తి



**డోర్నకల్ /మరిపెడ ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు పార్టీ శ్రేణులను తీవ్ర కలవరానికి గురిచేస్తున్నాయి.మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం నుండి 5 లక్షల సిసి రోడ్డు కు శంకుస్థాపన చేసుకున్నా ఓ వర్గం వారు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి వీరభద్రం ను సమాచారం ఇవ్వకుండా ప్రారంభోత్సవం చేసుకోవడంపై గ్రామపార్టీ అధ్యక్షుడు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు..10 సంవత్సరాల నిరీక్షణ కాలం తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సొంత పార్టీ నాయకులే వర్గ పోరుతో పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆహ్వానించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు...స్థానిక ఎన్నికలు ముందు ఉండడంతో పార్టీలో వర్గ విభేదాలు సృష్టించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య గందరగోళం సృష్టిస్తున్నారనే విషయం స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. కష్టపడి పని చేసిన నాయకులకు కాంగ్రెస్ పార్టీలో సరైన గుర్తింపు లభించడం లేదన్నారు..డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అంతర్గత వర్గా విభేదాలు లేకుండా చూడాలని ఎల్లంపేట కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గండి వీరభద్రం కోరారు.


# అక్షరజ్ఞానం నేర్పిన మహనీయుడు పూలే..



**మహాముత్తారం, ఏప్రిల్ 11(నినాదంన్యూస్):** అణగారిన వర్గాలకు చదువుతోనే అభివృద్ధి సాధ్యమని గ్రహించి అక్షర జ్ఞానం నేర్పిన మహనీయుడు జ్యోతిబా పూలే అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకొని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్ పిలుపు మేరకు మండలంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని యామన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు, బిస్కట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా ప్రజలను బానిసలుగా చేసి ఆధిపత్యం చెలాయిస్తున్న అగ్రవర్ణాల అరాచకాలను ఎదిరించి, సమాజంలో అత్యధిక శాతంగా ఉన్న బలహీన వర్గాలు ఉన్నతంగా ఎదగాలని, సామాజిక, ఆర్థిక అసమానతల ఉండ కూడదని, ప్రతి ఒక్కరు చదువుకుని జ్ఞానవంతులు కావాలని జీవితాంతం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతి బా పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ జడ్పీటీసీ మండల రాజిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మార్క రాము గౌడ్, మండల అధికార ప్రతినిధి బోడ బాలాజీ, మాజీ ఎంపీటీసీ శ్రీపతి సురేష్, మాజీ ఎంపీపీ మెండ వెంకటస్వామి, ఎండీ అల్లావుద్దీన్, .బొబ్బిలి వెంకన్న ,బోడ రాజన్,.పంగ సంపత్, రాజయ్య, సుధాకర్, పోచయ్య, దేవ్ సింగ్, జనార్దన్, జాడి రాజేష్, ఆవులా రాజేందర్, సోనారి సమ్మయ్య, మేకల లచ్చయ్య, బౌత్ సదవలితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజకీయాల్లో సముచితస్థానం కల్పించండి

• ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకు ఆకారపు సుదర్శన్ కుటుంబసభ్యుల వినతి
• సానుకూలంగా స్పందించిన చంద్రబాబునాయుడు



**నల్లగొండ బ్యూరో, నినాదం:** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తమకు సముచిత స్థానం కల్పించాలని సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే,మాజీ రాజ్య సభ సభ్యులు,ఆర్టీసీ మాజి చైర్మన్ స్వర్గీయ ఆకారపు సుదర్శన్ కుటుంబ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో స్వర్గీయ సుదర్శన్ భార్య మేరమ్మ, కుమారుడు ఆకారపు రమేష్,కూతురు ఆకారపు రజినితో పాటు పలువురు కుటుంబ సభ్యులు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడారు.తన తండ్రి ఆకారపు సుదర్శన్ మృతి చెందిన నాటి నుంచి తాను ఏ పార్టీలోకి వెళ్లకుండా తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను,ఆశయాలను అనుకరిస్తూ, ఆచరిస్తూ పార్టీలోనే కొనసాగుతున్నానని,తనకు రాజకీయంగా తగు స్థానం కల్పించాలని ఆకార సుదర్శన్ కుమారుడు ఆకారపు రమేష్ నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకంగా విన్నవించారు. ఈ సందర్భంగా ఆకారపు సుదర్శన్ కుటుంబ సభ్యులు చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన నారా చంద్రబాబు నాయుడు రాజకీయంగా తగు ప్రాధాన్యత కల్పిస్తానని హామీ ఇచ్చారు.నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తనతోటి సహచర రాజకీయ నాయకుడైన ఆకారపు సుదర్శన్ అంటే తనకు ఎంతో గౌరవమని, తప్పకుండా సుదర్శన్ కుటుంబ సభ్యుల సేవలను వినియోగించుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.

# జ్యోతిరావు పూలే జీవితం భావితరాలకు స్ఫూర్తి

• కలెక్టర్ తేజస్ నంద్ లాల్‌పవార్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** సమాజంలో స్త్రీ పురుషుల సమాన హక్కుల కోసం ఎంతగానో పోరాడిన సామాజిక యోధుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం బీసీ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద 199 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ, జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, రాష్ట్ర టూరిజం అభివృద్ధి చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు చదువుకుంటూనే సమాజం బాగుపడుతుందని జ్యోతిబాపూలే దృఢంగా నమ్మేవారని తెలిపారు. జ్యోతిబాపూలే ఆశయాలకు అనుగుణంగా నేడు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను బోధిస్తున్నామని ఉచితంగా యూనిఫామ్స్ పుస్తకాలు నోట్ బుక్స్. నాణ్యమైన భోజనం తాగునీరు అందిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం బీసీ ఉద్యోగుల డైరీ ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ వి రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, బీసీ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్ ,కుల సంఘ పెద్దలు అధికారులు ఇతరులు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలే జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం

• ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శంకరయ్య



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** మహాత్మ జ్యోతిబాపూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని, ఆయన వేసిన ప్రతి అడుగు చరిత్రలో చెరగని ముద్ర వేసిందని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెచ్‌ఎం శంకరయ్య అన్నారు. శుక్రవారం వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు జరిగాయి. వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్యుకేషన్) కు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి వృత్తి విలువైనదేనని, మంచి గౌరవ స్థాయిలో ఉండడానికి విద్య తప్పనిసరి అవసరమని ఆయన గుర్తు చేశారు. విద్య నేర్చుకుంటే వినయం వస్తుందని, వినయం అంటే నాయకుడు అని, సమాజాన్ని నడిపించే స్తోమత వస్తుందన్నారు. ఈనాటి సెల్‌ఫోన్ టెక్నాలజీలో మానవ సంబంధాలు దెబ్బతిన్నాయని, నేటి యువత తప్పుడు అడుగులు వేస్తుందని, గంజాయి, మత్తు, డ్రగ్స్, మద్యం తీసుకుంటూ విలువైన జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఏదో ఒక రంగంలో క్రియేటివిటీ ఉంటుందని, అవకాశాలు వచ్చినప్పుడల్లా అటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆనాటి దురాచారాలు నేడు లేవని, కనుక మహిళలను గౌరవించే సంస్కృతిని నిర్మించాలన్నారు. సెల్ఫ్ లర్నింగ్ ఎవరైతే చేస్తారో దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసంతో జీవితంలో గొప్ప స్థాయికి ఎదుగుతారని ఆయన సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం సహాయ అధికారి బి. వెంకటస్వామి మాట్లాడుతూ దేశంలో ఆడవాళ్లకు కూడా సమాన హక్కులు ఉండాలని, స్త్రీలు చదువుకుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. 150 ఏళ్ల క్రితం స్త్రీ విద్యకు మూలాన్ని ఏర్పాటు చేసింది మహాత్మ జ్యోతిరావు పూలే అని, దేశంలో కుల నిర్మూలన కోసం రాజీలేని పోరాటం చేసిన విప్లవకారుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే అని అన్నారు. అగ్రకుల ఆధిపత్యాన్ని పూలే ఎదిరించారని, సమానత్వం అందరికీ అవకాశాలు వచ్చే విధంగా పోరాటం చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ దాంసింగ్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, పాఠశాల ఉపాధ్యాయులు లోకమాత, శ్రీనివాసరెడ్డి, బాల నాగయ్య, విష్ణువర్ధన్, ప్రతాపరెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు

## రజతోత్సవ సంబురాలు అంబారాన్నంటాలి



**నర్సంపేట, ఏప్రిల్ 11(నినాదం):** ఈ నెల 27 న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణం లోని వాసవి కల్యాణ మండపం ఆవరణలో బీఆర్ఎస్ రాజతోత్సవ పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూనర్సంపేట నియోజకవర్గ%శీ% నుండి 25000 మంది కార్యకర్తలు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో అరెసెస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, అన్ని మండల పార్టీ అధ్యక్షులు, పి ఏసీ ఎస్ చైర్మన్ లు , మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, నియోజకవర్గ నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే న్యాయం

• డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్




**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** కొనుగోలు కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ అన్నారు..మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలోని శ్రీ గణపతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,రాంపురం గ్రామంలోని జీవనజ్యోతి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని అరబెట్టుకుని కొనుగోలు సెంటర్లకు తీసుకురావాలన్నారు. దళారీ వ్యవస్థను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమం లో సి ఏ రజిత శ్యామ్, కమిటీ సభ్యులు ధనమ్మ,స్వప్న,కవిత,స్వరూప, గండి మంజుల,సైదులు, వెంకటమ్మ,స్వరూప,గ్రామ పార్టీ అధ్యక్షులు గండి వీరభద్రం, అధికారులు అగ్రికల్చర్ ఏవో వీరా సింగ్,ఏపీఎం రాములు నాయక్,కాంగ్రెస్ నాయకులు కోట వేంకట్ రెడ్డి, జైపాల్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,పెండ్లి శ్రీనివాస్ రెడ్డి,జీవన జ్యోతి కమిటీ సభ్యులు పసుపులేటి శోభ, అలవాల ముత్తమ్మ,కార్యదర్శి, జ్యోతి,నీలమ్మ,పట్ల బాలమణి,లలిత,యాదగిరి, గంగరాజు, శ్రీను,వెంకన్న, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబా పూలేను ఆదర్శంగా తీసుకోవాలి



**మహాముత్తారం, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** ప్రతి విద్యార్థి జ్యోతిబాపూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని మహాముత్తారం మండలం ములుగుపల్లి ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం పాశం సంజీవరెడ్డి అన్నారు. బహుజనవర్గాల నాయకుడు మేధావి జ్యోతిబా పూలే జన్మదిన వేడుకలు ములుగుపల్లె ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య ప్రాముఖ్యతను సమాజానికి తెలిపిన వ్యక్తి పూలే అని తన సతీమణి సావిత్రిబాయి పూలే సహకారంతో స్త్రీ విద్య వ్యాప్తికి కూడా ఇదోదికంగా కృషి చేశారని అన్నారు. సత్యశోధక్ అనే సంస్థను స్థాపించి బడుగు బలహీన వర్గాల పిల్లలకు విద్యను అందించడమే కాకుండా వారిలో నైతిక విలువలు పెంపొందించడానికి కృషి చేశారని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పూలేని స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జ్యోతిబా పూలే జీవిత చరిత్రను చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్, అనిల్ నాయక్, సకరం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, చంద్రకళ, పెనుకుల యాదగిరి, సుధాకర్ రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి



**హుజూర్‌నగర్ (గరిడేపల్లి) ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** సత్యశోధక్ సమాజ్ స్థాపన లక్ష్యం సమాజములో ఉన్న అణగారిన కులాలకు విద్యను అందించడమని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డా, జె.ప్రసన్నకుమారి అన్నారు. శుక్రవారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున ఉన్న ప్రజలను చైతన్యం చేసి,చదువు ద్వారానే భవిషత్తు ఉంటుందని తెలిపి,మొట్ట మొదటిగా సావిత్రిబాయి పూలేకి చదువు నేర్పించి ఆమెను టీచరుగా తీర్చిదిద్దిన ఘనత జ్యోతిబాపూలేకే దక్కుతుందన్నారు.సత్యశోధక సమాజం ద్వారా చైతన్య పరుస్తూ ప్రజలలో ఉన్న బానిసత్వాన్ని మూఢనమ్మకాలను పారద్రోలిన సంఘసంస్క ర్త మహాత్మా జ్యోతిబాపూలే అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగరాజు, సతీష్,శైలజ,శ్రావణ్,విష్ణు, డా,కందుల శివకృష్ణ,శాంతి ప్రియ,దామ్ము,మల్లిఖార్జున్ రెడ్డి,రమేష్,శ్రీను పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలుకు కృషి

• ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్11(నినాదం న్యూస్):** ప్రభుత్వంపై భారం పడుతున్నా పథకాలను అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్ పేట్ మండలం తూముకుంట ఎస్ఎన్ఆర్ కన్వెన్షన్ లో ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఎంపీ తదితరులతో కలిసి మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం, వంటగ్యాస్, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, ప్రతి నిరుపేదకు సన్నబియ్యం పంపిణీ తదితరాలు దేశంలో ఎక్కడలేని విధంగా అమలవుతున్నాయని పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ఘట్కేసర్ లో 116, కాప్రా లో 36, మేడ్చల్లో 52 , మూడు చింతలపల్లిలో 25, మేడిపల్లిలో 102, షామీర్పేట్ లో 58 మొత్తం 389 మంది లబ్ధిదారులకు సుమారు 4 కోట్ల రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పట్నం మహేందర్ రెడ్డి, ఈటల రాజేందర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు, వజ్రేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవరియంజాల్ లోని సీతారామస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల కళ్యాణ మహోత్సవంలో హాజరైన ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహేందర్ రెడ్డికి వేద బ్రాహ్మణులు ఆశీర్వచనం అందజేసారు.



## పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి



**కొడంగల్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** జ్యోతిరావు పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలని ప్రజాసంఘాల నాయకులు శుక్రవారం కొడంగల్ లో డిమాండ్ చేశారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు అక్షరజ్ఞానం అందినప్పుడే ఈదేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని, అందులో స్త్రీలకు విద్యయొక్క ఆవశ్యకతను వివరించి మహిళలకు చదువులు నేర్పిన మహనీయుడు పూలే అని కొనియాడారు. అణగారిన వర్గాల ప్రజలకు చదువు నందించాలనే ధృడసంకల్పంతో మొదటగా తన ఇంట్లో తన భార్యకు చదువు నేర్పి, ఆతర్వాత భార్యభర్తలు ఇద్దరూ కలిసి అనేక పాఠశాలలు నెలకొల్పి విద్యాదానం చేసిన విధాత యని కొనియాడారు. మానవతా మూర్తి గా, సంఘసంస్కర్తగా ఆయన చేసిన సేవలు మరువలేనివి యని అన్నారు ఈకార్యక్రమంలో తాలూక అంబేద్కర్ సంఘాల నాయకులు యు.రమేష్ బాబు, బిఎస్పీ పార్టీ జిల్లా నాయకులు ఇస్వప్ప, ముదిరాజ్ సంఘం నాయకులు కూరవెంకటయ్య,న్యాయవాది వెంకటయ్య,సిఐటియు నాయకులు బుస్స చంద్రయ్య,తలారి శేఖర్,దస్తప్ప, జూనియర్ కృష్ణంరాజు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

• కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్




**జవహర్‌నగర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** రాజ్యాంగాన్ని రక్షించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుదామని రాజ్యాంగం సక్రమంగా అమలైనప్పుడే పేదలకు సమాన హక్కులు దక్కుతాయని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జై బాబు జై భీమ్ జై సమిదాన్ అనే కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఒకటవ డివిజన్ మాజీ కార్పొరేటర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రాజ్యాంగ రక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని మతశక్తులు నిర్వీర్యం చేయాలని చూస్తున్నాయని ప్రతి ఒక్కరూ రాజ్యాంగం ఆవశ్యకతను ప్రతి ఒక్కరికి తెలిసేలా కృషి చేయాలని అన్నారు. అనంతరం జై బాపు జై భీమ్ జై సమిదాన్ అంటూ డివిజన్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్లేపల్లి సదానందం, నాయకం భాస్కర్ పటేల్, ఎర్రగుంట్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రాజు యాదవ్ , మిట్టు, సాయి, దుర్గేష్ ,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దత్తసాయి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు

• పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్11(నినాదం న్యూస్):** బేగంపేటలోని ప్రకాష్‌నగర్ ఆనంద దత్త సాయి దేవాలయ 6 వ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో పూజాకార్యక్రమాల అనంతరం అర్చకులు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనంతో పాటు తీర్థప్రసాదాలు అందించారు. దేవాలయంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే భక్తులకు భోజనం వడ్డించారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పోషన్ పక్వాడా కార్యక్రమం




**జవహర్‌నగర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ అంగన్వాడి కేంద్రాలలో నిరంతరాయంగా నాల్గవ రోజు పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషణ్ పక్వాడ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జవహర్ నగర్ సెక్టార్ సూపర్వైజర్ ధనలక్ష్మి హాజరై మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ కేవలం తల్లిపాలు బిడ్డ మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత మొదలైన తల్లిపాల విశిష్టత గురించి అవగాహన కల్పించారు. ప్రతి తల్లి ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన బిడ్డను ఈ సమాజానికి అందిస్తుందని తల్లిపాత్ర ముఖ్యమైనదని తెలిపారు. దేశం యొక్క అభివృద్ధిలో తల్లిపాత్ర విశిష్టతను తెలియజేశారు. భారతదేశం యొక్క అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైనదని మహిళలు ఈ సమాజానికి పట్టుకొమ్మలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆహార పదార్థాలు చిరుధాన్యాలను ఉపయోగించి అనుబంధ ఆహార వంటకాలను తయారు చేయడం పై ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అనురాధ హెల్పర్ రేణుక ,తల్లిదండ్రులు బాలింతలు కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యేకపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే, కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ ప్రాంగణ గాలిపోచమ్మ బస్తిలో రెండో రోజున నూతన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో నిర్వహించిన హెూమం, ప్రత్యేక పూజలు, ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద, బిజెపి నాయకులు కార్పొరేటర్ గౌరవ రావుల శేషగిరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కస్తూరి బాలరాజు, కమలాకర్, రుద్ర అశోక్, సాయినాథ్ నేత, నారాయణ, గణపతి, విశ్వకర్మ సోదరులు జిల్లా మోర్చా ఓబీసీ ఉప అధ్యక్షులు లక్కోజి మురళి కృష్ణ, శ్రీ విశ్వకర్మ అధ్యక్షులు మధు, అధ్యక్షులు సింహాద్రి జోగారావు, బుల్లెట్ శ్రీనివాస్, సోమేశ్వరరావు, వైకుంఠం, కోటి, దళిరాజు, మురళి, సుందర్ రావు, రవి, రమణ, భాను, లక్ష్మీ, శారద తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక వేత్త, పోరాటయోధుడు జ్యోతిరావ్ పూలే

• ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 - సుభాష్ నగర్ డివిజన్ జీడిమెట్ల బస్ డిపో వద్ద జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన వర్గాలపై కొనసాగుతున్న వివక్షకు వ్యతిరేకంగా కుల, మత, వర్గ, లింగ, వర్ణాలకతీతంగా ప్రతీ ఒక్కరికీ విద్యను అందించడంతో పాటు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సామాజిక వేత్త జ్యోతిరావ్ పూలే అని కొనియాడారు. జ్యోతిరావు పూలే సామాజికవేత్త పోరాటయోధుడు అని ఆయన ఆశయాలను ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు హేమలతా సురేష్ రెడ్డి, మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, సీనియర్ నాయకులు వెంకటస్వామి, బీసీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ కోల రాజు, ప్రధాన కార్యదర్శి ముద్దాపురం మహేష్ యాదవ్, కోశాధికారి కె .సురేష్ కుమార్, సంయుక్త కార్యదర్శి మదార్, సలహాదారులు మల్లయ్య, బిఎంఎస్ రాజు, అంజా గౌడ్, నర్సింహులు, ఉమాదేవి, కవిత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పూలే సేవలు ఆదర్శంగా తీసుకోవాలి



**చేవెళ్ల, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** దేశాని సేవ చేసిన దేశభక్తులను, మహనీయుల చరిత్రలను నేటి తరం యువతీ యువకులు తెసుకొని సమాజసేవ చేయాలని చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మున్సిపల్ కమిషనర్ యోగేష్ అన్నారు. మహాత్మా పూలే 199వ జయంతి సందర్భంగా శుక్రవారం శంకర్ పల్లి బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న శిలా విగ్రహానికి పూల మాలలు వేసి బీసీ ఐక్య వేదిక ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ మహాత్మపూలే మహా ధైర్యవంతుడని, యువకుల్లో దేశ భక్తిని పెంపొందిన మహనీయుడని కొనియాడారు. మాజీ ఎంపీపీ విష్ణు పంతులు సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసి విఠల్ లు మాట్లాడుతూ పూలే విగ్రహ స్థాపన కోసం స్వర్గీయ బీ.క్రిష్ణ, ఎం.నర్సింహ స్వామిలు ఎంతో కృషి చేశారని, వారి కష్ట ఫలమే నేటి ఈ విగ్రహ రూపమని, వీరికి తోడు ప్రేమ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ లు అండగా ఉన్నారని గుర్తు చేశారు. అప్పటి కాలంలో సమాజసేవతో పాటు బీసీలలో ఐక్యత పెంపొందిచడానికి అహర్నిషలు పోరాడిని పూలే సేవలు అజరామరమన్నారు. మార్కెట్ కమిటి వైస్ ప్రెసిడెంట్ కే.మోహన్, మాజీ కౌన్సిలర్ లు మాట్లాడుతూ మనమందరం పూలే బాటలో నడవాలని సమాజానికి పిలుపునిచ్చారు. విగ్రహ శ్రీకారకుల్లో ఒకరైన శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలందరూ ఐక్యంగా ఉండి ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం చేయలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, ఎండి. మహమూద్, ప్రేమ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్, రాజేశ్ గౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు రవిందర్ రెడ్డి, ప్రశాంత్, సేవా ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు సీ.జైరాంరెడ్డి, జీఎస్ వేణేంద్రచారి, సభ్యులు రవిందర్, మాజీ ఎంపీటీసీలు భిక్షపతి, రాంచందర్, బీజేపీ నాయకులు బిర్ల సురేశ్, పండిత్ రావు, ఉపాధ్యాయులు రాములు, అంజయ్య, మాణిక్యం, బీసీ ఐక్యవేదిక కుల సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిదులు, ఎస్సీ హాస్టల్ మెట్రిన్ జయప్రదరెడ్డి, రాంపాల్, ఎమ్మార్పీఎస్ నర్సింలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ముదిరాజ్ నాయకులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి



**నాచారం, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సంద్భంగా మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశంలో అంటరానితనం, సామాజిక రుగ్మతలపై పోరాడిన తొలి తరం సామాజిక విప్లవయోధుడు, బాలికలు, మహిళల విద్యా వికాసం కోసం, వితంతువుల హక్కుల కోసం కృషి సల్పిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు పన్నాల దేవేందర్ రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ లు శ్రీనివాస్ రెడ్డి, కొత్త రామారావు. స్థానిక నాయకులు, వివిధ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## జిన్నారంలో గావ్ ఛలో.. బస్తీ ఛలో



**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం అండూర్ సోలక్పల్లి హిమనగర్ రాళ్లకత్వ శివానగర్ గ్రామాలలో గావ్ బస్తి చలో కార్యక్రమాన్ని జిన్నారం మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు ఉచిత సన్న రేషన్ బియ్యం ఉపాధి కూలీల దగ్గరికి వెళ్లి స్కూలు ఆలయాలు అంగన్వాడి కేంద్రాలు రేషన్ షాపులను బిజెపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశం కోసం పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని,దేశంలో 370 ఆర్టికల్ రద్దు చేసి దేశంలో మచ్చలే నాయకుడిగా ఎలాంటి అవినీతి లేకుండా పరిపాలన చేస్తున్న నరేంద్ర మోడీ వైపు తెలంగాణ ప్రజలు చూస్తున్నారనిన్నారు. బిజెపి పార్టీ అధిస్థానం మేరకు గావ్ బస్తీ చలో ప్రోగ్రాం జిన్నారంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అండూర్ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు నర్సింగరావు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాప్ రెడ్డి, నాయకులు జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వంగేటి రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మద్దూరి రాజు, మండల ఉపాధ్యక్షులు కమ్మర్ కృష్ణ రాజు గౌడ్, కోశాధికారి సిహెచ్ వెంకటేష్, నాయకులు పలనాటి శ్రీనివాస్, రమణ సింగ్, మహేష్ యాదవ్, వంశీ, నవీన్, నర్సిలు, బూత్ అధ్యక్షులు గణేష్, రఘుపతి, వికాస్ సింగ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## పడిపూజలో పాల్గొన్న కేఎం ప్రతాప్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా, కుత్బుల్లాపూర్ గ్రామంలో మూడుగుళ్ల దేవస్థానం వద్ద శ్రీ ధర్మశాస్త్ర అన్న ప్రసాద సేవా సమితి వారు ఏర్పాటుచేసిన పడిపూజ మహోత్సవానికి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర అన్న ప్రసాద సేవా సమితి అధ్యక్షులు కవాడి గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు టి. కృష్ణ , కవాడి చంద్రారెడ్డి, కవాడి జైపాల్ రెడ్డి, అత్తాపురం నరసింహారెడ్డి, సామల సత్తిరెడ్డి, సుధాకర్ రెడ్డి, నాగరాజు, సప్పిడి కృష్ణారెడ్డి, నవీన్ కుమార్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బలహీనవర్గాల ఆశాజ్యోతి పూలే

• చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల ఏప్రిల్ 11(నినాదం న్యూస):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతి రావు పూలే అని, వారి జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని శాసనసభ్యులు కాలే యాదయ్యఅన్నారు. మహాత్మజ్యోతి బాపూలే198 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం చేవెళ్ల పట్టణంలోని మహత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే గొప్ప సంస్కర్త అని, ఆయన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. పూలే సామాజిక కట్టుబాట్లను ఎదిరించి, కుల వ్యవస్థను నిర్మూలించేందుకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి ముడిమల పిఎస్ఈఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి మంగలి యాదగిరి మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి రవీందర్ రెడ్డి బిజెపి మండలాధ్యక్షుడు అనంతరెడ్డి మధ్యల చింటూ చాకలి శ్రీనివాస్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ జాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వం కోసం పోరాడిన తత్వవేత్త జ్యోతిబా పూలే

• నీలం మధు ముదిరాజ్



**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన భారతీయ సామాజిక తత్వవేత్త, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే అని ఆయన ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలె చిత్ర పటానికి నీలం మధు పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక దార్శనికుడుగా, సంఘ సంస్కర్తగా, వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన మహనీయుడు పూలే అన్నారు. వివక్షలేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిబా పూలే అని కొనియాడారు. పూలే ఆశయాలు, ఆశలకు అనుగుణంగా సబ్బండవర్గాల సంక్షేమమే ధ్యేయంగా అభ్యున్నతి కోసం సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని స్పష్టం చేశారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా దశాబ్దాలుగా ప్రజల న్యాయబద్ధ డిమాండ్ లైన బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఉదయం పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. దళారులను ఆశ్రయిస్తే నష్టపోతారని సూచించారు. ప్రభుత్వం సన్న రకం వడ్ల పైన క్వింటాలుకు 2320 రూపాయలు తోపాటు అదనంగా 500 రూపాయలు బోనస్ గా చెల్లిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెలిమెల పిఎసిఎస్ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, దేవేందర్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**నాచారం, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్) :** ఏఐసీసీ మరియు టీపీసీసీ పిలుపు మేరకు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి. ఏ ఎస్ రావు నగర్ డివిజన్ బిజేఆర్ కాలనీ లో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పరమేశ్వర్ రెడ్డి కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరచడం అంటే యావత్ మన దేశాన్ని అవమానపరిచినట్లే అన్నారు. బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు. డివిజన్ స్థాయి,బూత్ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గోని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజిరెడ్డి, సీతారామ్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రాజేందర్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూర్ణయాదవ్, నరేందర్ గౌడ్, శివ కుమార్, నాగరాజు, శ్రీధర్ రెడ్డి, సోంనాథ్,శ్యామ్ చారి, అనిల్, నర్సింహా, బాషా, ప్రశాంత్ గౌడ్, అరుణ్ కిరణ్, బిల్లరవి, ఇమ్రాన్, బాలనర్సింహా, మామిడి శ్రీను, స్వామి, ఉష, భవాని, సంధ్య, రాణి, మీనా, రామలింగం, సందీప్ గౌడ్, ప్రవీణ్, సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన కులాల ఆరాధ్య దైవం జ్యోతిబాపూలే

**మాజీ మంత్రి గంగుల, మాజీ ఎంపి వినోద్ కుమార్**



**కరీంనగర్, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పుర స్కరించుకొని కరీంనగర్ నగరంలోని కోతి రాంపూర్‌లో గల మహాత్మ జ్యోతి బాపూలే విగ్రహానికి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్‌తో కలిసి జ్యోతి బాపూలే విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమ లాకర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాజీ ఎంపీ వినోద్ కుమార్‌లు మాట్లాడుతూ, వెనుకబడిన కులాల ఆరాధ్య దైవమైన మ హాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు కరీం నగర్ నగరంలో ఒక పం డుగ వాతావరణంలో జరుపుకున్నామన్నారు. కెసిఆర్ ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలోనే కరీం నగర్ నగరంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహ విష్కరణ చేసుకోవడం జరిగిందని ఈ సం దర్భంగా గుర్తు చేశారు. వెనుకబడిన కులాల అభివృద్ధికి కోసం ప్రభుత్వాలు కృషి చేస్తున్నా యంటే దానికి కారణం మహాత్మ జ్యోతిబా పూలే చూపిన మార్గమేనన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే చూపిన మార్గంలోనే తెలం గాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నడుచుకున్నారని వారి హయంలో కోకాపేటలో బీసీల కోసం ఆత్మ గౌరవ భవనాలను కట్టించారని, బిసి గురుకులాలను ఏర్పాటు చేసి, లక్షలాదిమంది నిరుపేద విద్యార్థులకు విద్యను అందించారని, అదేవిధంగా మహాత్మ జ్యోతిబాపూలే సతీమణి సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలన్నారు.

మాజీ ఎంపీ వినోద్ కుమార్ మా ట్లాడుతూ నేను కరీంనగర్ ఎంపీగా ఉన్న సమయంలో మ హాత్మ జ్యోతిబాపూలే మరియు సావిత్రిబాయి పూలే లకు భారతరత్న ఇవ్వా ల్సిందిగా పార్లమెంట్లో డిమాండ్ చేశానని, అప్పట్లో ఉన్న సభ్యులు మద్దతు తెలిపారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

వెనుకబడిన తరగతులకు చాలా అవ కాశాలు రావాల్సిన అవసరం ఉందని, రా జ్యాంగ బద్ధంగా బీసీలకు సంఖ్యాపరకంగా రిజర్వేషన్లు కల్పించాల న్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం మహాత్మ జ్యోతిబాపూలే మరియు వారి సతీమణి సావిత్రి బాయి పూలేలకు భారతరత్న ఇచ్చి సత్కరించాల్సిం దిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు, మాజీ ఎంపీ బో యినపల్లి వినోద్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తుల ఉమ, మాజీ కొత్తపెల్లి చైర్మన్ రుద్రరాజు, టిఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ గ్రం థాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ వాహనం ప్రారంభం



**కరీంనగర్, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** చిన్న హనుమాన్ జయంతి ఉత్సవం చాలా విశిష్టమైనదని, స్వామివారి నామాన్ని జపించిన వారికి అన్ని శుభాలే కలుగు తాయని డాక్టర్ వి.నరేందర్ రెడ్డి వ్యవస్థాపకులు, ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు, విఎన్ఆర్ ఫౌండేషన్, స్థానిక కరీంనగర్ లోని కొత్తపల్లిలోని రామాలయం ఆవరణలో హనుమాన్ దేవాలయం వద్ద కొండగట్టులో వైభవంగా నిర్వహింపబడే హనుమాన్ జయంతి సందర్భంగా విచ్చేసే భక్తులకు మజ్జిగ పంపిణీ చేసే వాహ నాన్ని వేదమంత్రాలతో ఘనంగా ప్రారంభించి ప్రజలందరికీ చిన్న హనుమాన్ జయంతి శుభాకాం క్షలు తెలియజేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు మజ్జిగ పంపిణీ చేసే వాహనాన్ని వేడుకగా ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు ప్రారంభానికి ముందు వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ దేవుడిని ప్రార్థించానని చెప్పారు. ఈ కార్యక్రమంలో విఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు దీక్షాపరులు, అభిమానులు పాల్గొన్నారు.

## అబ్దుల్ రెహమాన్‌ను పరామర్శించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** మాజీ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ బాబాయ్ నగరంలోని ఆమీర్ నగర్ నివాసంలో ఉండే షేక్ అయ్యో బాజ మాల్ ఇటీవల అనారోగ్యంతో మెడికవర్ హాస్పిటల్ లో చనిపో యినారు. శుక్రవారం రోజున, అయూబ్ కొడుకు అనస్ బజా మ్మల్, అల్లుడు అబ్దుల్ రెహమాన్‌ను సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రస్తుత సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరామర్శించి నారు ఆయన వెంటా మైనార్టీ సెల్ డిస్టిక్ ప్రెసిడెంట్ మహమ్మద్ తాజుద్దీన్ ,యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా డిస్టిక్ కోఆర్డినేటర్ ఆమేర్ పాల్గొన్నారు.

## పూలే ఆలోచనలతోనే భారతదేశం నిర్మించబడింది

**ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్**





**కరీంనగర్, ఏప్రిల్ 11(నినాదం న్యూస్:** స్వర్గీయ మహాత్మ జ్యోతిబాపూలే జయం తిని పురస్కరించుకొని నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్, పిసిసి కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్ ఇతర ముఖ్య నేతలు హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పిం చారు. అనంతరం నగర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరం లోని శాతవాహన యూనివర్సిటీ వద్ద గల పూలే విగ్రహానికి మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ , నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం , కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ పురుమల్ల శ్రీనివాస్ ఇతర ముఖ్య నేతలు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మా ట్లాడుతూ అణగారిన వర్గాల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం పోరాడి, వారి జీవితా ల్లో వెలుగు నింపిన మహాత్మా జ్యోతి భాపూలే ఆలోచనలతో ఈ భారత దేశం నిర్మించబడిం దని భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అం బేద్కర్ సైతం మహాత్మ జ్యోతిబాపూలే నా గురువు అని, వారే నాకు ఆదర్శం అని పేర్కొ న్నారు అంటే పూలే ఘన చరిత్ర ఎంత గొ ప్పదో అర్థం చేసుకో వచ్చున్నారు. ఈ కార్యక్ర మంలో ఎండి తాజ్, బానోతు శ్రవణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, గడ్డం విలాస్ రెడ్డి, చర్ల పద్మ, మల్లికార్జున రాజేం దర్, మల్యాల సుజిత్ కుమార్, కల్వల రామ్ చందర్, నిహాల్ అహ్మద్, ఎలగందుల మల్లే శం, మునిగంటి అనిల్,దన్నాసింగ్, బొబ్బిలి విక్టర్, కుర్ర పోచయ్య, అహ్మద్ అలీ, వెన్నం రజిత రెడ్డి, వంగల విద్యాసాగర్, మాదాసు శ్రీనివాస్, కోడూరు రవీందర్ గౌడ్,మంద నగేష్, మారంపల్లి లక్ష్మీనారాయణ, ఇమ్రాన్, కుంభాల రాజకుమార్,నెల్లి నరేష్,పొలాస వాసు, స్వప్న శ్రీ,శిల్ప, నేతరి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు నీరాజనం

**సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**





**కరీంనగర్, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఉస్మాన్ చౌరస్తా నుండి పాదయాత్ర ప్రారంభమై 33,34,35,36, 52,53,54 డివిజన్ల మీదుగా కలెక్టరేట్ రోడ్ వరకు కొనసాగింది. ఈ పాదయాత్రను ఉద్దేశించి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ కి వంద సంవత్సరాల క్రితం మహాత్మా గాంధీ అధ్యక్షుడిగా ఉండి స్వాతంత్ర్య పోరాటం చేసిన సంగతి ఈ తరానికి తెలుపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ మరి యు భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర కొనసాగుతుందని నరేం దర్ రెడ్డి తెలిపారు. ఈ పాదయాత్ర లో కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి వెల్చాలా రాజేందర్ రావు, నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,ఎం డి తాజుద్దీన్, శ్రవణ్ నాయక్,తాజా మాజీ కార్పొరేటర్ పిట్టల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, సారిలా ప్రసాద్,కోడూరి రవీందర్ గౌడ్, నేహాల్,ఆహేమద్, పొన్నం శ్రీనివాస్, అజ్మాత్, కృష్ణా, ఖలీల్, వాడే వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక



**వెల్గటూర్,ఏప్రిల్11(నినాదం న్యూస్):** మండలంలోని పాశిగామ గ్రామంలోని భక్తాంజనేయ ఆలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు.ఆలయ కమిటీ అధ్య క్షులుగా బరుపాటి జనార్ధన్,ప్రధాన కార్యదర్శిగా నలిమెల సుజిత్, ఉపాధ్యక్షుడుగా బరుపాటి మహేష్,కోశాధికారిగా ఎం బడి శ్రీధర్,ప్రచార కార్యదర్శిగా కోన రాకేష్,ఇతర సభ్యులుగా బొప్పు తిరుపతి, కంటెం తిరుపతి,గోపతి నరేష్,రవి కుమార్, శివ,మల్లేష్,రమేష్ తదితరులు ఎన్నికయ్యారు.ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## గొప్ప దార్శనీకుడు, సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే



**కరీంనగర్, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** సామాజిక రుగ్మతలను రూపుమాపి బహుజనుల అభివృద్ధికి కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త, దార్శనీకుడు మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయాలను కొనసాగించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శాతవాహన యూనివర్సిటీ చౌరస్తా గల పూలే విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. మాన కొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్య నారాయణ, చొప్పదండి శాసనసభ్యులు మేడి పల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేం దర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలె క్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్ సహా పలు వురు బీసీ సంఘాల నేతలు, అధికారులు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనం తరం ఇక్కడ ఏర్పాటు చేసిన సభలో మాన కొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారా యణ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే వంటి సంఘసంస్కర్తల కృషివల్లే నేటి సమాజం చైతన్యవంతంగా ఉందని అన్నారు. సమాజ రుగ్మతలను, మూఢాచారాలను అస్పృశ్యతలను రూపుమాపిన జ్యోతి రావు పూలే ఆశయాలు కొనసాగించాలని అన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మా ట్లాడుతూ కుల, మత, వర్ణ, లింగ భేదాలను రూపుమాపి అభివృద్ధికి చదివే మూలమని చాటి చెప్పిన మహనీయుడు పూలే అని అన్నారు. ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని సమసమాజ స్థాపనకు కృషిచేసిన పూలే స్ఫూర్తిని, ఆశయాలను భావితరాలు కొనసా గించాలని అన్నారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబాపూలే రాసిన పుస్తకాన్ని, తెలుగు, ఇంగ్లీష్ అనువాద పుస్తకాలను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధి కారి అనిల్ ప్రకాష్, పలువురు బీసీ సంఘాల నేతలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో నీ గానమే నా ప్రాణం

**అయ్యప్ప నామస్మరణతో మారు మ్రోగిన ఆలయ ప్రాంగణం**





**జమ్మికుంట, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో నీ గానమే నా ప్రాణం 50 వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి దేవాల యం జమ్మికుంటలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అపర శబరిమలై గా పేరు పొందిన జమ్మి కుంటలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దేశ్ పాండే ఆధ్వర్యంలో నీ గానమే నా ప్రాణం అని అఖండ వచన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం 6:00 గంటలకు అఖండ భజన ప్రారం భమైనది. అలాగే సాయంత్రం 6:00 గంటల వరకు అఖండ భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం 6:00 గంటలకు మహా దివ్య పడిపూజ కార్యక్రమం చేపట్టారు. అయ్యప్ప ఆలయంలో జరుగుతున్న ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా మధ్యాహ్నం బిక్షను ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాలకు చెందిన భజన మండలి సభ్యులు తమ గాత్రముతో పలువురిని విశేషంగా ఆకట్టు కున్నారు. కార్యక్రమము విజయవంతం చేసేందుకు ఆలయ అధ్యక్షులు సిరిమల్లె జయేందర్ కమిటీ ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాట్లను సిద్ధం చేశారు . వందలాది మంది భక్తులు అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కృష్ణయ్యను ఘనంగా సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు



**కరీంనగర్, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఎంపీ ఆర్ కృష్ణ య్య రామగుండం ఎన్టిపిసి పరిధిలో మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా విగ్రహవిష్కరణకు విచ్చేసి ఆవి ష్కరణ అనంతరం తిరుగు ప్రయాణంలో కరీంనగర్లో బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మనోజ్ గౌడ్ నివా సానికి రావడం జరిగింది. బిసి యువజన సంఘం జిల్లా అధ్య క్షులు నర్సింగోజు శ్రీనివాస్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్ కలిసి శాలువాతో సత్కరించి పూలే బొకే అందించి ఘనంగా సన్మానించారు. ఆర్ కృష్ణయ్య జిల్లాలో బీసీ సంఘం బలోపేతానికి తీసుకో వలసినటువంటి చర్యల పైన చర్చించడం జరిగింది. వారితో పాటు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్, సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మనోజ్ గౌడ్, విద్యార్థి సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సంజీవ్, బీసీ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

**మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం**




**జమ్మికుంట, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం వేసవికాలంలో ఏర్పడే తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటుందని జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామం లో శుక్రవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం బోర్‌ను ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వావిలాల గ్రా మంలో మంచినీటి కొరత ఏర్పడడంతో వారు పడుతున్న ఇబ్బందిని వావిలాల గ్రామ ప్రజలు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించి వారు మం చినీటి కోసం వావిలాల గ్రామ ప్రజలు పడు తున్న ఇబ్బందిని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబుల దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన వారు వావిలాల గ్రామంలో బోరు ఏర్పాటు చేయాల్సిందిగా జమ్మికుంట వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం లను ఆదేశించారు. శు క్రవారం రోజున వావిలాల గ్రామంలో నూత నంగా ఏర్పాటు చేసే బోర్ ను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కొబ్బరికాయ కొట్టి ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రమ గ్రామ కార్య దర్శి రాము కాంగ్రెస్ పార్టీ వావిలాల గ్రామ శాఖ అధ్యక్షుడు వానరాశి జాన్ మాజీ ఎంపి టిసి మహేంద్ర చారి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాడి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అంబలి వితరణ కేంద్రం ప్రారంభం



**కరీంనగర్, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు తణుకు సాయి ఆధ్వర్యంలో కమాన్ కూడలి వద్ద అంబలి వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి అంబలి కేంద్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షులు నగునూరి రాజేందర్ జిల్లా అధ్యక్షులు కన్నా కృష్ణ , 48వ డివిజన్ కార్పొరేటర్ దుర్శెట్టి అనూప్ కుమార్‌లు హాజరై అంబలి వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సం దర్భంగా పట్టణ యువజన సంఘం అధ్యక్షులు తనకు సాయి కృష్ణ మాట్లాడుతూ వేసవికాలం ము గిసే వరకు సుమారు ప్రతిరోజు 500 మందికి ఉదయం 9:00 గంటల నుంచి అంబలి వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎండ తాకిడి వల్ల తలెత్తే సమస్యలో కొం తమేర ఉపశమనం కలిగేలా , ఆరోగ్య రీత్యా అంబలి వల్ల చాలా ఉపయోగాలు ఉన్నందున ఈ వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ మహిళా సంఘం రావికండి భాగ్యలక్ష్మి ,జిల్లా అధ్యక్షురాలు చకిలం స్వప్న ,యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సాయి కృష్ణ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కన్న సాయి, కోశాధికారి సూరజ్ అదనపు ప్రధాన కార్యదర్శి గంప వెంకటేష్, ఉపాధ్యక్షులు ఆకాష్ ,రాహుల్, రాజేష్, కార్యదర్శి సాయి కృష్ణ ,ప్రమోద్ ,యశ్వంత్, సాయి యువజన సంఘం సభ్యులు ,ఆర్యవైశ్య పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రసాభాసగా గ్రామసభ



**వెల్గటూర్,ఏప్రిల్11(నినాదం న్యూస్):** వెల్గటూర్ మండల కేంద్రంలో శుక్రవారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభ రసాభాసగా కొనసాగింది.గ్రామ ప్రత్యేక అధికారి,మండల తహసీల్దార్ శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామసభకి గ్రామస్తులు రికార్డు స్థాయిలో సు మారు మూడు వందల మందికి పైగా హాజరయ్యారు.సభలో పలు అంశాలపై చర్చించిన అనంతరం.. గ్రామంలో చర్చి నిర్మా ణం కోసం కొందరు అనుమతి కోరిన విషయం ప్రస్తావనకు రాగానే గ్రామ ప్రజల నుండి పెద్ద సంఖ్యలో వ్యతిరేకత వచ్చింది. కొందరు మాత్రమే చర్చి నిర్మాణం కోసం సుముఖత వ్యక్తం చేయగా, అధిక సంఖ్యలో గ్రామస్తుల నుండి చర్చి నిర్మాణానికి వ్యతిరేకంగా అభిప్రాయాలు వెల్లువెత్తాయి.అధికారులు చర్చి నిర్మాణానికి అనుకూల,వ్యతిరేకత చూపించే వారి అభిప్రా యాలను చెయ్యెత్తి ఓటింగ్ తెలపాలని కోరగా... చర్చి నిర్మాణం వద్దని సభకు హాజరైన అతి కొద్ది మంది మినహా మిగతా అం దరూ చెయ్యెత్తి చర్చి నిర్మాణానికి వ్యతిరేకంగా తమ అభిప్రాయాలు తెలియజేశారు.గ్రామ సభ పూర్తయిన అనంతరం గ్రామ పంచాయితీ తీర్మానం మేరకు చర్చి నిర్మాణానికి అనుమతి నిరాకరించామని అధికారులు తెలిపారు.గ్రామ సభ లో సెక్రటరీ శ్రీనివాస్,ఎంపీడీవో వేంకటేశ్వర రావు,సిబ్బంది పంబాల సతీష్,లకుమళ్ళ సాయి,బాకి రమేష్,పారిశుధ్య సిబ్బంది,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,పలు పార్టీల నాయకులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## పూలే ఆశయాలను కొనసాగిద్దాం

**పూలే ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్**



**జమ్మికుంట, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** హుజూరాబాద్ పట్టణంలోని సూపర్ బజార్ రోడ్డులో పూలే జయంతి ఉత్సవ కమి టీ అధ్యక్షులు ఇప్పలపెల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, బండ శ్రీనివాస్, గందె రాధిక, వడ్లూరి విజయ్ కుమార్, కొలిపాక శంకర్, మారెపెల్లి శ్రీనివాస్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా పూలే దంపతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు జ్యోతిరావు పూలే అని కొని యాడారు. స్త్రీల అభ్యున్నతికి, స్త్రీ విద్యకు మహనీయుడు పూలే ఎంతో కృషిచేశారని తెలి పారు. తొలి బాలికల పాఠశాలను ప్రారంభిం చిన విద్యావేత్త పూలే అని అభివర్ణించారు. సమ సమాజ స్థాపనే జ్యోతిరావు పూలే లక్ష్య మని చెప్పారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని అన్నారు. సమసమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని గుర్తుచేసుకున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్క రికీ స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. పూలే ఆశయ సాధనకు కృషి చేయడమే మనం అర్పించే ఘన నివాళి అని పేర్కొన్నారు. 19వ శతాబ్దంలోని కుల వివక్ష బాల్యవివాహాలు, స్త్రీలకు విద్యను నిరాకరించుట మొదలగు సమస్యల నుండి భారత సామాజిక వ్యవస్థను చైతన్యపరిచి తొలి సంఘసంస్కర్తగా పేరొం దిన మహాత్మ జ్యోతిబాపూలే జీవిత విశిష్టతను ఈ తరం వారు తెలుసుకొని ,ప్రజలు మరి యు పాలకులు ఆచరించినప్పుడే సమా జంలో సమానత్వం సాధించగలుగుతాము అని పేర్కొన్నారు. స్త్రీలకు విద్య ద్వారా మా త్రమే సాధికారత లభిస్తుందని నమ్మిన పూలే ,స్త్రీ విద్య కొరకు ప్రత్యేక పాఠశాలలు నిర్వ హించారు, బాలిక విద్య, వయోజన విద్య, వితంతు వివాహం మొదలగు గణనీయమైన టువంటి సామాజిక మార్పులకు పూలే శ్రీకారం చుట్టారు అని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూలే జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు సందెల్ల వెంకన్న, చందుపట్ల జనార్దన్, ముప్పు శ్రీనివాస్, ఆలేటి రవీందర్, ఎర్రబోజు నారాయణ, ప్రధాన కార్యదర్శి తులసీ లక్ష్మణమూర్తి, ప్రజాల సం ఘాల నాయకులు వేల్పుల రత్నం, రుద్రారపు రాంచంద్రం, ఖాలీద్ హుస్సేన్, సమ్మయ్య ముదిరాజ్, వేముల పుష్పలత, సొల్లు బాబు, మూల సాయి, మార్త రవీందర్, కే ఆర్ బిక్షపతి, చిలుక మారి శ్రీనివాస్, మధుకర్, ఎర్ర శ్రీధర్, ఎర్ర నాగరాజు, మాచర్ల నరేష్, మిడిదొడ్డి రాజు, శ్రీనివాస్ , ఇప్పకాయల సాగర్, అమరేందర్ గౌడ్, రాంశంకర్ గౌడ్, బుర్ర కుమార్ గౌడ్, సొల్లు సునీత, చీకోటి వెంకట రమణ, రాంరాజేశ్వర్, పాల్గొన్నారు.

## మైదానంలో నిమ్మకాయలు కోడిగుడ్లు

**భయాందోళనలకు గురవుతున్న వాకర్స్...**

**జమ్మికుంట, ఏప్రిల్ 11 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గర్భిణీ స్త్రీల కోసమని కేటాయిస్తున్న కోడిగుడ్లను కాస్త క్షుద్ర పూజలకు ఉపయోగిస్తూ ప్రతి నిత్యం రద్దీగా ఉండే కళాశాల మైదా నంలో వదిలివేశారు. అంగన్వాడి సెంట ర్లలో ఉండవలసిన కోడిగుడ్లు కాస్త జమ్మి కుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదా నంలో దర్శనమిచ్చాయి. ప్రతినిత్యం మం దలాది మంది వాకింగ్ చేసే డిగ్రీ కళా శాల మైదానంలో అంగన్వాడి సెంటర్లోని కోడి గుడ్లతో పాటు నిమ్మకాయలు కల్లు సీసాతో రాత్రివేళ క్షుద్ర పూజలు నిర్వహించి నడిరోడ్డు పైనే వదిలేసి వెళ్లిపోయారు. తెల్లవారుజామునే వాకింగ్ చేయడానికి వచ్చిన వాకర్స్ అక్కడి దృశ్యాలను చూసి ఆశ్చర్యము వ్యక్తం చేయడంతో పాటు భయాందోళన వ్యక్తం చేశారు. ప్రతినిత్యం వాకర్స్తో ఉండే డిగ్రీ కళాశాల మైదానంలోనే కొంతమంది వ్యక్తులు క్షుద్ర పూజలు చేయడంతో పాటు అంగన్వాడి సెంటర్లలో ఉండవలసిన కోడిగుడ్లు బయట ఉన్న ప్రదేశాలకు ఎలా వచ్చాయనే కోణంలో అధికారులు విచారణ చేసి తగు చర్యలు చేపట్టాలని వాకర్స్ కోరారు.




# చీప్‌గా చూడొద్దు..

## మండే ఎండల్లో బెస్ట్ ఎనర్జీ డ్రింక్..

### తాగారంటే దెబ్బకు షేక్ అవ్వాల్సిందే..



తీపిగా.. భలే రుచిని కలిగి ఉండే మామిడి పండును చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ లాగించేస్తారు. అందుకే మామిడి పండును.. పండ్లలో రారాజు అని పిలుస్తారు. వేసవిలో లభించే ఈ మామిడి పండు ప్రత్యేకత గురించి మనం ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. దీనిని పచ్చిగా.. పండుగా, అలాగే ఉడికించి తింటారు. దీనితోపాటు చాలా రుచికరమైన ఆహార పదార్థాలు, పానీయాలు కూడా తయారు చేస్తారు. వీటిలో మామిడి షేక్ సర్వసాధారణం.. పిల్లల నుండి పెద్దల వరకు అందరూ దీన్ని తాగడానికి ఇష్టపడతారు. పాలు, పండిన మామిడి పండ్లతో తయారు చేసిన మామిడి షేక్ వేసవిలో శరీరానికి ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది.మామిడిపండులో ఫోలేట్, పొటాషియం, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు ఎ, సి, ఇ, కె మరియు బి6 వంటి పోషకాలు ఉన్నాయి.. ఇవి శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి.. ఉదాహరణకు విటమిన్ ఎ కళ్ళకు చాలా మేలు చేస్తుంది. అటువంటి పరిస్థితిలో, వేసవిలో మామిడి షేక్ తాగడం వల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు..అయితే.. మామిడి షేక్ వల్ల కలిగే ప్రయోజనాలు.. నష్టాలు ఏమిటి? అలాగే, ఏ వ్యక్తులు దీన్ని తాగకూడదు. నిపుణులు ఏం చెబుతున్నారు..? ఈ విషయాలను



తెలుసుకుందాం.

**మామిడికాయ షేక్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు..**

ఢిల్లీలోని శ్రీ బాలాజీ యాక్షన్ మెడికల్ ఇన్స్టిట్యూట్ చీఫ్ డైటీషియన్ ప్రియా పాలివాల్ మాట్లాడుతూ.. వేసవిలో మామిడి షేక్ తాగడం చాలా రుచికరంగా, చల్లగా ఉంటుందని చెప్పారు. అయితే దీనిని తాగడం వల్ల ప్రయోజనాలు %-% అప్రయోజనాలు రెండూ ఉన్నాయని అన్నారు. మామిడిలో విటమిన్ ఎ, సి, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి.. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. పాలతో కలిపి చేసిన ఈ మ్యాంగో షేక్ మంచి శక్తి వనరుగా మారుతుంది.. ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది.. వేడిలో అలసటను తగ్గిస్తుంది.

**మామిడికాయ షేక్ ఎవరు తాగకూడదు?**

మామిడి షేక్‌ను పరిమిత పరిమాణంలో తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు దీనికి దూరంగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. దీనితో పాటు, బరువు తగ్గాలనుకునే వారు మామిడి షేక్‌ను తక్కువ మొత్తంలో తాగాలి.. ఎందుకంటే ఇందులో అధిక కేలరీలు ఉంటాయి. చాలా సార్లు ప్రజలు దీనికి ఎక్కువ చక్కెర కలుపుతారు.. దీంతో ఇది మరింత హానికరం చేస్తుంది. గ్యాస్, అసిడిటీ లేదా కాలేయ సంబంధిత సమస్యలు ఉన్నవారు కూడా మ్యాంగో షేక్‌ను

**నిపుణుల సలహా ఏంటంటే..**

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రోజుకు ఒకసారి చిన్న గ్లాసులో పరిమిత చక్కెరతో మామిడి షేక్ తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది.. కానీ పెద్ద పరిమాణంలో తీసుకోవడం వల్ల బరువు పెరగవచ్చు.. రక్తంలో చక్కెర స్థాయిలు మరింత దిగజారిపోవచ్చు. కాబట్టి, మీరు వేసవిలో ఖచ్చితంగా మామిడి షేక్ తాగాలి.. కానీ మీ శరీర అవసరానికి అనుగుణంగా సమతుల్య పరిమాణంలో మాత్రమే త్రాగాలన్న విషయాన్ని మరువొద్దు.. మీకు ఏదైనా ఆరోగ్య సంబంధిత సమస్యలు ఉంటే, వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే తీసుకోండి.

# ప్రతి రోజు పచ్చి బీట్‌రూట్ తింటే..!





**బ్యూటీ సీక్రెట్ అంటే చాలా మందికి ముఖానికి వేసే క్రీములు, మాస్కులు గుర్తుకు వస్తాయి. కానీ అందం శాశ్వతంగా మెరవాలంటే శరీరాన్ని లోపల నుంచి ఆరోగ్యంగా ఉంచడం తప్పనిసరి. అలాంటి సహజ ఆహారాల్లో బీట్‌రూట్‌కు ప్రాధాన్యం చాలా ఎక్కువ. బీట్‌రూట్ ఆరోగ్య ప్రయోజనాలు అందరికీ తెలిసిందే కానీ దీనిని రోజూ తీసుకోవడం వల్ల చర్మానికి కలిగే లాభాల గురించి చాలా మందికి పూర్తిగా తెలియదు. ఇందులో నీటి శాతం, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటం వల్ల చర్మాన్ని తేమగా, మృదువుగా ఉంచడంతో పాటు ప్రకాశవంతంగా కనిపించేలా చేస్తుంది.**




బీట్‌రూట్‌లో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరానికి తేమను అందించడంలో సహాయకారిగా పనిచేస్తుంది. చర్మంలో తేమ తగ్గిపోయినప్పుడు అది పొడిగా మారి, ముడతలు ఏర్పడే అవకాశం ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో బీట్‌రూట్‌ను తీసుకోవడం ద్వారా సహజమైన తేమను చర్మానికి అందించవచ్చు. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతూ.. ప్రకాశవంతంగా మెరిపించేలా చేస్తుంది.

బీట్‌రూట్‌లో సహజంగా ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంపై వచ్చే చర్మ దద్దుర్లు, ఎరుపుదనం, వాపు వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. చర్మానికి మృదుత్వాన్ని ఇవ్వడమే కాకుండా చర్మం ప్రశాంతంగా కనిపించేలా చేస్తుంది. అలెర్జీకి గురయ్యే సెన్సిటివ్ స్కిన్ ఉన్నవారు దీనిని ఆహారంగా చేర్చితే మంచి ఉపశమనం పొందవచ్చు.

చర్మానికి కావలసిన కొల్లాజెన్ అనే ప్రొటీన్ శరీరంలో తగ్గిపోయినప్పుడు, ముడతలు, నిగారింపు లోపాలు వస్తాయి. బీట్‌రూట్‌లో ఉన్న విటమిన్ సి, విటమిన్ ఇ వంటి పోషకాలు కొల్లాజెన్‌ను సహజంగా ఉత్పత్తి చేసేలా చేస్తాయి. ఇది చర్మాన్ని నిగారింపుగా, దృఢంగా ఉంచడంలో తోడ్పడుతుంది. వయస్సు పెరిగినప్పటికీ చర్మం యవ్వనంగా కనిపించాలంటే కొల్లాజెన్ స్థాయి సమతుల్యంగా ఉండటం అవసరం.

బీట్‌రూట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను నివారించి, చర్మాన్ని బయటి కాలుష్యం నుండి రక్షిస్తాయి. ఫలితంగా చర్మంపై ముడతలు లేదా వృద్ధాప్య లక్షణాలు వేగంగా కనిపించే అవకాశం తగ్గిపోతుంది. రోజూ బీట్‌రూట్ తీసుకుంటే చర్మం ఆరోగ్యంగా ప్రకాశవంతంగా ఉంటుంది.



మన శరీరంలో రోజూ అనేక రసాయనాలు, మలినాలు పేరుకుంటాయి. వీటిని బయటకు పంపించే గుణం బీట్‌రూట్‌లో ఉంటుంది. ఇది సహజ డిటాక్సిఫికేషన్ ఏజెంట్‌లా పనిచేస్తూ కాలేయాన్ని శుభ్రపరచుతుంది. ఈ చర్యల వల్ల శరీరం లోపల శుభ్రంగా ఉండటం వల్ల చర్మం పైకి మెరుస్తుంది. అంతర్గత ఆరోగ్యం మెరుగైతే అది బయటకు ప్రతిఫలించి చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా కనిపిస్తుంది.

చర్మానికి ప్రకాశం రావాలంటే హార్మోన్లు సమతుల్యంలో ఉండాలి రక్తప్రసరణ బాగా జరగాలి. బీట్‌రూట్ ఈ రెండింటికీ సహాయపడుతుంది. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంతో పాటు శరీరానికి అవసరమైన ఐరన్‌ను అందిస్తూ గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. ఫలితంగా చర్మానికి తగినంత ఆక్సిజన్ చేరి సహజంగా ప్రకాశవంతంగా తయారవుతుంది.

ఇలా బీట్‌రూట్‌ను రోజూ ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు అందం కూడా మెరుస్తుంది. ఇది చర్మానికి అవసరమైన పోషకాలన్నింటినీ అందిస్తూ సహజంగా చర్మాన్ని మెరిసేలా ఉంచుతుంది. మార్కెట్‌లో దొరికే క్రీములు, మాస్కులతో కాదు.. ఇలా ఆహారంతో అందం పొందడమే నిజమైన బ్యూటీ టిప్.

### లైసెన్స్ లేకపోయినా

# రోడ్లపై రయ్..రయ్..!

ఆంపియర్ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన బ్రాండ్ గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ భారతదేశంలో రియో 80 ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. ఈ తక్కువ-స్పీడ్ ఈ-స్కూటర్ బ్రాండ్‌కు సంబంధించి ప్రస్తుత ఫ్లాగ్‌పై రియోను అప్‌డేట్ చేస్తుంది.

ఈ స్కూటర్ గరిష్టంగా 25 కి.మీ/గం వేగాన్ని చేరుకుంటుంది. రియో 80 ఎక్స్-షోరూమ్ ధర రూ. 59,900 వద్ద ప్రవేశ పెట్టా. ఈ స్కూటర్ కొనుగోలుకు ఇప్పటికే బుకింగ్స్ ఓపెన్ అయ్యారు. ఈ స్కూటర్ డెలివరీలు ఈ నెలలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

రియో 80 ఒకసారి ఛార్జ్ చేస్తే 80 కిలో మీటర్ల రేంజ్ ని అందిస్తుంది. ఈ స్కూటర్ ఎల్‌ఎఫ్‌పీ బ్యాటరీతో వస్తుంది. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్‌లో అనేక అధునాతన ఫీచర్లు



అందుబాటులో ఉన్నాయి. కలర్ ఎల్‌సీడీ క్లస్టర్, కీలెస్ స్టార్ట్, అల్లాయ్ వీల్స్ ఆకట్టుకుంటాయి. ఆంపియర్ రియో 80లో ఫ్రంట్ డిస్క్ బ్రేక్‌లతో వస్తుంది. అలాగే ఈ-స్కూటర్ నాలుగు రంగులలో లభిస్తుంది. నలుపు, ఎరుపు, నీలం, తెలుపు. రియో 80 తక్కువ వేగవంతమైన ఈ-స్కూటర్ కాబట్టి దీన్ని నడపడానికి మీకు లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ అవసరం లేదు.

ఆంపియర్ రియో 80 స్కూటర్ ఆవిష్కరణ గురించి గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ,సీఈఓ కె. విజయ కుమార్ మాట్లాడుతూ ఆంపియర్‌లో హార్ గల్లీ ఎలక్ట్రిక్‌ని ప్రారంభించాలనే దార్శనికతతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. సరికొత్త ఆంపియర్ రియో 80ని ప్రారంభించడంతో భారతదేశంలోని కస్టమర్లకు ఎలక్ట్రిక్ మొబిలిటీని మరింత అందుబాటులోకి తెస్తున్నామని వివరించారు. ప్రతి రైడర్, వారి బడ్జెట్ లేదా అవసరంతో సంబంధం లేకుండా ఆంపియర్ నుంచి సురక్షితమైన, నమ్మదగిన, స్మార్ట్ ఎలక్ట్రిక్ మొబిలిటీ ఎంపికను అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు వివరించారు.

# గూగుల్‌లో మళ్లీ లేఆఫ్‌లు..

## ఆండ్రాయిడ్, పిక్సెల్‌లో వందల ఉద్యోగాల కోత



టెక్ దిగ్గజం గూగుల్ మరోమారు లేఆఫ్‌ల ప్రక్రియ చేపట్టింది. తమ ప్లాట్‌ఫామ్, డివైజ్ యూనిట్లలో పనిచేసే వందల మంది ఉద్యోగులను తొలగించింది. ఆండ్రాయిడ్ సాఫ్ట్‌వేర్, పిక్సెల్ ఫోన్లు, క్రోమ్ బ్రౌజర్లలో పనిచేసే ఉద్యోగులపై ఈ వేటు పడినట్లు తెలుస్తోంది. ఈమేరకు కంపెనీకి చెందిన విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ 'ది ఇన్ఫర్మేషన్' అనే మీడియా సంస్థ కథనం వెల్లడించింది. అయితే కచ్చితంగా ఎంతమందిని తొలగించారన్న విషయంపై మాత్రం స్పష్టత లేదు.

కాగా.. కంపెనీ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా గత రెండేళ్లలో గూగుల్ అనేక మందిని విధుల నుంచి తప్పించింది. గతేడాది డిసెంబరులో మేనేజర్, డైరెక్టర్లు, వైస్ ప్రెసిడెంట్ హోదాల్లో పనిచేస్తున్న వారిలో 10 శాతం మందికి లేఆఫ్‌లు ప్రకటించింది. ఇక, ఈ ఏడాది ఫిబ్రవరిలో హెచ్‌ఆర్ విభాగం, క్లౌడ్ ఆర్గనైజేషన్‌లో కొంతమందిని తొలగించింది. ఖర్చు తగ్గింపులో భాగంగా కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది.


భారత్‌లో మరింతగా ఐఫోన్ల తయారీ

గూగుల్‌లో 20 శాతం మంది మరింత సమర్థంగా పనిచేయాలని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ 2022లో వెల్లడించారు. ఆ మరుసటి ఏడాదే 12 వేల మంది ఉద్యోగులను గూగుల్ తొలగించింది. ఓపెన్‌ఏఐ వంటి సంస్థలు సెర్చింజిన్‌ను తీసుకొస్తుండడంతో గూగుల్‌కు గట్టిపోటీ తప్పదని విశ్లేషకులు భావిస్తున్న వేళ ఈ తొలగింపులు చేపట్టడం గమనార్హం. ఇక, అమెరికాలో విదేశీ నిపుణులపై ట్రంప్ కఠిన నిబంధనలు అమలు చేస్తున్న సమయంలో ఈ లేఆఫ్ వార్తలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అటు మరో టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ కూడా మే నెలలో మరోసారి ఉద్యోగాల కోతలు చేపట్టనున్నట్లు కథనాలు వస్తున్నాయి.

నినాదం మార్కెట్

### భారీ లాభాలతో

# ముగిసిన మార్కెట్లు



వారాంతంలో దేశీయ స్టాక్ మార్కెట్లు బుల్ ర్యాలీని చవిచూశాయి. ఉదయం గ్యాప్ అప్ ఓపెన్ అయిన మార్కెట్లు తన దూకుడును కొనసాగించాయి. నిఫ్టీ 50 స్టాక్ లలో 47 స్టాక్స్ లాభాల్లో ముగియడం విశేషం. దేశీయ స్టాక్‌మార్కెట్లు వారాంతాన్ని(శుక్రవారం) భారీ లాభాలతో ముగించాయి. ఈ ఉదయం గ్యాప్ అప్ ఓపెన్ అయిన మార్కెట్లు మార్నింగ్ సెషన్ అంతా లాభాల బాటలోనే పయనించాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కొంతమేర తగ్గినప్పటికీ మళ్లీ పుంజుకుని భారీ లాభాలతో మార్కెట్లు ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా మినహా చాలా దేశాలపై వాణిజ్య సుంకాలకు 90 రోజుల విరామం ప్రకటించిన తరువాత మిశ్రమ ఆసియా ధోరణుల మధ్య భారత ఈక్విటీ మార్కెట్లు భారీ ర్యాలీని చవి చూడటం విశేషం.

# ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి పసడి ధరలు..

దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు ఈరోజు (ఏప్రిల్ 11న) కూడా పుంజుకున్నాయి. పెరుగుతున్న ప్రపంచ వాణిజ్య యుద్ధ ఉద్రిక్తతల మధ్య కొనుగోళ్లు భారీగా పెరిగాయి. మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్‌లో జూన్ 5న జరిగిన బంగారం ఇండెక్స్ ఈరోజు 10 గ్రాములకు రూ. 92,463 వద్ద ప్రారంభమైంది. ఇది మునుపటి ముగింపు రూ. 92,033 నుంచి రూ. 430 పెరిగింది. చివరికి ఇది 977 లేదా 1.06 శాతం లాభంతో రూ. 93,010 వద్ద ట్రేడవుతోంది. ఆ క్రమంలోనే ఇది రూ. 93,736 వద్ద ఆల్ టైమ్ గరిష్ట స్థాయిని చేరుకుంది.

గత ముగింపు కంటే

అదేవిధంగా మే 5, 2025న వెండి ఫ్యూచర్స్ కూడా ఈరోజు లాభల్లో కొనసాగింది. MCXలో ఈ ఒప్పందం కిలోకు రూ. 92,000 వద్ద మొదలై, ఇది గత ముగింపు రూ. 91,595 నుంచి రూ. 405 లాభపడింది. ఇది మునుపటి ముగింపు కంటే రూ. 703 లేదా 0.77 శాతం లాభం పొందడం విశేషం. ఈ క్రమంలో ఇది రూ. 92,000 కనిష్ట స్థాయిని, రూ. 92,588 గరిష్ట స్థాయిని తాకింది.



అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర

మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో COMEXబంగారం ధర ట్రాయ్ ఔన్సుకు దాదాపు $%3,2-7.2 వద్ద ట్రేడవుతోంది. బంగారం ఫ్యూచర్లు ఔన్సుకు $3,200 మార్కును దాటడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఉదయం 10:45 గంటలకు స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు దాదాపు $3,195.83గా ఉంది.

ప్రధాన నగరాల్లో ...

ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 95,550కు చేరుకోగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 87,600గా ఉంది.

ఇక ముంబైలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 95,400 స్థాయిలో ఉండగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 87,450గా కలదు.

హైదరాబాద్, విజయవాడలో కూడా 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 95,400 స్థాయిలో ఉండగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 87,450గా కలదు.

వెండి ధరలు

దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 97,100గా ఉంది.

హైదరాబాద్, విజయవాడలో కూడా కేజీ వెండి ధర రూ. 1,08,000గా ఉంది.

# విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు

- సామాజిక అసమానతనలు తొలగించడమే పూలే ఆశయం
- ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలి
- మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ఏప్రిల్ 11(నినాదం):** చదువు తోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య మ ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. గతంలో వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని అన్నారు. 1827 లో మహిళలను సమానంగా చూడటం అనే ఆలోచన కూడా చాలా కష్టమని, అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని కలెక్టర్ అన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి బా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని,ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు మంచి విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని,ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల ఏర్పాటు,బీసీ స్టడీ సర్కిల్, ఎస్సి స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉచిత శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఒక రాత్రిలో అనూహ్యమైన మార్పులు రానప్పటికి ప్రభుత్వ విద్యా వ్యవస్థలో నిదానంగా స్పష్టమైన మార్పు కనిపిస్తుందని,మెరుగైన విద్యాబోధన అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. మహనీయుల జయంతి ఉత్సవాలలో వచ్చిన వక్తలు అడిగిన వివిధ అంశాలను అధికారులు సంపూర్ణంగా వివరించాలని,మహనీయుల ఆశయాల సాధన కోసం, సమాజంలోని వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను చివరి అర్హుల వరకు అందే విధంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జే.రంగా రెడ్డి,కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు ప్రకాశ్,జిల్లా టి.ఎన్.జి.ఓ అధ్యక్షులు బొంకూరి శంకర్,బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎన్.శంకర్,వివిధ ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు,ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంతో సహా వివిధ మండల కేంద్రాలలో శుక్రవారం జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాలి సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు జ్యోతిబాపూలే విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కౌటాలలో మాలి సంఘం నాయకులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంతరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిమ్న వర్గాల కోసం వారి జీవితాలనే త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే కాబట్టి పూలే దంపతులిద్దరికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇచ్చి వారిని గౌరవించాలని కోరారు. అలాగే మాలి కులస్తులకు ఎస్టి హోదాను వెంటనే కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం రాష్ట్ర ఉప అధ్యక్షులు ఆదే నందేవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి నీకాడే గంగారం,మండల అధ్యక్షులు సెండే నాందేవ్, నీకోడె బాపూరావు, కుంచాల విజయ్, నీకోడే హనుమంతు,ఆదే బాపూరావు, మోర్లే రాము, సెండే ముక్తేశ్వర్, ఆదే చందు, మోర్లే పాండురంగ్, వశకే మొండి, లెండుగురే శంకర్, మోర్లే వేణు, సెండే శ్రీను,రాజు, అంజన్న, తదితరులు పాల్గొన్నారు.

## పూలే ఆశయాలు కొనసాగిద్దాం



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** పూలే ఆశయాలు కొనసాగిద్దామని బీఆర్ఎస్ నస్పూర్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య పేర్కొన్నారు. శుక్రవారం నస్పూర్ లోని బీఆర్ఎస్ కార్యాలయంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. పూల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వంగ తిరుపతి, నాయకులు గరిసే రామస్వామి, ఎర్రన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో ఘనంగా మహనీయుల జయంతి



**మంథని టౌన్ ఏప్రిల్ 11 (నినాదంన్యూస్) :** మంథని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య అధ్యక్షతన ఐక్యూఏసి, ఎన్.ఎస్.ఎస్, చరిత్ర, సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ సిహెచ్. పరిశయ్య మాట్లాడుతూ భారతీయ సామాజిక సంస్కరణకు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఈ ముగ్గురు మహానుభావులు చేసిన ఎనలేని కృషిని కొనియాడారు. ఈ ఉత్సవాలలో భాగంగా విద్యార్థిని ,విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్, రంగోలి పోటీలను నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వివిధ పోటీలలో పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారా యణ, చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, కృష్ణ, ఫర్జానా, మానస, రజిత, సహజ, బోధనేతర సిబ్బంది సుధా కర్, అశోక్, శ్రీనివాస్,రాజు,సురేష్,విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## పూలే జీవితం స్ఫూర్తిదాయకం



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** మహాత్మ జ్యోతి రావుపూలే జీవితం స్ఫూర్తిదాయకమని, మహనీయుల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఆర్కె-7 గని గ్రూపు ఏజెంట్ రాజేందర్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కె-7 గనిలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేసి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, ఆయన ఆశయాలను కొనసాగిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు కొట్టే కిషన్ రావు, గని రక్షణ అధికారి సంతోష్ రావు, ఫిట్ ఇంజనీర్ ప్రవీణ్, పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, ఏప్రిల్11 (నినాదం న్యూస్) :** మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు శుక్ర వారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని అంబే ద్కర్ చౌరస్తా వద్ద కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తొలుత జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఈ ప్రపంచంలోనే లేదా ఈ భూమి మీద మొ ట్టమొదటి సామాజిక విప్లవకారుడు బుద్ధుడు అ దేవిధంగా ఆధునిక భారతదేశ చరిత్రలోనే మొట్ట మొదటి సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతి రావు పూలే అన్నారు. ఈ ఆధునిక సమాజంలో పీడిత, వెనుకబడిన, బడుగు బలహీన వర్గాల అ భ్యున్నతికి కృషిచేసిన చిరస్మరణీయుడు జ్యోతి రావు పూలే అని పేర్కొన్నారు. సమాజంలో మహి ళల పట్ల వివక్ష,అంటరానితనం,సాంఘిక దురా చారాలకు కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని కొనియాడారు. ప్రతి ఒక్కరు మహనీయుల అడు గుజాడల్లో వారి ఆలోచనలతో సమాజ శ్రేయస్సుకై పాటుపడాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వుస్తే%శీ% శ్రీనివాస్, లచ్చన్న, మంథని రమేష్, మంద శ్రీనివాస్ గౌడ్,పొన్నం తిరుపతి గౌడ్, పోడేటి వెంక టేశం గౌడ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, వీరగోని అంజ య్య గౌడ్, వేముల శ్రీకాంత్ గౌడ్, తో పాటు తది తరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల కోసం ఆలోచన చేసింది పూలే

- ప్రజాపాలన అంటూ మహనీయుల మాసంలో పోలీస్ యాక్ట్‌లా
- మహనీయుల ఆలోచన విధానం అర్థమయ్యే వరకు మా పోరాటం
- దీక్షాపరులు గ్రామగ్రామాల మహనీయుల చరిత్రను చాటి చెప్పాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని ఏప్రిల్ 11( నినాదం న్యూస్):** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆనాడు జీవితాలు, ప్రాణాలు త్యాగం చేసిన మహనీయుల చరిత్రను తెలుసుకోకపోతే చరిత్ర సృష్టించలేమనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం సామాజిక సాంఘీక విప్లవకారుడు జ్యోతీరావు పూలే జయంతి సందర్భంగా మంథని పట్టణంలో పూలే విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మహనీయుల దీక్షను స్థానిక నాయకులతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల చరిత్రను ఇంకా తెలుసుకోవడంతో పాటు సమాజానికి కూడా తెలియజేసేలా మహనీయుల స్ఫూర్తి దీక్షను తీసుకున్నానన్నారు. మహనీయుల స్ఫూర్తి దీక్షను ఈ నెల 14న అంబేద్కర్ జయంతి వరకు కొనసాగి స్తామని, ఈ దీక్ష సందర్భంగా ప్రత్యేక డ్రెస్ కోడ్‌లోనే ఉంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. గత ఏడాది 15మందితో ప్రారంభమైన దీక్ష ఈసారి రెట్టింపు స్థాయిలో దీక్షాపరులు దీక్ష చేపట్టారని, వచ్చే ఏడాదికి మరింతగా పెరుగుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అట్టడుగు వర్గాల కోసం పూలే తన కుటుంబాన్ని త్యాగం చేస్తే డాక్టర్ బీఆర్. అంబేద్కర్ తన కుమారుడు చనిపోయాడని తెలిసినా సమాజం కోసం వాదించాడని, అలాంటి మహనీయుల త్యాగాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, చాకలి ఐలమ్మ, కోమురం బీం, జగ్జీవన్‌రాం లాంటి మహనీయుల చరిత్రను తెలుసుకుని చర్చించుకోకపోతే మంథని నియోజకవర్గంలో ఇంకా పందులు కూడా ఉండలేని గుడిసెల్లో పేదలు ఉంటున్నారంటే అందుకు కారణం ఇక్కడి పాలకులేనని, తనలాంటి వారు బంగ్లాల్లో ఉన్నా ఇంకా 99శాతం పేదలు పూరిగుడిసెల్లోనే ఉండటానికి వారే కారణమని ఆయన అన్నారు. ఆనాడు తెలంగాణ కోసం కేసీఆర్ పోరాటం మొదలు పెట్టి రాష్ట్రాన్ని ఎలా సాధించుకున్నారో అదే తరహాలో నియోజకవర్గంలో చరిత్రను సృష్టించే చరిత్రకారులు తయారు కావాలన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాల్సి ఉండగా ఉత్సవాలను జరుపుకోకుండా అణిచివేసేలా ప్రయత్నాలు చేస్తోందన్నారు. మహనీయుల మాసంలో ఉత్సవాలు జరుపుకోకుండా పోలీస్ యాక్ట్ పెట్టడం ప్రజాస్వామ్యానికే చీకటి అని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలం గాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి పరిస్థితులు ఉండేవో అవే పరిస్థితులు మళ్లీ వచ్చాయని, ఆంక్షలతో పరిపాలన చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, మంథనిలో స్థానిక ఎమ్మెల్యే దోపిడి పాలన చేస్తున్నారని ఆయ న మండిపడ్డారు. సంవిదాన్ బచావ్ అంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ మంథనిలో జరుగుతున్న తీరుపై స్పందించాలని, ఇక్కడ సంవిదాన్ ద్వంసం అయిందనే విషయాన్ని గ్రహించాల న్నారు. మహనీయుల దీక్ష స్వీకరించిన దీక్షాపరులు గ్రామగ్రామాన వెళ్లి మహనీయుల ఆశయాలు, ఆలోచన విధానాలపై ప్రజల్లో అవగా హన పెంచాలని, డ్రెస్ కోడ్‌తో గడపగడపకు వెళ్లి మహనీయుల చరిత్రను చాటి చెప్పాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన బీజేపీ శ్రేణులు



**గోదావరిఖని ఏప్రిల్ 11 (నినాదం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు వారం రోజులపాటు రామగుండం నియోజకవర్గంలో పలు కార్యక్రమాలని బిజేపి పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా ఈరోజు గోదావరిఖని జనగామ మండలం లో జయం కాలనీ తారక రామ్ నగర్ లో జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి అంగన్వాడి సెంటర్ ను సందర్శించారు. కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు స్థానిక అంగన్వాడి సెంటర్లను ఈరోజు బిజేపి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మాట్లాడుతూ..... "కేంద్ర ప్రభుత్వం సపోషణ్ అభియాన్, పోషణ్ యాప్, ఇ-అంగన్వాడి మాడ్యూల్ వంటి పథకాల ద్వారా అంగన్వాడి సేవలలో పారదర్శకత మరియు సమర్థతను పెంచుతోంది అన్నారు. పిల్లల ఆరోగ్యం, గర్భిణీ స్త్రీల పోషణ, మరియు శిశు సంరక్షణకు అంగ న్వాడి కేంద్రాలు కీలకం" అని పేర్కొన్నారు. అంగన్వాడి టీచర్లతో, కార్యకర్తలతో ఆమె మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న ఫండ్లు, పోషకాహార కిట్లు, డిజిటల్ మానిటరింగ్ వంటి అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో బండారి శ్యాం ,మచ్చ విశ్వాస్, అంకరీ భరత్, రాధండీ శ్రీనాథ్, గుండెబోయిన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** నస్పూర్ లోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల స్పెషల్ ఆఫీసర్ మౌనిక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ 40, బైపిసి-40 సీట్లు ఉన్నాయని పదో తరగతి పూర్తి చేసిన మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు కళాశాలలో సంప్రదించాలని కోరారు.

## కొడుకును హతమార్చిన తల్లి



**మంథని ఏప్రిల్ 11( నినాదం న్యూస్):** మద్యం మత్తులో తల్లిపై అత్యా చార యత్నానికి పాల్పడిన తల్లి కొడుకుని హతమార్చిన సంఘ టన పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముత్తారం గ్రామానికి చెందిన నరేష్(33) అనే వ్యక్తి కొంత కాలంగా మద్యానికి బానిస కావడంతో తన భార్య విడాకులు ఇచ్చింది. దీంతో మరింత మనస్తాపనికి చెందిన నరేష్ తల్లితండ్రులు లక్ష్మి, రాజయ్యలను మద్యానికి డబ్బులు కావాలని వారిని కోడుతూ హసించేవాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి తన తలి లక్ష్మి పై మద్యం మత్తులో ఆత్యచారానికి ప్రయత్నిం చగా పక్కనే ఉన్న రోకలి బండతో మహేష్ పై దాడి చేయగా తీవ్రం గా గాయపడిన నరేష్ ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా నరేష్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి తండ్రి రాజ య్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మంథని సిఐ రాజు తెలిపాడు.

## ఢిల్లీ పార్లమెంట్ మార్చిలో పాల్గొన్న ఏఐఎఫ్‌బీ నేతలు సురేందర్ సన్నీ

- ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసన

**పెద్దపల్లి, ఏప్రిల్11 (నినాదం):** బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ చేపట్టిన ఛలో ఢిల్లీ పార్లమెంట్ మార్చిలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి బొంకూరి సురేందర్ సన్ని పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొంకూరి సురేందర్ మాట్లాడుతూ,బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ధనికులు మరింత ధనికులుగా,పేదలు మరింత పేదలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్య, వైద్య,ఉపాధి రంగాల్లో అవకాశాలు లేక యువత వలసలు వెళ్తున్నారని,అధిక ధరలు,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఏఐఎఫ్‌బీ పార్టీ ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ మార్చి లో ఏఐఎఫ్‌బీ తెలంగాణ ప్రధాన కార్యదర్శి బండ సురేందర్‌తో పాటు కళ్లేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం




**చెన్నూర్ ఏప్రిల్ 11 ( నినాదం న్యూస్) :** ఇంట్లో తయారు చేసుకునే పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణమైన ఆరోగ్యం పొందవచ్చునని ఐ సి డి ఎస్ సూపర్వైజర్ కవిత పేర్కొన్నారు. జైపూర్ మండల పరిధిలోని టేకుమట్ల ,రసూల్ పల్లి గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలలో శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు.స్థానికంగా లభించే ఆహార పదార్థాలు, చిరుధాన్యాలు ఉపయోగించి అనుబంధ ఆహార వంటకాలను తయారు చేయడం పై ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా పిల్లలకు అక్షరాభ్యాసం, గర్భిణీలకు సీమంతం కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కవిత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ,బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత రాకుండా ఉండాలంటే తాజా కూరగాయలు ,పండ్లు ఆకుకూరలు, చిరుధాన్యాలు, పాలు సమృద్ధిగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ,గర్భిణీలు బాలింతలు, పిల్లల తల్లి తండ్రులు, పాల్గొన్నారు.

## ఆదమరిస్తే ఆసుపత్రికే ..

**నస్పూర్, ఏప్రిల్ 11(నినాదం న్యూస్):** మంచిర్యాల కార్పొరేషన్ లోని నస్పూర్ వార్డు పరిధిలోని సుందరయ్య కాలనీలో సీసీ రోడ్డు అంచు ప్రమాదక రంగా దర్శనమిస్తుంది. గతంలో సీసీ రోడ్డు వేసిన నప్పుడు సైడ్ బర్మ్ సరిగా వేయకపోవడంతో ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. నిత్యం ఈ మార్గంలో వాహనాల రాకపోకలు సాగిస్తుంటాయి. వాహనదారులు అప్రమత్తంగా లేకపోయినా, ఎదురెదురుగా వాహనాలు వచ్చినా అదుపుతప్పి పక్కన పడే ప్రమాదం ఉంది. నస్పూర్ మున్సిపాలిటీగా ఉన్నప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని స్థానికులు వాపోయారు. ప్రస్తుతం మంచిర్యాల కార్పొరేషన్ లో మున్సిపాలిటీ కలవడంతో ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.



## బీజేపీ చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మొద్దు : కాంగ్రెస్ నాయకులు



**చెన్నూర్ ఏప్రిల్ 11 ( నినాదం న్యూస్) :** రేషన్ పంపిణీలో కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని బిజెపి నాయకుల అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా ఉగాది రోజు ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు శుక్రవారం వేలాల స్థానిక కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని ఓర్వ లేక బిజెపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, అబద్ధాలతో మభ్యపెడుతున్నారని మండిపడ్డారు.రేషన్ షాపుల వెంబడి, పిచ్చోళ్ళ మాదిరిగా గల్లి గల్లి తిరుగుతూ బిజెపి శ్రేణులు అబద్ధపు ప్రచారాలను ఖండిస్తున్నామన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా నెరవేస్తూ, రేవంత్ సర్కార్ చేసే అభివృద్ధిని ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

# ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

- రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, సీతక్క
- మెగా జాబ్ మేళాను ప్రారంభించిన మంత్రులు
- భారీగా తరలివచ్చిన నిరుద్యోగులు



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్) :** ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. వరంగల్ (తూర్పు)నియోజక వర్గ పరిధిలోని ఏంకే నాయుడు కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను సహచర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రులు, కలెక్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాను ఉద్దేశించి మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ 65కి పైగా వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలన్నారు. వరంగల్ జిల్లా లో ప్రాధాన్య క్రమంలో నియోజక వర్గాల వారీగా జాబ్ మేళాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మంత్రి వర్యులు ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తం గా 14 వేల అంగన్వాడీ ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్ పోశాల పద్మ కావేటి కవిత బైర బోయిన ఉమా బాల్నే సురేష్ బసవరాజు కుమారస్వామి ఫుర్కాన్ బల్దియా అదనపు కమిషనర్ జోనా జడ్ పి సి ఈ ఓ రామ్ రెడ్డి డి ఆర్ డి ఏ కౌసల్య సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి రాజేశ్వర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.








# విద్యతోనే సమాజంలో గుర్తింపు వస్తుందన్న జ్యోతిబా పూలే

- మహిళల చదువుతోనే సమాజం అభివృద్ధి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

**నల్లగొండ బ్యూరో, నినాదం :** సమాజంలో విద్యకి చాలా ప్రాధాన్యత లభిస్తుందని ఆనాడే జ్యోతిబా పూలే గుర్తించారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన మహాత్మా జ్యోతిబా పూలే 199 వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో విద్య వలన ప్రాధాన్యత,గుర్తింపు లభిస్తుందని గుర్తించిన మొదటి వ్యక్తి పూలే అన్నారు.నాటి కాలంలో అస్పృశ్యత,లింగ వివక్షత ఉండేదని,వాటిని నిర్మూలించేందుకు, వితంతువులకి పునర్వివాహం చేసేందుకు జ్యోతిబా పూలే ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు.మహిళ సాధికారత లభిస్తే వారు సమాజానికి ఆలంబనగా నిలుస్తారని నమ్మి మహిళలు చదువుకుంటేనే సమాజం బాగు పడుతుందనీ గుర్తించినట్లు చెప్పారు.జ్యోతి బాపూలే సోదరికి,భార్య సావిత్రి బాపూలేకి చదువు చెప్పి మొదటి మహిళల ఉపాధ్యాయురాలుని తయారు చేయటంతో మొదటి అడుగు వేశారని వారిని ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలు అంతరిక్ష యాత్రలు చేసే స్థాయికి ఎదిగినారని తెలిపారు.జ్యోతిబా పూలే ఆశయాలు అమలులో భాగంగా నేడు కార్పొరేట్ పాఠశాలలకి దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత అర్హతలున్న ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను బోధిస్తున్నామని, ఉచితంగా యూనిఫారం, పుస్తకాలు,నోట్ బుక్స్ నాణ్యమైన భోజనం,ఆర్ ఓ త్రాగునీరు అందిస్తున్నట్లు చెప్పారు.జిల్లాలో 13 ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ ని ఉపయోగించి చదువు చెప్పటం జరుగుతుందన్నారు. ఉన్నత పాఠశాలలో డిజిటల్ బోర్డులు ద్వారా బోధనాభ్యాసం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో చదువు రాని విద్యార్థులు ఉండకూడదని, మనమందరం సమీప విద్యార్థులను ఎలా చదువుతున్నారో అడిగి తెలుసుకోవాలని,మంచిగా చదివే వారికి ఏదైనా బహుమతి ఇచ్చి ప్రోత్సాహించాలని సూచించారు. అనంతరం టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలించేందుకు, మహిళల విద్య ,విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని,అట్టడుగు వర్గాల ప్రజలను ఉన్నత స్థానానికి చేర్చేందుకు జ్యోతిబా పూలే ఎంతగానో కృషి చేసారని వెల్లడించారు.జ్యోతిబా పూలే ఆశయాలు సాధించిన రోజునే మనం వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందన్నారు.తెలంగాణ ప్రభుత్వం బాపూలే అడుగుజాడల్లో నడుస్తూ కులగణన చేసిందని స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాంగ ఫలాలను అందించాలని అన్ని రంగాలలో 42 శాతం అమలు చేసేందుకు అసెంబ్లీలో చట్టం చేసి పార్లమెంట్ కి పంపటం జరిగిందని వెల్లడించారు. అనంతరం బిసి ఉద్యోగుల డైరీని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ,అదనపు కలెక్టర్ పి. రాంబాబు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వి.రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,బిసి అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్,కుల సంఘ పెద్దలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌లో ధాన్యం రాశికి నిప్పు పెట్టుకున్న రైతు

- మద్దతు ధర రాలేదని రైతు కన్నీటి పర్వం

**నల్లగొండ బ్యూరో, నినాదం :** ఎండనక.. వాననక.. ఆరుకాలం కష్టపడి పండించిన ఓ రైతు పంటకు కనీస మద్దతు ధర రావట్లేదని తన ధాన్యం రాశికి నిప్పు పెట్టిన ఘటన శుక్రవారం జిల్లా కేంద్రంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో చోటు చేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యా పేట జిల్లా మునగాల మండలం రేపాల గ్రామానికి చెందిన బత్తుల లింగరాజు అనే రైతు ఐదు ఎకరాలు కౌలుకు తీసుకున్నాడు. అందులో పండించిన పంటను సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కు 70 బస్తాలతో జై శ్రీరామ్ ధాన్యాన్ని తీసుకు వచ్చాడు. దానికి అతి తక్కువ ధర క్వింటాకి సుమారు రూ.1670 పలకడం తో పెట్టిన పెట్టుబడి కూడా రాలేదనే ఆవేదనతో తాను తీసుకొచ్చిన ధాన్యం కుప్పకి నిప్పంటిచి తగలబెట్టాడు. ఈ సందర్భంగా మార్కెట్ లో విలేఖరులు అడిగిన ప్రశ్నలకు రైతు లింగరాజు మాట్లాడుతూ సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో మార్కెట్ అధికారులు,కమిషన్ దారులు,ఖరీదు దారులు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.గత రెండు రోజులుగా అన్నం తినకుండా తన ధాన్యం రాశి వద్దే పడుకున్నానని బోరున విలపించాడు.కనీసం మద్దతు ధర కూడా రానీ ఈ ధాన్యం నాకు వద్దని ధాన్యం తగల పెడదామని భావించి నిప్పంటించినట్లు చెప్పాడు.కాగా ఇట్టి విషయం తెలుసుకున్న మార్కెట్ శాఖ అధికారులు,సిబ్బంది వచ్చి రాశిపై ఉన్న మంటలను ఆర్పి రైతుతో మాట్లాడి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీనితో రైతు కాస్త శాంతించగా మార్కెట్ కి తీసుకొచ్చిన ధాన్యానికి ప్రతి రోజు సుమారు క్వింటాకి రూ.2300 నుండి 2400 వరకు మద్దతు ధర పలుకుతున్నట్లు సమాచారం. ఈరోజు కూడా దాదాపు అంతే ఉండగా రైతు లింగ స్వామి తీసుకొచ్చిన ధాన్యంలో అధిక శాతం పదును, తాలు(మ్యాచర్ )ఉండడంతో అతని జై శ్రీరామ్ ధాన్యా నికి సుమారు రూ.1670 ధర పలికినట్లు తెలిసింది.







NINADAM CINEMA


# మాస్ జాతరతో వస్తోన్న రవితేజ




వరుసగా చిత్రలు ఫెయిల్ అవుతున్నా...గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తూ తన ఎనర్జీని ప్రూవ్ చేస్తూ మాస్ మహారాజా రవితేజ దూసుకెళ్తున్నారు. టైగర్ నాగేశ్వరరావు, ఈగెల్ సినిమాల తర్వాత మిస్టర్ బచ్చన్ సినిమా ద్వారా ప్రేక్షకులను పలకరించిన రవితేజకు ఆశించిన ఫలితం మాత్రం రాలేదు. దీంతో ఎలాగైనా హిట్ కొట్టాలనే పట్టుదలతో మరో మాస్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇందులో భాగంగానే భాను బోగవరపు దర్శకత్వంలో రూపొందుతున్న 'మాస్ జాతర' అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. రవితేజ కెరీర్‌లో ఇది 75వ సినిమా కావడంతో ఫ్యాన్స్‌లో ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.సూర్యదేవర నాగవంశీతో పాటు సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన శ్రీలీల హీరోయిన్‌గా మరోమారు జోడి కట్టింది. ఇద్దరి ఎనర్జీ కలిసితే స్క్రీన్ మీద పండగే అంటున్నారు ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌కి మంచి ఆదరణ ఉంది. ఇకపోతే తాజాగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ సింగిల్ 'టూ మేరా లవర్' ను ఏప్రిల్ 14 న విడుదల చేయబోతున్నట్టు చిత్రబృందం ప్రకటించింది. మాస్ బీట్, రవితేజ శ్రీలీల ఎనర్జీ తో ఈ సాంగ్ సంగీత ప్రియులను ఊపేస్తుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ పాటకు మాస్ ట్యూన్స్ స్పెషలిస్ట్ భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్, పోస్టర్స్ సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. అభిమానులకు ఈ 'మాస్ జాతర' పండుగలా మారనుంది.

# మే 9ననే హరిహరవీరమల్లు విడుదల

**- ర్యూమర్స్‌కు చెక్ పెట్టిన మూవీ మేకర్స్**



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతోన్న సినిమా 'హరిహర వీరమల్లు'. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందుతోంది. తొలిభాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో రిలీజ్ కానుంది. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్‌రావు నిర్మిస్తున్న ఈ చిత్రం మే 9న విడుదల అవుతున్నట్లు- ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. అయితే హరిహర వీరమల్లు విడుదల ఆలస్యం కానున్నట్లు- కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ రూమర్స్‌పై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. మే 9న హరిహర వీరమల్లు సినిమాను విడుదల చేయనున్నట్లు- మేకర్స్ సోషల్ మీడియాలో తెలిపారు. 'రీ రికార్డింగ్, డబ్బింగ్, వీఎఫ్ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మెరుపు వేగంతో పనులు దూసుకుపోతున్నాయి. ఈ వేసవికి అద్భుతమైన సినిమాను ప్రేక్షకులకు అందిస్తాము. మే 9న హరిహర వీరమల్లు బిగ్ స్క్రీన్‌లలో విడుదల అవుతుంది. మునుపెన్నడూ చూడని సినిమాటిక్ అనుభూతికి ప్రేక్షకులు సిద్ధంగా ఉండండి' అని మేకర్స్ ట్వీట్ చేశారు. పవన్‌కు సంబంధించిన ఓ కొత్త పోస్టర్‌ను సైతం రిలీజ్ చేశారు. ఈ పోస్టుతో నెట్టింట రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టారు. హరిహర వీరమల్లు సినిమా రెండు భాగాలుగా రానుంది. స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది.

# కొత్తగా స్కూల్‌కు వెళుతున్నట్లుగా ఉంది

**- దర్శకత్వ బాధ్యతలపై హృతిక్ రోషన్**



హీరోగా విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు స్టార్ హీరో హృతిక్ రోషన్. ఇప్పుడీ హీరో దర్శకుడిగా మారనున్న విషయం తెలిసిందే. 'క్రిష్ 4'కు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా దీనిపై ఓ ఈవెంట్‌లో మాట్లాడుతూ.. ఎంతో భయంగా ఉందన్నారు. నాకు దర్శకత్వంపై మొదటినుంచి ఆసక్తి ఉంది. కానీ, ఇప్పుడు భయపడుతున్నాను. మళ్లీ కొత్తగా స్కూల్‌కు వెళు తున్నట్లు అనిపిస్తుంది. ఎందుకంటే ఇది నాకు పూర్తి భిన్నమైన రంగం. దర్శకుడు అంటే ఎన్నో సవాళ్లు ఉంటాయి. ఎన్నో పరిశోధనలు చేయాలి. భవిష్యత్తులో ఎందుకు దీన్ని ఎంచుకున్నానా అని కూడా అనిపిస్తుంది. ఇలాంటివి ఎన్నో ఎదుర్కోవాలి. అన్నిటికీ సిద్ధపడే దర్శకుడిగా అడుగులు వేస్తున్నా. ఎప్పుడూ మీ ప్రేమను గుర్తుంచుకుంటానని తెలిపారు. ఇక హృతిక్ ఈ సినిమాను ప్రకటించిన నాటినుంచి దీనికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇందులో హృతిక్ త్రిపాత్రాభినయంలో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. హీరో పాత్రతో పాటు విలన్‌గానూ కనిపించనున్నారట. బాలీవుడ్‌లోని అగ్ర నటీనటులు ఇందులో భాగం కానున్నారట. ప్రీతి జింటా, ప్రియాంక చోప్రా, వివేక్ ఒబెరాయ్, రేఖ ఇందులో నటించనున్నట్లు బాలీవుడ్ కథనాలు వస్తున్నాయి.

# నెగెటివ్ ప్రచారాలపై మండిపడ్డ త్రిష



సోషల్‌మీడియా వేదికగా నెగెటివిటీని వ్యాప్తి చేసే వారిపై నటి త్రిష అసహనం వ్యక్తంచేశారు. వారిది విషపూరితమైన స్వభావం అని పేర్కొన్నారు. ఇతరులపై బురద జల్లడమే వారి పనన్నారు. విషపూరితమైన వ్యక్తులు.. అసలు మీరెలా జీవిస్తున్నారు? మీకు ప్రశాంతంగా నిద్ర ఎలా పడుతుంది? ఖాళీగా కూర్చొని ఇతరులను ఉద్దేశించి సోషల్‌మీడియాలో పిచ్చిపిచ్చి పోస్టులు పెట్టడమేనా మీ పని, మిమ్మల్ని చూస్తుంటే నిజంగా భయమేస్తుంది. అని త్రిష ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. త్రిష ఈవిధమైన పోస్టులు పెట్టడం ఇదేమీ తొలిసారి కాదు. తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే వారిపై గతంలోనూ ఆమె మండిపడ్డారు. వారి ప్రవర్తన ఏమీ బాగోలేదన్నారు. అలాంటి వారి మాటలు పట్టించుకోనని చెప్పారు. ఉన్నట్టుండి త్రిష ఈవిధంగా పోస్టు పెట్టడానికి కారణం లేకపోలేదు. ఆమె నటించిన తాజా చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో ఆమె రోల్‌ను కొంతమంది మెచ్చుకుంటున్నారు. ఆమె అందంగా కనిపించారని అంటున్నారు. మరికొంతమంది మాత్రం ఆమె యాక్టింగ్ ఏమీ బాలేదంటున్నారు. తమిళం తెలిసినప్పటికీ సినిమాలోని తన పాత్రకు వేరే వారితో డబ్బింగ్ చెప్పించడం ఏమిటని ఆమెను ప్రశ్నిస్తున్నారు. ఈమేరకు ఆమె గురించి నెగెటివ్ పోస్టులు పెడుతున్నారు.

# విశ్వంభర రామరామ పాట ప్రోమో విడుదల




చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం'విశ్వంభర.' యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాపై అభిమానుల్లో అంచనాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఈ చిత్రం నుంచి తొలి గీతం 'రామ రామ'ను ఈ శనివారం విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా పోస్టర్ రిలీజ్ చేసింది. పోస్టర్‌లో చిరంజీవి చుట్టూ పిల్లలు హనుమంతుడి వేషధారణలో ఉన్నారు. అలాగే బ్యాక్‌డ్రాప్‌లో రాముడి విగ్రహం ఉంది. 'రామ రామ' పాటను రామజోగయ్య శాస్త్రి రాయగా, ఎం.ఎం.కీరవాణి స్వరపరిచారు. కాగా, ఈ చిత్రంలో త్రిష కృష్ణన్, ఆశికా రంగనాథ్ హీరోయిన్లు. కునాల్ కపూర్ కీలక పాత్రలో నటిస్తున్నారు.

# పూరి, ఛార్మిల చిత్రంలో టబూ



వరుస డిజాస్టర్లతో ఇబ్బంది పడుతున్న పూరి జగన్నాథ్, విజయ్ సేతుపతితో ఒక సినిమా తీస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాని ఛార్మి కౌర్ నిర్మాతగా నిర్మించబోతున్నారు. ఇక ఈ సినిమాకి సంబంధించి అనేక విషయాలు తెరమీదకి వస్తూనే ఉన్నాయి. ఈ మధ్యకాలంలో ఈ సినిమాలో టబూ లేదా రవినా టాండన్, ఇద్దరిలో ఒకరు కీలక పాత్రలో నటించే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. అయితే, ఎట్టకేలకు టబూ ఫిక్స్ అయింది. ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ, పూరి జగన్నాథ్, ఛార్మితో కలిసి టబూతో ఉన్న ఒక ఫోటోని సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. పూరి జగన్నాథ్ చెప్పిన లైన్ విని సేతుపతి బాగా అయ్యాడని, ఎప్పుడెప్పుడు సినిమా మొదలు పెడదామా అని ఎదురు చూస్తున్నాడని అంటున్నారు. ఇక ఈ సినిమాలో టబూ ఒక పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాతో పూరి జగన్నాథ్ మంచి కంబ్యాక్ ఇస్తాడని ఆయన అభిమానులు ఆశిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741